

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 281, పేజీలు : 12 వెల : 6.50


## సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

5లో

## 65 శాతం రిజర్వేషన్లకు బీహార్ అసెంబ్లీ ఆమోదం

# పులివెందుల దేశానికే ఆదర్శం



సిఎం జగన్‌కు రాధాకృష్ణుల ఫోటో బహూకరిస్తున్న ఆలయ కమిటి సభ్యుడు రమణ

### రూ. 64.54 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

### ప్రపంచానికే తలమానికంగా పరిశోధనలు సాగాలి: సిఎం జగన్

**పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలలో పులివెందుల పట్టణంలో జరిగిన అభివృద్ధి దేశానికే ఆదర్శమని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమే పులివెందుల పట్టణం అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పులివెందులకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీలో రూ.64.54కోట్లతో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నుండి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.30గంటలకు పులివెందుల బాకరాపురంలో హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పూర్తయిన పనులను ప్రారంభించారు.

**పూర్ణకుంభంతో సిఎంకు స్వాగతం**

బాకరాపురం రింగ్‌రోడ్డులో 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.4.54కోట్ల వ్యయంతో నూతనంగా, అద్భుతంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఆలయం వద్దకు చేరుకున ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని ముఖ్యమంత్రి దర్శించుకుని ప్రత్యేక పూలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**వ్యవసాయ, ఉద్యాన కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి**

పులివెందులలో రూ.9.96కోట్ల పాడా నిధులతో ఎపికార్ల్‌లో నిర్మించిన వ్యవసాయ, ఉద్యానశాఖ కళాశాలలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కళాశాల ఏర్పాటుతోబిఎస్సీ వ్యవసాయం 60 సీట్లు, ఉద్యాన కళాశాలకు సంబం ≫2

# ఫైబర్‌నెట్ కేసు

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై 'సుప్రీం' విచారణ

# 30కి వాయిదా

### క్వాష్ పిటిషన్‌పై దీపావళి సెలవుల తర్వాతే తీర్పు వెల్లడి



**విజయవాడ, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబుకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురువారం ముందస్తు బెయిల్ లభించలేదు.ఈ కేసుతో చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ అంశం ముడిపడి ఉన్నందున ముందస్తు బెయిల్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ధర్మాసనం వెల్లడించింది.అప్పటి వరకు ఈ కేసులో ప్రత్యేకించి చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. సిఐడి తనపై ఆపాదించిన స్కిల్ స్కామ్ కేసును క్వాష్ చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన కేసును సుప్రీం కోర్టు గతంలో విచారించింది. చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను ≫2



గురువారం అనకాపల్లివద్ద సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్. హాజరైన జనసందోహం

## డిసెంబర్ 4 నుంచి శీతాకాల పార్లమెంటు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ నెల 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ≫2

# రాష్ట్రంలో మద్యం మాఫియా



### ఉగ్రవాదం కన్నా ప్రమాదకరంగా మద్యం మరణాలు

### మోడీ పాలనలో దేశం మరింత అభివృద్ధి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**కడప కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. మద్యం మాఫియా జరుగుతోంది. నాసిరకం మద్యం సేవించడం కారణంగా రాష్ట్రంలో మూడులక్షల మరణాలు సంభవిస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంవ్యక్తంచేశారు. రష్యా, ≫2

# హామీలన్నీ అమలు చేశాం

### అనకాపల్లి నియోజకవర్గంలో విజయవంతంగా సాగిన బస్సుయాత్ర

### పాల్గొన్న డిప్యూటీ సిఎంలు ముత్యాల నాయుడు, రాజన్నదొర, మంత్రి అమర్‌నాథ్

### పేదలు ఆనందంగా ఉండాలంటే జగన్‌ను మళ్లీ గెలిపించాలి: మంత్రులు

**అనకాపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయయాత్రగా కొనసాగుతోంది. గురువారం అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గం మారేడుపూడి వద్ద ప్రజలు మంగళ హారతలు, హర్షధ్వానాల మధ్య సాగింది. అనంతరం జరిగిన భారీ ర్యాలీ, ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. నియోజకవర్గం నలుమూలలు నుంచి భారీగా జనాలు తరలివచ్చారు. దీంతో స్టేడియం జనాలతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు ఆర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర డిప్యూటీ సిఎం, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవులచ్చి అణగారినవర్గాలకు జగన్ అధికారంఇచ్చారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ≫2



## ఇకపై కలిసే ముందుకు

### 17 నుంచి జనసేనతో ఉమ్మడి కార్యక్రమం: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డిని వదిలించటమే టిడిపి-జనసేన మొదటి టార్గెట్ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈనెల 14,15,16 తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో టిడిపి-జనసేన ఆత్మీయ సమావేశాలు ఉంటాయని, ఏయే తేదీల్లో ఏఏ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలో త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. గురువారం విజయవాడలో టిడిపి-జనసేన సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు ఇరు పార్టీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సుమారు మూడు గంటలపాటు ఇరు పార్టీల నేతలు భవిష్యత్‌కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం భేటీ వివరాలను నారా లోకేష్, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో ≫2

## సంక్షేమ పథకాలు ప్రాధమిక హక్కు

### పేదరికం లేని జీవనవిధానం ప్రజలకు ఇవ్వాలన్నదే ధ్యేయం: సిఎం జగన్

### 'వై ఎపి నీడ్స్ జగన్' రాష్ట్ర వ్యాప్తంగా ఆరంభం

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలె ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రభుత్వాలు అత్యంత విశ్వసనీయతో పనిచేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదరికం లేని జీవనవిధానాన్ని ప్రజలు కోరుకుంటారన్నారు. సంక్షేమ వారి ప్రాథమిక హక్కు అన్నారు. రాష్ట్రంలో నాకు నివేశన స్థలం లేదు, తగిన ఉపాధి లేదు, పేదరికంలో మగ్గుతున్నామనే పరిస్థితి ఉండకూడదన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి మనం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు."వై ఎపి నీడ్స్ జగన్ " కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ఇంకా ఎవ్వరైనా అర్హతఉన్నా సంక్షేమ పథకాలు అందని వారుంటే, గుర్తించాలన్నారు.వారికి సంక్షేమం కల్పించాలన్నారు.నవరత్నాలు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మనం అందిస్తున్న అన్ని అభివృద్ధి పథకాలు, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, వైద్యరంగాల్లో తీసుకుని వచ్చిన సంస్కరణలు, మార్పులు గురించి ప్రజలకు వివరించాలన్నారు."వై ఎపి నీడ్స్ జగన్ " కార్యక్రమం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిఎం జగన్ "వై" వేదికగాను.సిఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రచార పత్రంలో "వై ఎపి నీడ్స్ జగన్" పై నిర్దేశిత అధికార యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, పార్టీ కార్యకర్తలకు కీలకాదేశాలతో సందేశమిచ్చారు. గ్రామాల వారిగా ఎంత డిబిటి ఇచ్చాం, ఎంత మందికి ఏ విధంగా లబ్ది జరిగింది తెలియాలన్నారు. గ్రామాల వారిగా ఏయే పథకాలు ద్వారా లబ్దిపొందారో వివరించాలన్నారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం చేసిన పరిస్థితులు గతంలో ఉండేవన్నారు.

మన ప్రభుత్వం ప్రజాస్వామ్యంపట్ల అత్యంత విశ్వసనీయతో ఉంది. రాజ్యాంగ నిర్దేశిత కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62 శాతం ఉన్న రైతాంగానికి,50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు వస్తాయని నమ్మామన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా,చేయూత,అమ్మఒడి,ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు.ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు.పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకా ≫2






గురువారం సభాస్థలివద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రులు రాజన్నదొర, అమర్‌నాథ్, ముత్యాలనాయుడు తదితరులు

# హామీలన్నీ అమలు చేశాం

≫ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు దోపిడీలు చేసి ప్రజలను మోసం చేశారని, అందుకే జైల్లో చిప్పకూడు తిన్నారని దుయ్యబట్టారు. వచ్చే జనవరి నుంచి సీఎం జగన్ పెన్షన్ మూడు వేల రూపాయలు ఇవ్వనున్నారని, ఇకపై టిడిపి వాళ్లకు ప్రజలు మూడు వేళ్ల చూపించాలని పిలుపునిచ్చారు. మహిళలకు డ్వాక్రా రుణాల విషయంలో చంద్రబాబు మోసంచేశారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మాఫీ చేశారన్నారు. త్వరలోనే మరో విడత మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. నాడు-నేడు ద్వారా విలువలతో కూడిన విద్యను అందించారని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంగ్లీషు మీడియంలో కూడా పాఠాలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ సిఎం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర డిప్యూటీ సిఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సంక్షేమంలో సమూల మార్పులు తీసుకువచ్చామన్నారు. 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబు ఏమీచేశారో ప్రజలు ఆలోచన చేసి గుర్తించాలన్నారు. రాష్ట్రంలో నాలుగులక్షల 5వేల కోట్లను 12 కోట్ల 66 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం ఖర్చుచేసింది సిఎం జగన్ మాత్రమేనన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా పాలన జరుగుతోందన్నారు. గిరిజనుల కోసం సిఎం జగన్ 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. అణగారిన వర్గాలకు ఎల్ల వేళలా మంచి జరగాలంటే మళ్లీ జగన్ సిఎం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రెండోసారీ సిఎంగా జగన్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో హామీలన్నింటినీ అమలు చేసి, అన్ని ప్రాంతాలభివృద్ధి , ప్రజా సంక్షేమానికి జగన్ కృషి చేశారన్నారు. 830 కోట్ల రూపాయలను అనకాపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేశారన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనను మహిళలు అపురూపంగా ఆదరించడం వెనుక జగన్ ఆలోచన విధానం ఉందన్నారు. దేశంలో సీనియర్ రాజకీయనాయకుడుగా చెప్పుకునే చంద్రబాబు, చాలా ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో 32 లక్షల మందికి 12,800 కోట్లతో భూమి కొనుగోలు చేసి స్వంత ఇంటికలను జగన్ నెరవేరుస్తున్నారని, గతంలో పాలకులు ఎవరైనా సరే ప్రజలకు స్వంత గూడు కల్పించాలన్న ఆలోచన చేశారాని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులతోపాటు అనేక పరిశ్రమలు ప్రారంభించడం అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే అత్యుత్తమైనవని వివరించారు. వెనుకబడిన వర్గాలకు మొట్ట మొదటి సారిగా అధికారం ఇచ్చి జగన్ సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో దేశంలో అన్ని రాష్ట్రాలు విలవిలలాడగా, సిఎం జగన్ మాత్రం ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు జగన్ సంక్షేమ అందించారన్నారు. ఈరోజు ప్రజలంతా క్షేమంగా ఉన్నారంటే ఆరోజు జగన్ ప్రజలు పట్ల చూపిన సంరక్షణ, సంక్షేమమే కారణమని వివరించారు. వచ్చే ఎన్నికల్లో వై ఏపీ నీడ్స్ జగన్, వైనాట్ 175 అన్న సీఎం లక్ష్యాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

# పులివెందుల దేశానికే ఆదర్శం

≫ధించి 61సీట్లు అందుబాటులోకి వచ్చాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సిఎం సూచించారు.

**ప్రపంచానికే తలమానికం అయ్యేలా పరిశోధనలు సాగాలి**

ఎపికార్ల్‌లో రూ.11కోట్ల వ్యయంతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లాబొరేటరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాల ఉత్పత్తులు, కల్తీని తనిఖీ చేయడం, నాణ్యతా పరీక్ష, డయాగ్నస్టిక్ సేవలు, నిర్దిష్ట వ్యాధికారక క్రిముల ఉత్పత్తులను పరీక్షించడం, టెక్నో కమర్షియల్ మార్గాలల్లో అమలు చేయడం, ఆహారధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుల నమూనాలను, ఫార్మా అప్లికేషన్‌ల పరీక్షల నిర్వహణ వాటిపై పరిశోధనలు చేయడం జరుగుతుందని సీఎంకి అధికారులు వివరించారు. ఇక్కడ జరిగే పరిశోధనలు ప్రపంచానికే తలమానికంగా మారాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు.

**శిల్పారామం ద్వారా ఆహ్లాదకర వాతావరణం**

పులివెందుల వాసులకు అత్యంత ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం శిల్పారామం ద్వారా అందుబాటులోకి వచ్చాయని సీఎం జగన్ అన్నారు. 38ఎకరాలలో రూ.14.04కోట్లతో నిర్మించిన శిల్పారామంలో ఫేస్ లిఫ్టింగ్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 10 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఫంక్షన్‌హాల్ వివరాల గురించి తెలుసుకున్నారు.

**శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచ్‌కు శంకుస్థాపన**

ఢిల్లీకి చెందిన శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచికి పులివెందులలో గువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. మొత్తం రూ.60కోట్ల అంచనా వ్యయంతో పాఠశాల ఏర్పాటు చేస్తుండగా మొదటి దశలో రూ.25కోట్లతో, రెండో దశలో రూ.35కోట్లు పాఠశాల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు.

**ఇడుపులపాయకు చేరుకున్న సిఎం**

పులివెందుల పర్యటనను ముగించుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా ఇడుపులపాయకు చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం ఇక్కడ నూతనంగా నిర్మించిన పోలీసుస్టేషన్‌ను ఆయన ప్రారంభించనున్నారు. అలాగే వేముల మండల నాయకులతో సమావేశం కానున్నారు.

# ఇకపై కలిసే ముందుకు

≫ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మీడియాకు తెలిపారు.. ఈనెల 13న టిడిపి-జనసేన మేనిఫెస్టోట కమిటీ సమావేశం ఉంటుందన్నారు. జనసేన ఇచ్చిన ఐదారు అంశాలను చేర్చి 17నుంచి టిడిపి -జనసేన కలిసి ఉమ్మడిగా భవిష్యత్‌గ్యారెంటీ ప్రచారం నిర్వహిస్తాయని తెలిపారు. గత నెల 23న టిడిపి-జనసేన సమన్వయ కమిటీ సమావేశం రాజమహేంద్రవరంలోనిర్వహించామని తెలిపారు. ఇది రెండో సమావేశం అన్నారు. దాదాపు మూడు గంటలపాటు అన్ని విషయాలపై చర్చించామని తెలిపారు.. హోటల్‌లో జరిగే చివరి సమావేశం ఇదే అన్నారు. ఇక నుంచి ప్రతి 15 రోజులకొక సమావేశం జరుగుతుందని తెలిపారు. వచ్చే సమావేశాన్ని జనసేన కార్యాలయంలో తర్వాత టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. నేడు జరిగిన సమావేశంలో మొదటి నిర్ణయం రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు టిడిపి-జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిల్ వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బహిరంగసభల్లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి ప్రసంగిస్తారని తెలిపారు. రెండు పార్టీల్లోని అన్ని అనుబంధ విభాగాలు కలిసి ఎక్కడున్నా కలిసి పనిచేస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఇటీవల సమావేశాలు నిర్వహించటం జరిగిందని గుర్తుచేశారు.. ఇప్పటికే భవిష్యత్ గ్యారంటీ పేరుతో టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. పవన్‌కల్యాణ్‌న, నాదెండ్ల మనోహార్ మేనిఫెస్టోలో చేర్చాలని కొన్ని అంశాలను ఇచ్చారని తెలిపారు. వీటిని కూడ భవిష్యత్ గ్యారెంటీలో చేర్చుతామని తెలిపారు. రెండు పార్టీల నుంచి ముగ్గురుచొప్పున తీసుకుని మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

టిడిపి నుంచి యనమల నాయకత్వంలో ముగ్గురు సభ్యులుంటారని, రెండుపార్టీల మేనిఫెస్టో కమిటీలు ఈనెల 13న మొదటి సమావేశం అవుతారని అన్నారు. 17 నుంచి టిడిపి-జనసేన భవిష్యత్ గ్యాంరెటీ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యతిరేక కార్యనరకమాలు చాలా ఉన్నాయని, ఎపి చరిత్రలో ఏనాడూ రాని కరవు వచ్చిందన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటం వలన తీవ్రమైన కరవు వచ్చిందన్నారు. కానీ జగన్ మాత్రం కరవు లేదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతున్నారని విమర్శించారు. దీనిపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించి రైతుల పక్షాన గట్టిగా పోరాడటామని తెలిపారు. 18,19 తేదీల్లో రోడ్ల దుస్థితిపై క్షేత్ర స్థాయిలో ఆందోళన చేపడతామన్నారు.. మేనిఫెస్టో కమిటీ సమావేశమై ఏయే అంశాలు చేర్చాలో నిర్ణయించి, తర్వాత ఉమ్మడి మేనిఫెస్టోతో ముందుకెళతామన్నారు. రాష్ట్రానికి పట్టిన శని జగన్‌ను వదిలించటమే టిడిపి-జనసేన తొలి టార్గెట్ అని అన్నారు. ఈసమావేశంలో సీట్ల కేటాయింపుపై ఎటువంటి చర్చ జరగలేదని, ఇక నుంచి ఏ కార్యక్రమం జరిగినా టిడిపి-జనసేన కలిసి వెళ్తాయని అచ్చెనాయుడు వివరించారు.



గురువారం డెహ్రాడూన్‌లో ఉత్తరాఖండ్ అవతరణ దినోత్సవాలలో పాల్గొని గౌరవవందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సంక్షేమ పథకాలు ప్రాథమిక హక్కు

≫ లతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు, బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ చట్టం చేసామన్నారు, ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు, మాల, మాదిగ, రెల్లికులాలకు విడి, విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. రైట్‌టు ఎడ్యుకేషన్ మాత్రమే కాదు, రైటు ఇంగ్లీషు ఎడ్యుకేషన్‌న కోరుకుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణ చేపడతామంటూ మూడు రాజధానుల విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్యారంగంలో కృత్తిమ మేధస్సుకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకు తెచ్చామన్నారు. వైద్య, విద్య, అంతర్జాల వ్యవస్థ, ఏ నూతనంశమైన అడుగులు వ్యవధిలో ఉండే విధంగా పల్లెల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పౌరసేవల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదిన ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకుని వచ్చామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. ఇక రాష్ట్రమంతటా వివిధ నియోజకవర్గాల్లో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు. కాకాని గోవర్ధన్‌రెడ్డి. తానేటి వనిత, విడదల రజని తదితరులు పాల్గొన్నారు. వారంతా గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలులో ఎలా వైఫల్యం చెందిందీ. తమ ప్రభుత్వం 99శాతానికిపైగా వాగ్దానాలు అమలు చేసిన విషయాన్ని వివరిస్తున్నారు.

## తెలంగాణ మంత్రి కెటిఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**ఆర్మూర్, నవంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో గురువారం అపశ్రుతి చోటు చేసుకుంది. కేటీఆర్‌తో పాటు పలువురు నేతలు బస్సుపై నుంచి ప్రచారం చేస్తుండగా ఒక్కసారిగా డ్రైవర్ బ్రేకులు వేయడంతో స్వల్పగాయాలు అయ్యాయి. ప్రచార వాహనం డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో పైన ఉన్న రెయిలింగ్ విరిగి నేతలు కొందరు కిందపడబోయారు. అయితే రెయిలింగ్ విరిగి కింద పడకపోవడం, సిబ్బంది అప్రమత్తతో ముప్పు తప్పింది.

# పార్లమెంటు

≫ ఎక్స్ ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు మూడు రోజుల ముందే డిసెంబర్ 22న సమావేశాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదే విధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిష నర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చజరగనుంది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాలసమావేశాలు ప్రతి యేడాది నవంబర్ మూడోవారంలో ప్రారంభమై క్రిస్మస్‌కు ముందు ముగుస్తాయి. కానీ, ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది.

# రాష్ట్రంలో మద్యం మాఫియా

≫ ఉక్రెయిన్, ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధ మరణాల మాదిరిగా ఎపిలో మద్యం మరణాలు ఉన్నాయని, జగన్ ప్రభుత్వం కారణంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఉగ్రవాదులకన్నా రాష్ట్రంలో మద్యంమాఫియా ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. నదుల నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కడప నగరంలో పర్యటించారు. ఎంపి సిఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బిజెపి సీనియర్ నేత సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, బొమ్మన విజయ్, పవన్‌లతో కలిసి పురంధేశ్వరి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కును సందర్శించారు. అక్కడ డిక్షన్ కంపెనీ ప్రతినిధులతో ముచ్చటించారు. సిసి కెమెరాల తయారీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి తిరిగి వల్లూరు మార్గంలోని పంట పొలాలను పైర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని కొనియాడారు. రాష్ట్రంలో 13 జాతీయ రహదారులను రూ.4900 కోట్లతో నిర్మిస్తుందని రూ.800 కోట్లతో మైదుకూరు, ప్రొద్దుటూరు రహదారి రూ.1500 కోట్లతో బెంగళూరు రహదారి, కడప, రాయచోటి నాలుగు వరసల రహదారులు కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. 1997 పివి నరసింహారావు హయాంలో మొదలై పెండింగ్‌లో ఉన్న కృష్ణపట్నం పోర్టును రూ.800 కోట్లతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. పేదలకు ఐదు కిలోల ఉచితంగా బియ్యం అందిస్తోందని దీన్ని మరో ఐదేళ్లు పొడిగించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పర్యటనలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో కార్యకర్తలతో ముచ్చటించడానికి వచ్చినట్లు తెలిపారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశీర్వాదం తనకి ఎప్పుడు ఉంటుందన్నారు. ఎంపీ సిఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిలు మాట్లాడుతూ కరువు మండలాలను జగన్ సర్కార్ ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటించి ఉంటే కేంద్రం రైతన్నలను ఆదుకునేదన్నారు. క్యాబినెట్‌లో రైతుల గురించి వారు పండించే పంటల గురించి చర్చ జరగలేదన్నారు. కేవలం రాజకీయాలపై చర్చించారని విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బిజెపి నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, లక్ష్మీ నారాయణరెడ్డి, బొమ్మనా విజయ్, తదితర బిజెపినాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 30కి వాయిదా

≫ విన్నది. వాదోపవాదాలు ముగిసిన తరువాత కేసులో తీర్పును త్వరలో వెలువరిస్తామని ఇటీవల సుప్రీం కోర్టు ప్రకటించింది. ఈ క్రమంలో క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మంగళవారం తీర్పు వెలువరిస్తుందని భావించినా అలా జరుగలేదు. ఈ పరిణామాల నడుమ క్వాష్ పిటిషన్‌పై తీర్పును దీపావళి సెలవుల తరువాతనే వెల్లడిస్తామని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో ధర్మాసనం ఈ రోజు ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపుతూ ఫైబర్‌నెట్ కేసులోను సెక్షన్ 17ఏ నిబంధనను చంద్రబాబు న్యాయమూర్తులు ప్రస్తావించారని వ్యాఖ్యానించింది. ఆ దృష్ట్యా స్కిల్‌స్కామ్‌లో క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెల్లడి కావాల్సివుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పును అనుసరించి చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది. ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని, ఈ విషయంలో ఒక స్పష్టత కావాలని ఆయన తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనాన్ని కోరారు. ముందస్తు బెయిల్ కేసు విచారణ ముగిసేంత వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దశలో సీఐడీ తరపు న్యాయవాదులు కేసు ముగిసేవరకు చంద్రబాబును అరెస్ట్ చేయబోమన్న నిబంధనకు కట్టుబడి ఉంటామని ధరా ్మసనానికి వివరించారు. దీంతో చంద్రబాబును తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 23వరకు సుప్రీంకోర్టు వాయిదా వేసిన నేపథ్యంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా అభ్యర్థన మేరకు ఈనెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ధర్మాసనం పేర్కొంది.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి మ.12.35, హస్త రా.12.08
వ.ఉ.7.07-8.51
దు.ఉ.8.26-9.11
2) మ.12.14-12.59
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి.

**వృషభం :** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**మిథునం :** జీర్ణసంబంధమైన ఇబ్బందులు ఏర్పడవచ్చు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం :** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**సింహం :** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి

**కన్య :** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**తుల :** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు.

**మకరం :** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**కుంభం :** వృత్తి, ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. చిరునవ్వును చెరగనివ్వరు.

**మీనం :** సుగంధద్రవ్యాలను కొనుగోలు చేస్తారు. వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/11/23

| DAY - SINGAM SERIES Dr No:212 | DAY - KUIL SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 657809 | 1st Prize Rs.100000/- 236320 |
| 2nd Prize Rs.7000/- 22992 | 2nd Prize Rs.7000/- 98340 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19735 36345 52039 55418 65142 | 05739 27461 31533 35861 57243 |
| 67618 68988 76375 78489 82917 | 63094 75440 80661 88116 98185 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1899 2117 2687 3387 5730 6734 8237 | 1672 3705 4892 4959 6856 6898 6971 |
| 8487 9234 9246 | 7882 7949 8343 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1414 1464 1713 2339 2985 6480 6644 | 0923 2053 2127 2664 2690 3442 4399 |
| 7451 7556 9155 | 5693 6153 6662 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 2183 4031 5356 6702 7761 9192 | 0088 1674 2904 4592 5863 7057 8711 |
| 0175 2303 4217 5596 6846 7785 9236 | 0100 1800 2989 4601 5892 7134 8919 |
| 0218 2361 4223 5621 6881 7808 9535 | 0281 1916 3001 4609 5947 7194 8956 |
| 0342 2757 4405 5649 6943 7881 9553 | 0432 2076 3016 4730 6010 7297 9276 |
| 0600 2882 4439 5820 6982 7925 9626 | 0485 2141 3270 4777 6025 7334 9313 |
| 0699 2943 4495 5827 7074 7928 9672 | 0636 2149 3336 4991 6045 7387 9381 |
| 0804 2954 4515 5833 7181 8007 9724 | 0975 2162 3457 5012 6306 7538 9454 |
| 1154 3051 4596 5837 7241 8046 9761 | 0981 2205 3521 5186 6378 7589 9632 |
| 1238 3257 4687 5942 7483 8202 9878 | 1118 2266 3537 5195 6395 7848 9635 |
| 1289 3347 4706 5955 7517 8323 9907 | 1154 2323 3659 5257 6473 7860 9934 |
| 1558 3508 4774 6221 7561 8346 | 1180 2413 3713 5265 6548 8011 |
| 1653 3563 4847 6400 7633 8484 | 1365 2464 3953 5590 6553 8084 |
| 1857 3673 5075 6536 7650 8780 | 1406 2563 3986 5656 6579 8173 |
| 2048 3740 5125 6544 7658 8867 | 1520 2748 4302 5725 6768 8176 |
| 2075 3781 5126 6663 7745 9008 | 1576 2795 4462 5850 6960 8372 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/11/23

| DAY - ROSA SERIES Dr No:212 | DAY - DEAR SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 398962 | 1st Prize Rs.100000/- 445274 |
| 2nd Prize Rs.7000/- 99617 | 2nd Prize Rs.7000/- 20836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02545 15112 22734 31221 45274 | 09989 24240 33974 49547 51477 |
| 51615 54351 74625 84081 86306 | 54688 58956 81148 85049 86151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0252 0649 3840 4827 5489 5625 5827 | 1079 1951 3121 4541 4749 5496 6292 |
| 8284 9194 9699 | 7266 7810 9003 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0920 0259 3921 5577 7940 8338 8647 | 0923 1459 1531 1681 2138 6466 6576 |
| 9100 9114 9482 | 6664 6831 9825 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 1537 2918 5035 6146 7275 8828 | 0137 1193 2444 3626 5939 7214 9511 |
| 0068 1685 2925 5038 6319 7522 8911 | 0457 1202 2562 3824 5998 7253 9648 |
| 0230 1843 3024 5337 6361 7629 9000 | 0543 1228 2576 4120 6084 7388 9680 |
| 0268 2004 3313 5405 6377 7689 9004 | 0563 1251 2621 4160 6149 7503 9780 |
| 0291 2511 3407 5471 6393 7894 9223 | 0569 1300 2670 4215 6167 7511 9819 |
| 0679 2535 3446 5510 6417 7896 9238 | 0609 1404 2705 4297 6300 7724 9857 |
| 0695 2639 3449 5511 6431 7899 9270 | 0676 1561 2717 4454 6403 8206 9871 |
| 0700 2645 3798 5610 6561 7963 9452 | 0694 1679 2828 4573 6457 8477 9910 |
| 0762 2659 3963 5652 6611 8120 9731 | 0709 1864 2832 4768 6498 8531 9937 |
| 0916 2666 4179 5728 6722 8172 9778 | 0741 1917 2896 4812 6645 8704 9949 |
| 0935 2739 4214 5779 6953 8174 | 0750 2020 3123 5050 6671 8768 |
| 0948 2740 4249 5788 7028 8184 | 0776 2105 3353 5173 6768 8895 |
| 1180 2742 4446 6031 7137 8416 | 0856 2158 3358 5249 6802 9252 |
| 1449 2812 4906 6044 7154 8662 | 1049 2172 3421 5369 7040 9466 |
| 1452 2897 4950 6084 7263 8753 | 1160 2242 3508 5765 7171 9471 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/11/23

| DAY - THANGAM SERIES Dr No:212 | DAY - VAIRAM SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.100000/- 948837 | 1st Prize Rs.50000/- 574858 |
| 2nd Prize Rs.7000/- 84579 | 2nd Prize Rs.7000/- 69832 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 38558 46209 47047 49692 50829 | 07666 13237 14006 24178 31739 |
| 54336 66619 74835 81769 92476 | 33580 39267 51131 53281 61438 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1411 1455 2953 3362 3415 3939 4239 | 1727 2203 4854 5327 5572 7726 7780 |
| 6091 7103 9943 | 8502 8804 8957 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0341 0922 1504 2369 3678 3982 5563 | 0694 1445 2645 4388 7574 7681 9249 |
| 5856 8676 9519 | 9732 9814 9938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1288 3524 4813 6907 8181 9406 | 0086 1504 3049 4957 6252 7539 8836 |
| 0184 1322 3555 4956 6938 8253 9493 | 0127 1724 3315 5032 6317 7559 9004 |
| 0231 1351 3630 5016 7070 8274 9735 | 0184 1779 3514 5131 6555 7756 9155 |
| 0337 1813 3768 5029 7078 8289 9764 | 0349 1802 3544 5193 6603 7846 9274 |
| 0538 1923 3914 5509 7511 8301 9775 | 0379 1863 3586 5227 6610 7929 9373 |
| 0651 2244 3917 5746 7556 8363 9852 | 0380 1999 3588 5300 6629 8119 9393 |
| 0748 2250 3945 5828 7563 8415 9869 | 0401 2012 4109 5325 6708 8260 9634 |
| 0774 2345 3962 6093 7704 8420 9882 | 0420 2042 4122 5571 6718 8344 9775 |
| 0848 2588 4275 6267 7855 8649 9920 | 0612 2063 4194 5706 6740 8380 9848 |
| 0927 2655 4296 6384 7873 8901 9966 | 0699 2109 4304 5714 6782 8385 9856 |
| 0949 2798 4360 6421 7922 8952 | 0768 2174 4336 5806 6880 8535 |
| 1095 2946 4520 6427 7938 9000 | 0797 2762 4355 5886 6962 8545 |
| 1138 3131 4522 6767 7939 9064 | 1022 2872 4720 5987 7106 8632 |
| 1171 3486 4688 6802 7971 9171 | 1075 2891 4860 6125 7195 8677 |
| 1255 3496 4709 6859 8062 9216 | 1429 2963 4880 6218 7440 8822 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:212 | DAY - MANI SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 775282 | 1st Prize Rs.50000/- 574631 |
| 2nd Prize Rs.7000/- 24574 | 2nd Prize Rs.7000/- 22969 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11290 12355 22965 40793 49077 | 07953 09289 38767 39511 61102 |
| 57271 64508 67278 86995 89203 | 67434 73469 74078 77376 96041 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1131 2073 2560 3035 4196 5440 5615 | 0083 0970 1482 2708 3217 3384 4436 |
| 8475 9619 9698 | 5428 5527 9418 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0983 1121 1451 2806 3331 7400 7427 | 0592 1017 2546 4100 4612 4619 5811 |
| 7555 9596 9753 | 5925 7192 7590 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1542 3375 4578 6621 7454 8938 | 0016 1362 2731 3507 5400 6884 8436 |
| 0189 1694 3473 4787 6661 7602 9188 | 0065 1436 2829 3567 5487 7144 8624 |
| 0211 1764 3500 4788 6673 7664 9380 | 0188 1441 2853 3598 5577 7185 8679 |
| 0235 1814 3526 5292 6711 7871 9406 | 0333 1549 2871 3684 5778 7227 8779 |
| 0259 1865 3652 5584 6764 7879 9517 | 0359 2040 2879 3728 5839 7285 9183 |
| 0306 1925 3769 5691 6780 7917 9631 | 0582 2076 2882 3772 5860 7288 9203 |
| 0405 2339 3823 5850 6818 8166 9750 | 0605 2089 2888 4108 5919 7363 9810 |
| 0805 2561 3840 5926 6852 8224 9842 | 0672 2148 2935 4235 5930 7591 9913 |
| 0808 2859 3974 5940 6899 8330 9943 | 0955 2223 2948 4249 6057 7677 9949 |
| 0949 3006 4083 6003 6923 8420 9991 | 0996 2274 2953 4285 6276 7819 9972 |
| 1020 3052 4109 6212 6941 8461 | 1070 2290 3120 4624 6308 7838 |
| 1257 3149 4187 6372 7010 8512 | 1077 2324 3243 4734 6458 7946 |
| 1367 3179 4198 6421 7083 8705 | 1098 2364 3244 4767 6460 7991 |
| 1419 3206 4522 6492 7253 8735 | 1183 2522 3286 5254 6539 8056 |
| 1474 3338 4560 6571 7439 8865 | 1217 2579 3368 5284 6643 8358 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/11/23

| DAY - KUMARAN SERIES Dr No:212 | DAY - VISHNU SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.50000/- 724743 | 1st Prize Rs.50000/- 863106 |
| 2nd Prize Rs.7000/- 82527 | 2nd Prize Rs.7000/- 52402 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01283 03413 04069 30733 31386 | 02694 02800 07547 16498 29973 |
| 46250 49932 79684 90610 99027 | 48358 49459 58614 63965 82193 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0652 1158 1842 1912 5224 5970 | 0102 0369 1910 5982 7741 7760 7974 |
| 6321 6487 9298 | 8231 9698 9804 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1034 1090 1884 3204 3871 5118 5605 | 3351 4458 4587 4818 5764 6217 6609 |
| 7330 8007 9670 | 8911 9026 9046 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0129 1355 2898 4270 5882 7652 9509 | 0022 1323 3026 3920 5711 6841 8739 |
| 0155 1414 2903 4489 5922 8153 9514 | 0042 1590 3173 3971 5881 7131 8792 |
| 0156 1450 2908 4592 6260 8162 9643 | 0096 1666 3183 4127 5928 7272 8817 |
| 0207 1457 3160 4658 6369 8187 9679 | 0244 1673 3221 4350 6020 7357 9106 |
| 0215 1596 3214 4737 6395 8222 9720 | 0537 1745 3256 4511 6132 7364 9313 |
| 0248 1852 3602 4781 6581 8279 9774 | 0566 2032 3272 4583 6211 7594 9324 |
| 0301 1896 3631 4872 6687 8398 9779 | 0594 2060 3370 4597 6221 7710 9361 |
| 0400 1924 3711 5085 6700 8440 9881 | 0678 2079 3380 4602 6224 7714 9434 |
| 0525 2107 3909 5236 6930 8526 9956 | 0692 2628 3398 4784 6359 7830 9673 |
| 0723 2304 4002 5349 7252 8621 9986 | 0698 2679 3712 4802 6482 7943 9919 |
| 0948 2363 4156 5389 7337 8665 | 0777 2784 3748 4891 6638 8096 |
| 1118 2479 4173 5551 7432 8792 | 0892 2792 3802 5119 6643 8192 |
| 1159 2515 4201 5575 7511 9033 | 0943 2909 3806 5155 6665 8263 |
| 1252 2790 4223 5668 7537 9382 | 1210 2962 3917 5629 6806 8396 |
| 1337 2893 4238 5712 7644 9504 | 1310 2979 3918 5670 6816 8732 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/11/23

| SWARNALAXMI SERIES Dr No:212 | DAY - LION SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564245 | 1st Prize Rs.50000/- 139736 |
| 2nd Prize Rs.7000/- 75235 | 2nd Prize Rs.7000/- 74165 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18442 18792 29432 31931 42184 | 17950 28477 39406 41506 52745 |
| 53535 64631 75848 86787 97306 | 63219 63848 74891 85206 96276 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2789 4454 5284 5365 5383 5751 7086 | 1784 2562 3539 4764 5050 5779 6471 |
| 7743 9298 9676 | 6962 8669 8720 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 0737 5140 5270 5527 6433 7219 | 0053 2417 2853 4894 7536 7848 8454 |
| 7446 7995 8278 | 8664 8755 9427 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0200 1112 2605 4036 5618 7727 8839 | 0113 1501 3994 4865 6360 7531 9159 |
| 0240 1157 2628 4196 5834 7849 9050 | 0115 1534 4061 4982 6407 7648 9188 |
| 0298 1299 2907 4250 5838 7898 9127 | 0198 1803 4116 5059 6561 7860 9504 |
| 0414 1418 2924 4439 5936 8164 9214 | 0236 1994 4185 5344 6572 8047 9544 |
| 0426 1492 2930 4442 6129 8240 9328 | 0253 2053 4260 5445 6575 8118 9639 |
| 0568 1574 3234 4532 6142 8274 9390 | 0261 2200 4431 5505 6720 8128 9669 |
| 0743 1577 3286 4696 6151 8304 9406 | 0614 2347 4464 5645 6831 8308 9750 |
| 0802 1584 3464 4835 6373 8343 9587 | 0789 2505 4508 5979 6923 8330 9820 |
| 0857 1647 3587 4976 6709 8381 9751 | 0792 2607 4509 6015 7090 8351 9946 |
| 0923 1830 3617 5067 6844 8398 9949 | 0929 3110 4546 6072 7105 8387 9973 |
| 1023 2026 3624 5142 7035 8408 | 0956 3159 4675 6122 7189 8559 |
| 1045 2225 3660 5423 7375 8444 | 1090 3192 4689 6147 7326 8772 |
| 1054 2243 3706 5482 7428 8505 | 1248 3341 4761 6253 7351 8783 |
| 1073 2266 3789 5526 7486 8565 | 1264 3493 4845 6264 7439 8836 |
| 1107 2416 3928 5590 7550 8583 | 1435 3776 4853 6312 7512 9109 |

# చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రాలేరు: మంత్రి మేరుగ నాగార్జున

## టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పేరిట కొత్త నాటకానికి తెరతీస్తున్నాయన్న మంత్రి జోగి రమేష్

## పామర్రులో వైఎస్సార్సీపి సామాజిక సాధికార బస్సుయాత్రలో ఉద్వేగంగా మాట్లాడిన మంత్రులు

## సామాజిక సాధికార బస్సుయాత్రకు భారీగా తరలివచ్చిన జనం

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ చరిత్రలో సామాజిక విప్లవానికి తెరతీసిన ప్రజానాయకుడు సీఎం జగన్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగునాగార్జున అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల



పామర్రుల్లో సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా జరిగిన సభ,భారీగా హాజరైన జనం

జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన ఘనుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వ హాయంలో నిమ్న జాతుల పట్ల ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరిచిపోలేదన్నారు. అటువంటి నాయకులకు గట్టి గుణపాఠాన్ని ప్రజలు చెప్పారన్నారు. మళ్ళీ అదే పరిస్థితి పునారావృతం అవుతుందన్నారు. బడుగు జాతులను అవమానపరిచినందునే చంద్రబాబు రాజకీయంగా అదోగతి పాలయ్యారు. ఆయన తిరిగి అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. కృష్ణా జిల్లా పామర్రులో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర కొనసాగింది. అనుహ్యంగా ఈ యాత్రకు జనం తరలివచ్చారు. యాత్ర అనంతరం కైలే అనిల్‌కుమార్ అధ్యక్షతన పామర్రు ప్రధాన కూడలిలో జరిగిన బహిరంగ సభలో మెరుగు నాగార్జున మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర బడుగుల వికాసానికి ప్రతీకమన్నారు. అనేక మంది ఉద్దండులు, పెద్దలు సామాజిక రుగ్మతలు పోవాలని ఉద్యమాలు చేసారన్నారు. ఏపీ చరిత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారన్నారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. సీఎం జగన్ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు.. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేసిన సీఎం జగన్ అద్భుతాలను సాధించారన్నారు.. హక్కులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు ప్రభుత్వం చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు. మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సీఎం జగన్ లక్ష్యమన్నారు. కేవలం జగన్ చిత్రపటాన్ని ముందుంచుకుని తాము వస్తేనే ప్రజలు స్వచ్చంధంగా వస్తున్నారన్నారు. విజయవాడ నగరం నడిబొడ్డున బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న ఘనత సీఎం జగనదన్నారు. మన పిల్లలు ప్రభుత్వపాఠశాలల్లో ఖరీదైన ,నాణ్యమైన విద్యను చదువుతున్నారన్నారు. సీఎం జగన్ అన్నట్లు మనం పెత్తందారితనంపై యుద్ధం చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లోను మన పేదలదే విజయమన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అయిదేళ్ళ కాలంలో చంద్రబాబు అవినీతి అంతులేకుండా సాగిందన్నారు.

ఆయనపై నమోదైన ప్రతి కేసుకు కీలకాధారాలున్నందునే న్యాయ స్థానాలు సైతం ఆయన విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నాయన్నారు. చంద్రబాబును జనం ఏనాడో అవినీతి పరునిగా గుర్తించినందునే ఆయనను ఇంటికి పంపించారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలకు అడుగడుగున అడ్డుపడ్డ చంద్రబాబు. ఆయన దత్తపుత్రుడు ఉమ్మడి మేనిఫెస్టో అంటూ కొత్త నాటకానికి తెర తీస్తున్నాయన్నారు.



## చంద్రబాబు పేరుతో ఫేక్‌లెటర్ వదిలిన జగన్ మనుషులు

## వైఎస్సార్సీ ఎత్తుగడల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - నారా లోకేష్ ట్వీట్

**అమరావతి, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కమ్మ సామాజికవర్గానికి చంద్రబాబు లేఖ రాసినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఉదంతంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఘాటుగా స్పందించారు.. జగన్ కిరాయి మనుషులు చంద్రబాబు పేరుతో ఒక ఫేక్‌లెటర్ వదిలారని దుయ్యబట్టారు.. ప్రజా విశ్వాసం కోల్పోయిన వైకాపా ఫేక్ ఎత్తుగడల పట్ల ప్రజలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు లోకేష్ తాజాగా ట్వీట్ చేశారు. ఒక్క యూనిట్ కూడ వాడని ఇంటికి రూ.295 కరెంట్ బిల్లు బాదిన ఘనత జగన్ ప్రభుత్వానిదన్నారు.


## నేడు సీమ మీదుగా నిజాముద్దీన్‌కు ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 9 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా సాధారణ ద్వితీయ శ్రేణి తరగతి ప్రయాణికుల సౌకర్యార్థం బెంగుళూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు ఈ నెల 10న శుక్రవారం ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 10న శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు బెంగళూరు సిటీ నుంచి బయల్దేరే నెంబర్ 06520 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆదివారం ఉదయం 8:30 గంటలకు హజరత్ నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది.

# తిరుమల సమాచారం

## 12న దీపావళి ఆస్థానం

### - తిరుమల అంతటా నేతి దీపాలు



**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆనందనిలయుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

## కార్తీక బ్రహ్మోత్సవాలకు లక్షకుంకుమార్చన

### - పద్మావతి అమ్మవారి ప్రసన్నానికి శ్రీకారం

**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాలకు శ్రీకారంగా గురువారం ఉదయం లక్షకుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ విశిష్టమైన సేవ ద్వారా పద్మావతిఅమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు వంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు ఆలయ అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం ఆనవాయితీ. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం ఆలయంలోని శ్రీకృష్ణ



ముఖ మండపంలో అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్షకుంకుమార్చన నిర్వహించారు. లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీసహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ రమేష్, పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, మణికంఠస్వామి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు మరింత రుచిగా అన్నప్రసాదాలు

### - తరిగొండ వెంగమాంబ భవనంలో ఆయుధపూజ



**తిరుమల, నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అందించడం జరుగుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటల ఉత్పత్తులు వినియోగిస్తున్నామన్నారు. గురువారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఆయుధపూజ జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని స్వామిఅమ్మవార్ల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, కల్యాణకట్ట డిప్యూటీ ఇఒ సెల్వం, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, విఎస్ఒ నందకిశోర్, కేటరింగ్ అధికారి శాస్త్రి, ఎఇఒ శ్రీనివాస్ ,శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ అందరికీ శుభాలు కలగాలి

### - ప్రముఖుల ఆకాంక్ష



**తిరుమల, నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు దీపావళి పర్వదినం శుభాలు కలిగించాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మండలి ఛైర్మన్ మోసిన్‌రాజు, సినీనటుడు లారెన్స్, వాణిజ్యశాఖ కార్యదర్శి రాంగోపాల్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిర్దేశిత గడువులోగా పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో వివిధ శాఖ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికేట్లును సమర్పించాలని ట్రెజరీ, ఎకౌంట్స్ డైరెక్టరేట్ ఆదేశాలను జారీ చేసింది. వీరు నిర్దేశిత గడువులోగా తమ జీవన పత్రాలను అందించాలని కోరింది. ఈ ధృవీకరణ పత్రాలు అందజేయటానికి వచ్చే ఏడాది మొదటి రెండునెలల్లోను అవకాశం కల్పించింది. అంటే వచ్చే ఏడాది జనవరి1 ననుంచి ఫిబ్రవరి 29లోపు తమ లైప్‌సర్టిఫికేట్లు ట్రేజరీకి అందజేయాల్సి వుంటుంది. ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో పెన్షన్‌దారు తన జీవన స్థితిని వివరించే దిశగా ట్రేజరీకి లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి వుంటుంది. ఇది కేవలం ఆయా పెన్షన్‌దారు జీవన పరిశీలనకు మాత్రమే తీసుకుంటారు. థంబ్‌నెయిల్ తదితర విధానాల్లో పెన్షనర్ ఈ సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి వుంటుంది. గతంలో ఈ సర్టిఫికేట్ సమర్పించడం ఇబ్బందికరంగా ఉండేది. సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తరువాత సులభతరంగా మారింది

## ఒడిశాలో బయటపడ్డ మావోయిస్టుల డంప్

### బియస్‌యఫ్ బలగాల కూంబింగ్‌లో వెలికితీత




**చింతూరు నవంబర్ 9 ప్రభాతవార్త** ఒరిస్సాలోని మల్కానగిరి జిల్లాలో మాయిస్టుల దంప్ కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్న పోలీసు బలగాలకు చిక్కింది. ఛత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులను ఆనుకోని ఉన్న దండకారణ్యంలోని తులసి అటవి ప్రాంతంలో మావోయిస్టుల కదిలికలు ఉన్నట్టు పసిగట్టిన బలగాలు గత కొన్ని రోజులుగా తులసి రిజర్వు ఫారెస్టు పరిధిలోని కిరిమిట్టి గ్రామ సమీపంలో ఏరియా డామినేషన్‌లో భాగంగా గాలింపు చేపడుతున్నారు. గాలింపులో భాగంగా బలగాలు అటవి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిః చేస్తుండగా రాళ్ళ మద్య వారికి అల్యూమినియం పెద్ద డబ్బా కనిపించటంతో అలర్ట్ అయిన బలగాలు దానిని తనిః చేసి పెలుడు పదార్థాలు లేవని నిర్ధారణకు వచ్చాక ,జాగ్రత్తగా వెలికి బయటకు తీశారు. దాంట్లో మాయిస్టులు దాచిన వైర్‌లెస్ సెట్, గ్రేనేడ్, 12బోర్ తుపాకి తూటాలు4,82 పుస్తకాలు, కరపత్రాలను వెలికితీశారు. ఈ సందర్భంగా అధికారులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి పోలీసు బలగాలపై దాడులు చేయటానికి మావోయిస్టులు ముందస్తుగా ఇటువంటి డంప్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారని, వాటిని పసిగట్టి వెలికి తీస్తున్నట్టు అధికారులు పెర్కొన్నారు. ఈ గాలింపులో బోర్డర్ సెక్యూరిటి ఫోర్స్‌కు చెందిన యఫ్ కంపెనీ బియస్ బలగాలు పాల్గొన్నాయి.

## బస్సు డ్రైవర్ దాడి కేసులో కీలక ముద్దాయి అరెస్టు

### - ముద్దాయిపై 10 పోలీసు స్టేషన్లో 25 కేసులు, ఒక సస్పెక్ట్ షీట్ నమోదు

### - ముద్దాయి ఇంటిలో వాకి టాకీలు, కత్తులు, పిస్టల్, హ్యాండ్ కఫ్స్‌తో పాటు నగదు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 9, ప్రభాతవార్త** గత నెల 26వ తేదీన విజయవాడ బస్సు డిపోకు చెందిన డ్రైవర్ రామ్‌సింగ్‌ను శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా కావలి రూరల్ స్టేషన్ పరిధిలో అతి కిరాతకంగా దాడి చేసిన ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రూరమైన దాడిలో అతి కిరాతకంగా బస్సు డ్రైవర్ రామ్‌సింగ్‌ను చితకబాదిన కీలక ముద్దాయి



దేవరకొండ సుధీర్ అలియాస్ అజయ్‌రెడ్డి(43)ని కావలి రూరల్ పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా గురువారం ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి నెల్లూరు నగరంలోని ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయి దేవరకొండ సుధీర్‌పై ముఖ్యంగా అమాయకులైన ప్రజలను మోసగించడం బెదిరించడం లక్ష్యంగా చేసుకొని తన జల్సాలకు అలవాటు పడి పలుసార్లుగా రాష్ట్రంలోని 10 పోలీసు స్టేషన్‌లో 25 పోలీసు కేసులతో పాటు సస్పెక్ట్ షీట్ కూడా నమోదు చేసి ఉందని తెలిపారు. డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడిని కీలకంగా తీసుకున్న జిల్లా పోలీసు శాఖ జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి ఆధ్వర్యంలో కావలి డీఎస్పీ వెంకటరమణ నేతృత్వంలో కావలి రూరల్ పోలీసులు ముద్దాయి దేవరకొండ సుధీర్ కోసం గాలించగా ఎంతో చాకచక్యంగా కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తన సిబ్బందితో కలిసి దేవరకొండ సుధీర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసిన అనంతరం విచారణ కొరకు అతని ఇంటిని సోదా చేయగా ఇంటిలో లభ్యమైన వస్తువులను చూసి పోలీసు శాఖ ఒక్కసారిగా ఆశ్చర్యపడిందని తెలిపారు. ముద్దాయి ఇంటిలో 4 వాకీటాకీలు, 2 పదునైన కత్తులు, 2 నాలుగు రౌండ్స్ పిస్టోళ్లు, 2 ఫోల్డింగ్ ఇనుప రాడ్లు, లీడింగ్ చైన్లు, 4 హ్యాండ్ కప్స్, 2 టెలిఫోన్ జామర్సు, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లతో పాటు రూ.7లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇంటిలో లభ్యమైన వస్తువులను చూసి అతడు ఎంత కిరాతమైన పనులను చేస్తున్నాడని తెలిసిందని వివరించారు. ముద్దాయి గత నేర చరిత్రను పరిశీలించగా కొంత మంది అనుచరులతో ఒక గ్రూపుగా ఏర్పడి నకిలీ బంగారాన్ని అమ్మడం, రూ.2వేల రూపాయల నోట్లు మార్చడం లాంటి పనులకు ముద్దాయి ఇంట్లో దొరికిన వస్తువులను ఉపయోగించే వారని తెలిసిందని పేర్కొన్నారు. ఎంతటి వారైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు. ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ చూపించిన కావలి రూరల్ పోలీసులను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) హిమవతి, కావలి డీఎస్పీ వెంకటరమణ, కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి ప్రజా క్షేత్రంలోకి రావాలి

### - ఎపి పిసిసి అధ్యక్షుడు గిడుగు డిమాండ్

**విజయనగరం, నవంబరు 9 (ప్రభాతవార్త ప్రతినిధి)** అప్పుల బాధ తట్టుకోలేక రాష్ట్రంలోని రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం రైతుల ఆత్మహత్యలను చూసైనా వెంటనే తాడేపల్లి ప్యాలెస్ వదిలి ప్రజా క్షేత్రంలోకి, వ్యవసాయ క్షేత్రంలోకి రావాలని ఆయన ముఖ్యమంత్రి జగన్‌ను డిమాండ్ చేశారు. రైతు గర్జన పేరిట గురువారం విజయనగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుకి ఎకరానికి యాభై వేల రూపాయల నష్ట పరిహారం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పాతిక లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎన్.రఘు వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం రోజుకి ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో గడచిన పదేళ్ళుగా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు పడకేశాయని విమర్శించారు. పంట రుణాల మంజూరుకు సంబంధించి బ్యాంకర్లు కాకి లెక్కలు చెబుతున్నారని ఆక్షేపించారు. రైతుల ఉచిత కరెంటుకు తిలోదకాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించడం దారుణమని రఘు వీరారెడ్డి పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏపీకి నిధులు కేటాయించాలని, ఒకవేళ కేంద్రం ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేదని, నాయకులూ లేరని రఘు వీరారెడ్డి వ్యాఖ్యానించారు. అధికారం ఉన్న వాళ్ళు, నాయకులన్న వాళ్ళు వాస్తవ పరిస్థితులపై నోరు మెదపడం లేదని ఆక్షేపించారు. దేశంలో క్రమంగా కాంగ్రెస్ పార్టీ బలం పుంజు కుంటోందని, వచ్చే ఏడాది రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవడంతో పాటు ఆగస్టు పదిహేనవ తేదీన ఎర్రకోట నుంచి జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు.

## అధికారంలోకి కాంగ్రెస్ - కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్

**కోట, నవంబర్ 9 ప్రభాతవార్త** 2024లో జరిగే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్ అన్నారు. గురువారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. అదానికి ఇప్పటికే అనేక ప్రభుత్వరంగ సంస్థలను కట్టబెట్టారని విమర్శించారు. అందులో భాగంగానే కృష్ణపట్నం పోర్టును గుప్పెట్లో పెట్టుకున్నారని విమర్శించారు. దుగరాజపట్నం పోర్టు నిర్మాణ పనులను బిజెపి అడ్డుకుందని విమర్శించారు. 2014లో విభజన చట్టంలో రాజ్యసభ, లోక్‌సభలో దుగరాజపట్నం ఓడరేవు బిల్లు ఆమోదం పొందిందని, చివరిగా రాష్ట్రపతి కూడా ఆ బిల్లుపై సంతకం చేశారని గుర్తు చేశారు. కృష్ణపట్నం పోర్టుకు ఎక్కడ దుగరాజపట్నం పోర్టు పోటీ వస్తుందోనని ఆ ఓడరేవు పనులు నిలిపేశారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దుగరాజపట్నం ఓడరేవును ప్రారంభిస్తామని చెప్పారు. నాయుడుపేట మరో చెన్నైగా, గూడూరు మరో విశాఖపట్నంగా మారుబోతుందని చెప్పారు. గొప్ప సంకల్పంతో ఆ ఓడరేవును మంజూరు చేయిస్తే బిజెపి నాయకులు అడ్డుపడ్డారని విమర్శించారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఎకరా ఉన్న రైతులు కూడా కోటీశ్వరులుగా మారిపోతారని చెప్పారు.

## విజయవాడలో నాలాలో పడి ఐదేళ్ల బాలుని మృతి

**విజయవాడ,నవంబరు19, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అష్రఫ్(5) అనే బాలుడు ప్రమాదవశాత్తు నగర పాలక సంస్థ నాలాలో పడి మృతి చెందాడు. ఈ విషయాన్ని రెండురోజులు ఆలస్యంగా గురువారం గుర్తించారు. విజయవాడ 56వ డివిజన్‌లోని పాత రాజరాజేశ్వరి పేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. అష్రఫ్ అనే బాలుడు ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉండగా తల్లిదండ్రులు గమనించారు. ఆడుకున్న ఇంట్లోకి వస్తాడని భావించారు, అయితే అతను రాత్రి అవుతున్నా రాకపోవడంతో కంగారు పడిన తల్లిదండ్రులు టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిరాౄదు చేసారు. వారు చైల్డ్ మిస్సింగ్ కేసును నమోదు చేసారు. వెంటనే గాలింపు చర్యలను చేపట్టారు.. అయితే బాలుని ఆచూకి లభించలేదు. ఈ క్రమంలో బాలుడి ఇంటి ప్రాంతాల్లోని సీసీ కెమెరాలు పరిశీలించారు. వాటిలోని బాలుని ఆచూకి గుర్తించలేక పోయారు. బాలుడి తల్లిదండ్రుల ఇచ్చిన వివరాల ప్రకారం ఇంటికి పక్క పెద్ద నాలా దగ్గరలో ఆడుకుంటున్నట్లు గుర్తించారు. నాలాలో బాలుడు ప్రమాదవశాత్తు పడి ఉండవచ్చునని భావించి. గాలించగా అతని శవాన్ని గమనించారు.

వార్త

కొన్ని సందర్భాలలో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్‌టన్

# మిస్సింగ్ కేసుల 'మిస్టరీ'!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తుల్లో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమవుతున్న వారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు అదృశ్యమయ్యారని మొన్న జులైలో కేంద్ర హోంశాఖసహాయ మంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవసభ్యుడు ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలను వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండులక్షల ఇరవై ఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019-21 వరకు ముప్పైనాలుగువేల నాలుగువందల తొంభైఐదు మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైఎనిమిది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల మంది బాలికలు మిస్ అయినట్లు స్పష్టం చేశారు. ఇదే కాదు అంతకుముందు నుంచి చూసుకున్నా యేడాదియేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు 16శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్రమంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలాతిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా అదృశ్యాల సంఖ్య యేడాదియేడాదికి పెరుగుతున్నదనే విషయం కాదనలేని వాస్తవం. అందుకు రకరకాల కారణాలు ఉండవచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడిలతో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగి వస్తారో రారో, తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నది. గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండానే పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి పోయి తిరిగి వచ్చినా, వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లిసంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరువిప్పలేకపోతున్నారు. అయితే నమోదైనకేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికి మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపిలో వారి కుటుంబ సభ్యులో మిస్ అయినప్పుడు మాత్రం కొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నారు. అంతగా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనుమడు అదృశ్యమైన కేసులో ఆనాడు రాష్ట్రపోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ చిన్న ఆచూకీ కూడా కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైపోయారు. అంతకుముందు కరీంనగర్‌జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరోఅదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికోప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

## ప్రజావాక్కు



### ఓటు మన జన్మహక్కు

మరో ఏడెనిమిది నెలల్లో అంటే 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీఎన్నికలు జరగబోతున్నాయి. అయితే ఎప్పటిలాగే ఓటుకు ఉన్న ప్రాధాన్యత అనేది అంతా ఇంతా కాదు. ఎందుకంటే ఓటు అనేది మన జన్మహక్కు. అందులో భాగంగా వజ్రాయుధం వంటి మన ఓటు మంచి పరిపాలన దక్షకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతుంది అనే మాట సత్యదూరం కాదు. అదేవిధంగా మనం వేసే ఓటు ఎంతో కొంత మన తలరాతను మార్చేలా ఉండాలి. కానీ మనకు శాపంలా మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో మారరాదు. అలాగే ఓ రక్షణ కవచం లాంటి మన ఓటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, అంతేకాదు కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు అత్యంత సౌకర్యవంతంగా జీవించేందుకు ఉపయోగపడాలి. అలా కాకుండా దాకాసులకు కక్కుర్తిపడి, ఒత్తిడులకు ప్రలోభాలకు లొంగిపోయి, ప్రజలను మభ్యపెట్టేందుకు కొంతమంది నాయకులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి పొరపాటున మనఓటును మనం అమ్ముకున్నట్లయితే అంతకుమించిన దౌర్భాగ్యం ఇలలోనైనా కలలోనైనామనకు మరొకటిఉండదు కాకఉండదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### అవగాహన కల్పించాలి

చాలా మందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు హక్కు వినియోగించే పద్ధతిపై అవగాహన లేదు. మిషన్‌లో ఎక్కడ బటన్‌నొక్కితే ఓటు పడుతుందో తెలియడం లేదు. ఓటు వేయడానికి కంపార్ట్మెంట్‌లోకి వెళ్లి ఓటు వేయడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. అందుకే అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి. అలాగే వివిధ ప్రచార సాధనలతో ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై అవగాహన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సెలవు ఇవ్వాలి

తెలంగాణలో ఈనెల30న తెలంగాణఅసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజు అనగా డిసెంబరు ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి సెలవును ఇవ్వాలి. పోలింగ్ జరిగిన రోజు సామాగ్రి మొత్తం అప్పచెప్పే వరకు అర్ధరాత్రి అయిపోతుంది. మళ్లీ ఉదయాన్నే డ్యూటీకి రాలేరు. కావున ఎన్నికల కమిషన్ ఆలోచించి డిసెంబర్ ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి మాత్రమే సెలువు ప్రకటించాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

### పర్యాటకులకు రక్షణ కల్పించాలి

మన పుణ్యభూమిలో పర్యాటక స్థలాలకు ప్రాచీన దేవాలయాలకు కొదువలేదు. అష్టదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు వెలిసిన దేశంమనది. మన తెలుగురాష్ట్రాల్లో కూడా అనేక పుణ్య క్షేత్రాలు, పర్యాటక స్థలాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువే. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోకొన్ని పర్యాటక స్థలాలకు, దేవాలయాలకు వెళ్లినప్పుడు కొన్ని చోట్ల తెలంగాణ పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూములు ఇచ్చే దగ్గర, ఐడికార్డులు చూసి మీరు తెలంగాణ అని అడుగుతున్నారు. విడిపోయారు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు అని అంటున్నారు. కొన్ని చోట్ల తిడుతున్నారు. ఏ రాష్ట్రమైనా దేశమైనా మనం ఎక్కడికైనా వెళ్లవచ్చు. ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పర్యాటకులకు రక్షణ కల్పించాలి.

-సరికొండ రవిప్రకాశ్, సూర్యాపేటజిల్లా

### మంచి నాయకులు రావాలి

ఎన్నికలు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైనవి. ప్రజాస్వామ్యమే ఉత్తమం. ఇతర ప్రభుత్వాలు వారసత్వం వల్ల పదవులు వస్తాయి. కాని ప్రజాస్వామ్యంలో మాత్రం ఓటు ద్వారానే పదవులు వస్తాయి. ప్రజలు మంచి ప్రభుత్వాలను కోరుకుంటారు. మార్పు కాదు. మిగతా విషయాలలో మార్పు కోరుతారు తప్ప ప్రభుత్వాల మార్పు కాదు. గత పార్టీ చేసిన మేలు ఏమిటి? నిర్మించిన భవనాలు ప్రాజెక్టులు వగైరా చూసి మరి ఓట్లు వేస్తారు. ఎన్నికలపై అనవసర చర్చలు చేయడం వల్ల లాభం లేదు. ఓటర్లు ఆచితూచి వ్యవహరిస్తారు.

-వి.కనకమ్మ, దొండపర్తి, విశాఖపట్నం

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

రెండువేల నాలుగు సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తర్వాత పెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి. ఈవిధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించే అంశం. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కుకాదు. ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి. ఈ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి అమలుచేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది.

-వై. చంద్రకాంత్, సిద్ధిపేట


# నేతలిచ్చిన హామీలు జీవనభద్రత కల్పిస్తాయా?

**ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకు ల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్ని కలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు.**



డాక్టర్ నీలం సంపత్

శాసనసభకు ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు ప్రజలను ఉద్దేశించి ఒకవేళ మాకు అధికారమిస్తే రాబోయే ఐదేళ్ల శాసనసభా కాలంలో పాలకులుగా ప్రాధాన్యత క్రమంలో మీ అభ్యున్నతి కోసం మేం చేపట్టబోయే వివిధ పథకాలు వాటిని అమలు పరిచే కార్యాచరణ ప్రణాళికల సమాహారంగా తయారు చేయబడే వాగ్దానాల ప్రామాణిక పత్రమే ఎన్నికల మేనిఫెస్టోగా భావించక తప్పదు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల మేనిఫెస్టోల అమలుకు చట్టబద్ధత లేకున్నా ఓటర్లను ఆకర్షించడం ద్వారా రాజకీయ పార్టీలకు ఓట్ల ద్వారా రాజ్యాధికారాన్ని సంపాదించుకోవడానికి అత్యధికంగా అవి ఉపయోగపడతాయనేది నిర్వివాదాంశమే. ఎన్నికల సందర్భంగా హామీల రూపంలో రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాలను ఏ మేరకు ఆ పార్టీలు నెరవేరుస్తాయనేది ఆయా పార్టీల నైతికత మీదే ఆధారపడి ఉన్నప్పటికీ అసలు మెజార్టీ ప్రజల జీవన మనుగడే కేంద్ర బిందువుగా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను రూపొందించడం లేదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. రాజ్యాంగ నిర్దేశాలనుసరించి ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన, ప్రజల జీవించే హక్కును సుస్థిరం చేయడం, ఐక్యరాజ్యసమితి ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణ, విద్యవైద్య సదుపాయాల కల్పన, జెండర్ వివక్ష బారి నుండి మహిళలను రక్షించడం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించడం, సమీకృత వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా ఆహార భద్రతను చేకూర్చడం, సామాజిక న్యాయం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగ రక్కసిని తరిమి వేయడం, పౌర హక్కుల పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లాంటి ఆధునిక మానవ జీవనానికి ఊపిరులూదే పై అంశాలేవీ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో టార్చ్ వేసి చూసినా కనపడకపోవడం అత్యంత దురదృష్టకరం. మెజారిటీ ప్రజలు తమ దైనందిన జీవితావసరాలను తీర్చుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులను తమంతట తామే సేకరించుకోవడానికి దారులు చూపే పథకాలనూ, ప్రణాళికలనూ రూపొందించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకుండా ఫ్రీ బీలతో వారిని సోమరులుగా, పరాన్న జీవులుగా మార్చే పథకాలతో ప్రజలను ఆకర్షిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. హామీలకే తప్ప ఆచరణకు నోచుకోని అనేక జనాకర్షక సంక్షేమ పథకాలతో కులాలు, మతాల పేరుతో మెజార్టీ ప్రజలను ఓటు బ్యాంకుగా మారుస్తున్న వైనం బాధాకరం. వీటికితోడు నగదు పంపిణీతో ఓటర్లను కొనుగోలు చేయడం, సదరు డబ్బులు రాని ఓటర్లు మాకెందుకు డబ్బులు పంపిణీ చేయలేదంటూ రాజకీయ పార్టీల నాయకులను వారి వీధులకూ, గ్రామాలకు రాకుండా నిలదీసి ప్రశ్నించిన వైనం సమీప గతంలో హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా పత్రికలూ, ప్రసార సాధానాల ద్వారా వెలుగులోకి వచ్చిన వైనం ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలకు పరాకాష్ఠగా, వాటిని నివారించాల్సిన ఎన్నికల వ్యవస్థ ఉదాసీనతకు నిలువెత్తు నిదర్శనంగా భావించాల్సిందేనని మేధావుల నిశ్చితాభిప్రాయం. ఈ నేపథ్యంలో నేటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇటీవల ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మేము మద్యం పంపిణీ చేయం, డబ్బిలిచ్చి ఓటర్లను కొనుగోలు చేయం, గెలిస్తే పాలిస్తాం, ఓడితే ఇంటి దగ్గరే ఉండి విశ్రాంతి తీసుకుంటామంటూ బహిరంగ ప్రకటన




చేయడం అభినందనీయమే. ఈ ప్రకటనను ఆహ్వానిస్తూ మద్యం, నగదు ఇతర అనేక తాయిలాలు ప్రలోభాలతో ఓటర్లను మభ్య పెట్టకుండా ఎన్నికల పోరాటానికి సిద్ధమేనా అంటూ ప్రతిపక్ష పార్టీలనాయకులు సైతం అధికార పక్షానికి తొడకొట్టి సవాల్ విసరడం గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నిరాజకీయ పార్టీలు ఎన్నికల అవినీతికి, తాయిలాలకూ ప్రలోభాలకు వ్యతిరేకమైనప్పుడు ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎందుకు తలెత్తుతోందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు అదే రాజకీయనాయకులు ఓటర్లను ఉద్దేశించి తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీలు ఇవ్వబోయే డబ్బులను తీసుకోండి, మద్యం తాగండి, ఓట్లు మాత్రం మాకే వేయండి అంటూ ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపడుతున్న రాజకీయ నాయకులే ఓటర్లపై ప్రలోభాల వల విసురుతున్నారనేది నిర్వివాదాంశమే. అయితే ఎన్నికల ప్రలోభాలను ప్రేరేపిస్తూ ఎన్నికల నేరాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకుల పట్ల ఎన్నికల కమిషన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమే. నిజానికి ఇంకా నామినేషన్లు వేసే చివరితేదీ కూడా రాకముందే తాయిలాల రూపంలో ఇప్పటికే ఐదు వందలకోట్ల పైచిలుకు నగదు, మద్యం, బంగారం, వెండి, ఆభరణాలు, గోడ గడియారాలు, క్రికెట్, వాలీబాల్ లాంటి స్పోర్ట్స్ కిట్లూ, లారీలు, వ్యాన్ల లోడ్‌ల కొద్దీ చీరలు, మిక్సీలు, గ్రైండర్‌లు లాంటి గృహోపకరణాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా జరుగుతున్న తనిఖీల్లో పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల అవినీతి ప్రలోభాలు, తాయిలాల పంపిణీ చేసేది మేం కాదు, ఎదుటి పార్టీలే అంటూ రాజకీయ నాయకులు చేస్తున్న ప్రకటనలు వెనకట చందమామ కథల్లో తనను తాను రక్షించుకోవడానికి దొంగే ఎదుటి వారిని పట్టుకొని దొంగ, దొంగ అని అరిచే వైనాన్ని గుర్తు చేస్తోందనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ సందర్భంగా ఎన్నికల విశ్లేషకులు ఎన్నికల నిఘా వలలో చిక్కుతున్న మద్యం, డబ్బులు ఇతర అనేక రకాల తాయిలాలు, ప్రలోభాల పేర ఓటర్లకు చేర్చే రకరకాల వస్తువుల విలువ ఇప్పటికే ఐదువందల కోట్ల రూపాయలపై చిలుక ఉంటే సదరు నిఘాకు చిక్కని తాయిలాల విలువ వాటికి వందరెట్లు ఎక్కువగా ఉంటుందని ఆందోళన చెందుతుండడం గమనార్హం. బహుళ జాతి సమాజంలో జనాభా గణనే వద్దనే వారు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ కులాలతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ సదరు కులాల ఓటర్లకు అనేక ప్రలోభాలను ఎరగా వేస్తూ వారి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. డెబ్బైఐదేళ్ల క్రితమే రాజ్యాంగం దేశంలో మహిళలకు, పురుషులతో సమానంగా రాజ్యాధికారాన్ని అందుకునే అవకాశాలిచ్చినా ఇంకో పదేళ్ల తర్వాతగాని చట్టసభల్లో మహిళలకు మూడోవంతు రిజర్వేషన్లను సమకూర్చే వీలులేని పరిస్థితులు కల్పించిన వారు ఈ భవిష్యత్ హామీతో మహిళల పట్ల ఛాంపియన్‌లుగా మారి వారి ఓటు బ్యాంకుని గంపగుత్తగా కొల్లగొట్టాలనే వ్యూహంతో ముందుకొస్తున్నారు. అమలు సాధ్యంకాని అనేక హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారు. గంపగుత్తగా పోటాపోటీ ధరతో ఓటుకు రెండువేల నుండి ఐదారు వేల రూపాయలను చెల్లించి ఓటర్లను కొనుగోలు చేస్తూ ప్రపంచంలో అత్యంత ప్రభావపూరితమైన పాలనా విధానమైన ప్రజాస్వామ్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకుల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కలలను నిజం చేసుకుంటారో లేదా తప్పుడు తీర్పుతో కష్టాల కడలిలో మరో ఐదేళ్లపాటు ప్రయాణాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది. ●

# రాజకీయాల్లో మహిళలకు ఏదీ తగిన గౌరవం!



సిహెచ్.వి ప్రభాకర్‌రావు

ప్రజాస్వామ్యదేశంలో ప్రతిపక్ష నాయకుల, ప్రజా సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. కానీ ఈ రోజుల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షాల నాయకులను, ప్రజాసంఘ నాయకులను అణగదొక్కడమే ప్రభుత్వంలోని పార్టీల కార్యాచరణగా కొనసాగుతుంది. పార్లమెంట్‌లో అధికార పార్టీని ఇబ్బంది పెట్టె ప్రశ్నలతో, విమర్శలు చేసే ప్రతిపక్ష సభ్యులను పార్లమెంట్‌కు రాకుండా చేయడంలో, రాష్ట్రాలలో అసెంబ్లీకి రాకుండా చేయడంలో అధికార పార్టీచూపుతున్న తెగువ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదంటే అతిశయోక్తికాదు. మహిళలు పురుషులతో స్నేహంగా, స్వేచ్ఛాయుత భావాలతో, ఆధునిక జీవనం గడపకూడదని రాజకీయాల్లో నియంత్రించాలనుకొంటున్న కొంత మంది స్వార్థ పురుషాధిక్య నాయకుల వల్లే ఈ రోజు గుట్టుగా ఉంటూ, రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకొన్న మహువా మొయిత్ర జీవితం బజారు పాలైనదంటే తప్పుకాదేమో. ఇదేనా మన సంస్కృతి. స్త్రీలను గౌరవించే సనాతన ధర్మం అని నిజమైన భారతీయులంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ ప్రజాసంక్షేమం కంటే, కార్పొరేట్ అధిపతుల, రియల్‌ఎస్టేట్ సంస్థల మేలుకొరకే పనిచేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయదారుల రుణమాఫీ కంటే కార్పొరేట్ కంపెనీల రుణాల మాఫీకే అధిక ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వాలు, కార్పొరేట్ అధినేతల అరచకాలను ప్రశ్నించే శాసన సభ్యులను ఏదో ఒక కారణం చెప్పి సభనుండి బహిష్కరిస్తున్నాయి. రాజకీయాల్లోకి మహిళలు రావాలంటేనే ఎంతో ఆలోచిస్తారు. పురుషాధిక్యతతో, మహిళలను చిన్నచూపు చూడడమే కాకుండా, వారిని అన్నిరకాలుగా అణగదొక్కడానికి, వారి వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి.



అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో పనిచేసి, రాజకీయాల్లోకి వచ్చిన మహువా కేంద్ర ప్రభుత్వాన్ని అదాని వ్యాపార సామ్రాజ్యాన్ని కుదిపివేసే అనేక ప్రశ్నలు సంధించారు. ఆమె చాలా కాలం పాటు విదేశాలలో ఉండడం వల్ల ఆమె జీవన శైలి అక్కడి సంప్రదాయాలకు అనుగుణంగానే ఉంది. ఉన్నత వ్యాపార వర్గాల జీవన శైలికి అనుగుణంగా ఉండే ఆమె జీవన విధానాన్ని, ఆమె వేశభాషలను కూడా అవహేళన చేస్తూ, ఆమె పార్లమెంట్ సభ్యురాలిగా ఉండడానికి పనికిరాదని, ఆమెను భర్తరాఫ్ చేయాలనే వరకు కేంద్రంలోని ప్రభుత్వం ట్రోల్‌లాబీ ప్రచారం చేస్తుంది. టివి ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ లాగిన్ వివరాలు ఇతరులకు ఇవ్వకూడదనే నిబంధన ఎక్కడా లేదని, నాతోపాటు చాలా మంది లాగిన్ ఐడిలు వారి వారి సహాయకుల వద్ద టీం సభ్యుల వద్ద ఉంటాయని, వారు ప్రశ్నలను పార్లమెంట్‌సైట్‌లో పోస్టు చేసిన తరువాత ఆమోదం కొరకు ఓటిపి తనకే వస్తుందని, తానే వాటిని ఆమోదిస్తానని చెప్పారు. ఒకవ్యక్తి దేశం మొత్తం మీద జరిగే అంశాలను అవగాహన చేసుకోవడానికి తనకు అనుకూలమైన కొంతమంది సహాయం తీసుకోవడం తప్పాఅని ఆమెప్రశ్నిస్తున్నారు. ఆమెరాహుల్ గాంధీతో, మరో ప్రతిపక్ష సభ్యులతో, విదేశీ, స్వదేశీ పాత్రికేయులతో స్నేహంగా ఉండడాన్నికూడా తప్పుపడుతున్నారు. అమెరికాలో, ఇంగ్లాండ్‌లోని ఆర్థికసంస్థలోల పనిచేసిన ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలలో దిట్టఅయిన మహువా అమెరికాలోని ఫైనాన్షియల్ టైమ్స్, వాషింగ్టన్‌పోస్ట్, బిబిసి ప్రతినిధులతో కానీ దేశంలోని ఇతర పాత్రికేయులతో సత్సంబంధాలు కలిగిఉండడం కూడా ఆమె చేసిన నేరంగా ప్రచారంచేయడం ఎంతవరకుసమంజసమో ఆలోచించాలి. మహువా వేసిన 60కిపైగా ప్రశ్నలలో 50ప్రశ్నలు అదాని, మోడీలపైనే అనిచెపుతున్నారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలకు మాత్రం ప్రధాని పార్ల మెంటులో జవాబు చెప్పలేదు. దీనిని ప్రశ్నించిన రాహుల్‌గాంధీ సభ్యత్వాన్నేకోల్పోయారు. ఆప్ పార్టీ సభ్యుడు సంజయ్‌సింగ్ జైలు పాలయ్యారు. ఇప్పుడు మహువా వంతు వచ్చినట్లుంది. ఆమె వేసిన ప్రశ్నలలోని అసలు అంశాన్ని పక్కనపెట్టి ఆమెగొంతు నొక్కాలనే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాస్వామ్యవాదులు కోరుకొంటున్నారు. ●

# క్యూబాపై అమెరికా పెత్తనం ఇంకెన్నాళ్లు?

జె.జె.సి.పి. బాబూరావు

సామ్రాజ్యవాదానికి పరాకాష్టగా నిలిచి తనకు అనుకూలంగా లేని దేశాలలో కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచి ప్రపంచ పోలీసు పాత్రని పోషిస్తున్న అమెరికా నాటి నుంచి నేటి వరకు ఆయా దేశాలపై ముఖ్యంగా సోషలిస్ట్ దేశాలపై నిరంతరం కఠిన ఆంక్షలు అమలుపరుస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల నేడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు మిన్నంటుతున్నాయి. అమెరికా వివిధ దేశాలపై విధిస్తున్న ఆంక్షలతో ప్రపంచంలో నానాటికీ అసమానతలు విరివిగా పెరుగుతూనే ఉన్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా లాటిన్ అమెరికాలోని క్యూబా దేశంపై అమెరికా అరవై ఏళ్లకుపైగా అనేక రకాల ఆంక్షలు విధిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూనే ఉంది. బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా సోషలిస్ట్ దేశంగా ఆవిర్భవించి ప్రగతి పథంలో పురోగమిస్తున్న క్యూబాని సహించని అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆ దేశంపైన క్రూరమైన ఆంక్షలు అమలుపరచడం ఏ రకంగానూ సహేతుకం కాదు. ఈ రకంగా ఒక స్వతంత్ర సోషలిస్ట్ దేశమైన క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా అమెరికా సామ్రాజ్యవాద దాహంతో కఠిన ఆంక్షలను నేటికిని కూడా అమలు పరుస్తున్న తీరును ఆదేశ ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య వ్యక్తులు చాలాతీవ్రంగా నిరసిస్తున్నారు. అమెరికా ఆంక్షలను వ్యతిరేకంగా శాంతి, న్యాయం కోసం క్యూబా అనునిత్యం పోరాడుతూనే ఉంది. అమెరికా నిరాటంకంగా కొనసాగిస్తున్న ఆంక్షలు క్యూబా ఆర్థికవృద్ధి వ్యూహాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడాన్ని సునిశితంగా గమనించవచ్చు. అమెరికా ఆంక్షల వల్ల ఔషధాలు శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో క్యూబా తీవ్ర విషమ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉంది. క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా చేసిన దిగ్బంధనం వలన ఇంధన కొరత, వైద్యసామాగ్రి కొరత, ఆహార కొరత ఆర్థిక వ్యవస్థకు నష్టాన్ని కలిగించాయి. అమెరికా అనైతిక ఆంక్షలు కారణంగా ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థతో లావాదేవీలు జరపడం క్యూబాకు కష్టసాధ్యంగా మారింది. ఇంధనం, ఆహారం, నిర్మాణ సామాగ్రి, పారిశుధ్య ఉత్పత్తులు, మందుల సేకరణ అంతిమంగా అంతర్జాతీయ మార్కెట్ నుంచి పలు రకాల నిత్యావసరాలను సైతం పొందలేని విషమ పరిస్థితులను అమెరికా సృష్టించింది. దీంతో క్యూబా ప్రజలు జీవితాలు మరింతగా దుర్భరమయ్యాయి. ఈ రకంగా దేశ ప్రజలకు నిత్యావసరాలు, మందులు, ఆహారం కూడా అందకుండా ఆంక్షలు అమలుపరచడం ఏరకంగానూ సహేతకం



కాదు. ఈ రకంగా అమెరికా ఆంక్షల వల్ల క్యూబా ఔషధాలు, శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావాలను అధిగమించాల్సి రావడం విచారకరం. ముఖ్యంగా క్యూబా 30ఏళ్లలో అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆహారం, ఔషధాల కొరతతో కొవిడ్-19 విపత్తు కారణంగా కీలకమైన ఆదాయ వనరు అయిన పర్యాటకానికి భారీ దెబ్బ తగిలింది. మొత్తంగా అమెరికా ఆంక్షలు క్యూబా దేశ అభివృద్ధికి అడ్డుకట్ట వేసే విధంగా ఉండడం విచారకరం. ఏదిఏమైననూ క్యూబా ఒకపక్క ఆంక్షలు, నిషేధాలను ఎదుర్కొంటూనే మరోపక్క వాటితో సంబంధం లేకుండా ఇతర దేశాలకు సహాయం చేస్తూనే వైద్యులు, మందులను కూడా సరఫరా చేస్తూ సహాయకారిగాను ఉండడాన్ని ఆయా దేశ స్ఫూరిగాను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజానీకం శాంతియుతంగా జీవిస్తున్న క్యూబాలో ఆంక్షల పేరుతో అమెరికా అశాంతికి కారణభూతంగా వ్యవహరించడం ఏరకంగానూ సమంజసంకాదు. అందువలన ఇకనైననూ అమెరికా స్వచ్ఛందంగా ఆంక్షలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం తప్పకుండా ఉంది. కాని అమెరికా ఆ విధంగా కాకుండా మరిన్ని ఆంక్షలు రుద్దే విధంగా వ్యవహరిస్తున్న తీరు దేశ ప్రజానీకాన్ని మరింతగా కలవరపెడుతూనే ఉంది. క్యూబాదేశ ప్రజలు కలిసికట్టుగా ఒకపక్క సామ్రాజ్యవాద అమెరికా అప్రజాస్వామిక విధానాలను అడుగడుగునా నిరసిస్తూనే మరోపక్క ఈ అనైతిక, అక్రమ, నేరపూరిత ఆంక్షలన్నింటిని బేషరతుగా ఎత్తివేయాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఒకపక్క తీవ్ర ఆంక్షలతో సతమతమవుతుంటే మరోపక్క అమెరికా రాజధాని నగరమైన వాషింగ్టన్ డిసిలోని క్యూబా దౌత్య కార్యాలయంపై గత సెప్టెంబర్ నెలలో ఉగ్రదాడి జరగడం అత్యంత హేయకరం. ఇదే భవనంపై ఈ ఉగ్రదాడి జరగడం ఇది రెండోసారి కావడం గమ నార్హం. ఇలాంటి దాడులు ఏమాత్రం శ్రేయస్కరం కానేకావు. సోష లిస్ట్ క్యూబాలో అరవై ఏళ్లకుపైగా నిరాటంకంగా కొనసాగుతున్న అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలని ప్రదర్శనకారులు గత సెప్టెంబర్ నెలలో న్యూయార్క్‌లో లెట్ క్యూబా లివ్ అనే నినాదంతో భారీ ప్రదర్శనని నిర్వహించడాన్ని ఆంక్షల సమాప్తానికి తుదిపోరుగాను భావించవచ్చు. క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న అమెరికా అక్రమ దిగ్బంధాన్ని తొలగించాలని కోరుతూ అత్యధిక మెజార్టీతో రూపొందించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఈ నవం బర్ నెల 1వ తేదీ నాడు ఆమోదించడం శుభపరిణామం. అయితే అమెరికా దిగ్బంధానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి తీర్మానం చేయడం వరుసగా ఇది 31వసారి కావడం గమనార్హం. ఇలా ప్రతి సారి తీర్మానాలు చేయడమే తప్ప ఆయా తీర్మానాలు ఆచరణ దిశగా అడుగులు పడకపోవడం విచారకరం. క్యూబాపై అమెరికా దిగ్బంధానికి స్వస్తిపలకాలి అనే తీర్మానానికి అనుకూలంగా 187 దేశాలు ఓటువేయగా కేవలంఅమెరికా, ఇజ్రాయిల్‌దేశాలు మాత్ర మే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించడం, ఉక్రెయిన్, ఓటింగ్‌కు దూరంగా ఉండడం గమనార్హం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# కాంగ్రెస్ కేరాఫ్ విధ్వంసమే

## ఎంపిలో ప్రధాని మోడీ ధ్వజం

**భోపాల్, నవంబరు 9:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన చాలా రోజుల పాటు విధ్వంసకర పాలన సాగిందని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిజెపి నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'మధ్యప్రదేశ్ అభివృద్ధికి కాంగ్రెస్ వద్ద రోడ్‌మ్యాప్ లేదు. మోడీ హామీలపై ప్రజలకు విశ్వాసం ఉంది. రాష్ట్ర యువత కాంగ్రెస్‌ను విశ్వసించడం లేదు. మోడీ ఇచ్చిన హామీలపై వారికి నమ్మకం ఉంది. ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తాం. మీ ఒక్క ఓటు శత్రువులను భయపెట్టేలా చేస్తుంది. ఢిల్లీలో మోడీని బలపరుస్తుంది. అవినీతి చేస్తున్న కాంగ్రెస్‌ను శాశ్వతంగా తరిమికొడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఉచిత రేషన్, ఉచిత వైద్యం ఆగిపోతాయి.

అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, రాష్ట్రంలోని బిజెపి సర్కార్‌ను పనిచేయడానికి వీలులేకుండా అడ్డంకులు సృష్టించింది. కాంగ్రెస్ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసింది. బిజెపి వచ్చాక చీకట్లో నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకువచ్చాం. ఇప్పుడు దళితులు, గిరిజనులు, పేదలందరి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నాం. 10 యేళ్లలో ప్రజల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. అదే సంకల్పంతో అయోధ్య రామమందిరాన్ని నిర్మిస్తున్నాం. ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు కట్టిస్తాం. కాంగ్రెస్ హయాంలో దోచుకున్న డబ్బంతా ఎటు పోయింది? బిజెపి అధికారంలోకి వచ్చాక స్కాంలన్నీ ఆపాను. 10 యేళ్లలో 10 లక్షల పేదల ఖాతాలకు డబ్బులు పంపాం. ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్ల పొడగించనున్నాం. సాత్నా జిల్లాలో 4 లక్షల మంది ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు.' అని ప్రధాని అన్నారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# 65% రిజర్వేషన్లకు బీహార్ అసెంబ్లీ ఆమోదం



**పాట్నా,నవంబరు 9 :** బీహార్ ప్రస్తుతమున్న 50% రిజర్వేషన్లు ఇకపై 65శాతానికి పెరగను న్నాయి. ఈ పెంపు కోసం తీసుకొచ్చిన బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. ఇక గవర్నర్ సంత కమే మిగిలింది.విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 50శాతం నుంచి 65శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసు కొచ్చిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది. ఈ రిజిస్టేషన్ సవరణ బిల్లును గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా ..సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు.జనాభా నియంత్రణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శాసనసభ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి.వారి నిరసనలమధ్య ఈ బిల్లును ప్రవేశ పెట్టిన మూజువాణి ఓటింగ్ చేపట్టారు. రిజర్వేషన్ల పెంపునకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిం చారు. గవర్నర్ సంతకంతర్వాత ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన కుల గణనకు సంబంధించిన నివేదికను నీతీశ్ సర్కారు గత మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సిఎం నీతీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

తాజా బిల్లుతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుక బడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజ ర్వేషన్లు 50% నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక ఆర్థికంగా వెనుకబడిన వారిని ఉద్దేశించి 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75శాతానికి పెరగనున్నాయి.

కొత్త బిల్లు ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్ 16 శాతం నుంచి 20శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఓబీసీ,ఈబీసీలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో అవి 43శాతం నుంచి 20 శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఒబిసి, ఇబిసిలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో 43% కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

## కేంద్రం ఆమోదం



జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్ జస్టిస్ సందీప్ మెహతా

సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న సతీష్‌చంద్ర శర్మ, రాజస్థాన్ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్, గువాహటి హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సందీప్ మెహతా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌కన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన కొలీజియం ఈ నెల 6న సమావేశమై వీరి పేర్లను కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం విదితమే. రెండు రోజుల్లోనే వీరి నియామకాన్ని కేంద్రం ఆమోదించింది. ఈ ముగ్గురు కొత్త న్యాయమూర్తుల రాకతో సుప్రీంకోర్టు (34 మంది న్యాయ మూర్తులు) పూర్తి సామర్థ్యంతో పనిచేయనున్నది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 31 మంది న్యాయమూర్తులు ఉన్నారు.

ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ గతంలో తెలంగాణ హైకోర్టుకు సిజెగా పనిచేశారు. ఆయన 2008 జనవరి 18న మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 అక్టోబరు 11న తెలంగాణ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. 2022 జూన్ 28న ఢిల్లీ హైకోర్టుకు బదలీ అయ్యారు. జస్టిస్ సతీష్‌చంద్రశర్మకు న్యాయమూర్తిగా 13 యేళ్లు, ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్లకుపైగా అనుభవం ఉంది. ప్రస్తుతం అఖిల భారత స్థాయిలో హైకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్నారు. జస్టిస్ ఎ.జి.మసీహ్ 2008 జులై 10న పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 మే 30న రాజస్థాన్ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. జస్టిస్ సందీప్ మెహతా 2011 మే 30న రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 ఫిబ్రవరి 15న సిజెగా పదోన్నతిపై గువాహతి హైకోర్టుకు వెళ్లారు.



# 130 హమాస్ సొరంగాలను పేల్చేశాం: ఐడిఎఫ్

**జెరూసలెం,నవంబరు 9 :** హమాస్‌ను అంతం చేసే లక్ష్యంతో ఇజ్రాల్ దాడులను తీవ్రం చేస్తోంది. ఈ దాడులు కీలక దశకు చేరుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. భారీ సంఖ్యలో సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మిలిటెంట్లను ఏరివేసే లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఇప్పటికే యుద్ధం విమానాలతో విరుచుపడుతోన్నఇజ్రాయెల్ భూతలదాడుల్ని కూడా తీవ్రతరంచేసింది. గత నెల భూతలదాడుల్ని ప్రారంభించిన నాటి నుంచి హమాస్‌కు చెందిన టన్నెళ్లు, రాకెట్ లాంఛర్లు, ఇతర ఆస్తుల్ని గుర్తించి ధ్వంసం చేసేందుకు కంబాట్ ఇంజనీరింగ్ విభాగం మార్గం సుగమం చేస్తోందని పేర్కొంది. ఇదిలా ఉంటే. హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వర్‌ను చుట్టు ముట్టామని, అతడు ఉన్న బంకర్‌ను నియంత్రణలోకి తీసుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. యుద్ధం తుది దశకు చేరుకుందని తెలిపింది. సిన్వర్‌ను గాజా బిన్ లాడెన్‌గా ఇజ్రాయెల్ భావిస్తుంటుంది. అతడే లక్ష్యంగా గాజాలో భూతల దాడులకు ఇజ్రాయెల్ దిగింది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్, పాలస్తీనాకు కొత్త నాయకత్వం అవసరమని అమెరికా మాజా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగిసిన తర్వాత శాంతి ఒప్పందం సాధన కోసం ఈ నాయకత్వ మార్పు అవసరమన్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడికి పాల్పడింది.

ఈదాడిలో ఇజ్రాయెల్ వైపు 1400 మంది మృతి చెందారు. నిఘా వైఫల్యంతో జరిగిన ఈ అనుహ్యా దాడిపై విచారణ జరిగితే ప్రధాని బెంజమిన్ నేతన్యాహు తీవ్ర ఒత్తిడి ఎదు ర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తమ నాయకుడిగా ఎవరిని ఎంచుకోవాలనేది ప్రజలే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది హిల్లరీ అభిప్రాయపడ్డారు.

# అయోధ్యలో తొలిసారి కేబినెట్ సమావేశం

**లక్నో,నవంబరు 9 :** రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న అయోధ్యలో యూపీ కేబినెట్ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.రామమందిర నిర్మాణం జరుగుతున్న అయోధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని మంత్రి వర్గం గురువారం సమావేశమైంది.సాధారణంగా రాజధాని లఖ్‌నపూర్‌లో జరిగే ఈ కేబినెట్ భేటీ ఇలా అయోధ్యలో జరగడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలి సారి. నేటి ఉదయం అయోధ్యకు చేరుకున్న సిఎం, మంత్రులు తొలుత హనుమాన్ గర్హి ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి రామ్‌లల్లా ఆలయాన్ని దర్శించుకొన్నారు. అనంతరం శ్రీరామ జన్మభూమి మందిర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి నుంచి రామకథ మ్యూజియంకు చేరుకున్నారు. ఇక్కడ యోగి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో కీలక ప్రకటనలు చేసే అవకాశమునన నట్లు తెలుస్తోంది. కాగా..నవంబర్ 9న అయోధ్య కేబినెట్ సమావేశం నిర్వహించడానికి మరో ప్రత్యేకత ఉందని యూపీ బిజెపి వర్గాలు చెబుతున్నాయి. 1989లో ఇదేరోజున అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విశ్వ హిందూ పరిషత్ శంకుస్థాపన చేసినట్లు తెలిపాయి. ఇక 2019 నవంబు 9న బాబ్రీ మసుదు-రామజన్మభూమి కేసులో సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో అయోధ్యలో రామమందిర నిర్మాణానికి మార్గం సుగమమైంది. మంత్రి వర్గ సమావేశం నేపద్యంలో అయోధ్యలో భద్రతను కట్టుదిట్టంచేశారు. నగరమంతటా ఎటిఎస్ బృందాలను మోహరించారు.

# ఐపిఒకు టిబిఒ టెక్ దరఖాస్తు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రయణ సేవల సంస్థ టిబిఒ లిమిటెడ్ మరో సారి ఐపిఒకి దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీకి గురువారం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. రూ.400 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు 15,635,996 వాటాలను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచనున్నారు. ఈ ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను వ్యాపార విస్తరణ, సంస్థ బలోపేతానికి వినియోగించనున్నారు. కొత్త విక్రేతలు, సరఫరాదారులను చేర్చుకోవడంతో పాటు ఇతర కంపెనీల కొనుగళ్లకు కూడా కొన్ని నిధులను వెచ్చించనున్నారు. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలను వాడుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. 2021లో టిబిఒ టెక్ రూ.2,100 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపిఒకి దరఖాస్తు చేసుకుంది. కానీ అప్పుడు పబ్లిక్ ఇష్యూను మాత్రం ప్రారంభించలేదు. ఈ కంపెనీ ప్రయాణ, పర్యాటక రంగంలో ఉన్న విక్రేతలు, సరఫరాదారులకు కావాల్సిన సేవలను అందిస్తుంటుంది. 2023 జూన్ 30 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలకు ఈ కంపెనీ కార్యకలాపాలు విస్తరించాయి. దాదాపు 7,500 గమ్యస్థానాలకు ఇది సేవలు అందిస్తోంది. రోజుకి కనీసం 33వేల బుకింగ్‌లను ప్రాసెస్ చేస్తుంటుంది. ఈ కంపెనీఒల మైనారిటీ వాటాలను కొనుగోలు చేయనున్నట్లు ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జనరల్ అట్లాంటిక్ ఆగస్టులో ప్రకటించింది. యాక్సిస్ కేపిటల్, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జఫరీస్ ఇండియా లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరి స్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ఈ షేర్లను లిస్ట్ చేయనున్నారు.



# పీయూష్ గోయల్‌తో మస్క్ భేటీ!

**వాషింగ్టన్, నవంబరు 9:** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిన విద్యుత్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత ప్రవేశంపై ప్రచారం జోరందుకొంది. త్వరలోనే దేశీయ రోడ్లపై ఈ కార్లు చక్కర్లు కొట్టే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో అమెరికాలో వచ్చేవారం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భేటీ కానున్నట్లు సమాచారం. ఇప్పటికే జర్మనీలోని గిగాఫ్యాక్టరీ నుంచి భారత్‌కు కార్లను సరఫరా చేసేందుకు టెస్లా ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. జూన్‌లో అమెరికా పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఎలాన్ మస్క్ సమావేశమయ్యారు. భారత్‌లో గణనీయ స్థాయిలో పెట్టుబడులుపెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మస్క్ తాజాగా గోయల్‌తో భేటీ కానుండడం ప్రాధాన్యం ఏర్పడింది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు, దేశీయంగా పరికరాల కొనుగోలు, ఛార్జింగ్ మౌలిక వసతుల ఏర్పాటుపైనే ప్రధానంగా వీరు చర్చించనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు తెలిపారు. దేశీయంగా కొంత వరకైనా తయారీ చేపట్టే కంపెనీలకు, అవి దిగుమతి చేసుకొనే ఇతర మోడళ్లపై సుంకాన్ని 5శాతానికి తగ్గించడంపై కూడా మస్క్‌తో గోయల్ చర్చించనున్నట్లుతెలుస్తోంది. పూర్తిగావిదేశాల్లో తయారై భారత్‌కువచ్చే వాహనాలపై ప్రస్తుతం 100శాతం వరకు సుంకం వర్తిస్తోంది. ఒకవేళ దేశీయంగా కొన్నిమోడళ్లనైనా తయారు చేసే కంపెనీలకు దిగుమతి సుంకంలో రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు సరికొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానాన్ని కూడా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానంపైనే ప్రధాన మంత్రి కార్యాలయం సోమవారం వివిధ మంత్రిత్వశాఖలతో చర్చలు జరిపినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. అయితే దిగుమతి సుంకం తగ్గింపు వల్ల ఆ ప్రభావం దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలపై ఎలా ఉంటుందనే అంశాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. టెస్లా 2021 నుంచి భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నాలుచేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని కోరుతోంది. దీనికి ప్రభుత్వం కొన్ని షరతులను విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలను కొనుగోలు చేయాలని కోరింది.



# క్షీణించిన హోనాస కన్స్యూమర్

**ముంబై, నవంబరు 9:** మామ ఎర్త్ మాతృ సంస్థ అయిన హోనాస కన్స్యూమర్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ట్రేడింగ్ సెషన్‌లో భారీగా పడి పోయింది. రెండు రోజుల లిస్టింగ్ తర్వాత, హోనాస కన్స్యూమర్ యొక్క స్టాక్ దాని ఐపిఒ ధర నుంచి దాదాపు 6.99 శాతం తగ్గి రూ.299.95 వద్ద ముగిసింది. అంటే ఐపిఒలో షేర్లు కేటాయించిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.16 చొప్పున నష్టపోతున్నారు. హోనాస కన్స్యూమర్ ఐపిఒ 7 నవంబరు 2023న స్టాక్ ఎక్చేంజీలో లిస్ట్ అయింది. ఈ స్టాక్ నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీలో ఇష్యూ ధర కంటే కేవలం రూ.6 తక్కువ ధరతో లిస్ట్ కాగా, మార్కెట్ ముగిసే సమయానికి తొలిరోజున ఈ షేరు రూ.337 వద్ద ముగిసింది. లిస్టింగ్ మరుసటి రోజు స్టాక్ దాని ఇష్యూ ధర చుట్టూ రూ.322.50 వద్ద ముగిసింది. కానీ లిస్టింగ్ అయిన రెండు రోజుల తర్వాత స్టాక్ ఇష్యూ ధర కంటే 5 శాతానికిపైగా పడిపోయింది. ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ నుంచి రూ.1700 కోట్లు సమీకరించింది.


# కళ తప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 9:** భారతీయ మార్కెట్లో విజయదశమి తర్వాత భారీగా పెరిగిన బంగారం ధరలు గత కొన్ని రోజుల నుంచి తగ్గుముఖం పడుతున్నాయి. గురువారం 10 గ్రాముల బంగారంపై రూ.440 వరకు తగ్గింది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.60,760గా ఉంది. ఈ లెక్కన 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,700, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.60,760గా ఉంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాములకు బంగారం ధర రూ.56,150, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరకు రూ.61,250గా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,760గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,850గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,910గా ఉంది. వెండి ధర కూడా రూ.300 తగ్గింది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల మధ్య చలించాయి. అమ్మకాల సెగతో చివరకు పూర్తి నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు అప్రమత్తంగా చలించాయి. చివరికి సెన్సెక్స్ 142.41 పాయింట్లు క్షీణించి 64,832.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 48.20 పాయింట్లు క్షీణించి 19,395.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.29 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్ కంపెనీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి.



# ప్రమోషనల్ ఎస్సెమ్మెస్‌లు, కాల్స్‌కు చెక్..

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఒక్కోసారి మనకొచ్చే రెగ్యులర్ కాల్స్, మెసేజులు కంటే ప్రమోషనల్ కాల్స్, మెసేజులే ఎక్కువగా ఉంటాయి. ఓ యూజర్ రోజుకు సగటున 12 మెసేజులను స్పామ్ సందేశాలు అందుకుంటున్నారని ఓ నివేదిక వెల్లడించింది. ఇలాంటి పరిస్థితుల్లో టెలికం కంపెనీలకు ట్రాయ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రమోషనల్, స్పామ్ ఎస్సెమ్మెస్‌లకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ తరహా సందేశాలు పంపే ముందు యూజర్ల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించింది. ప్రమోషనల్ సందేశాలను అరికట్టడానికి డిజిటల్‌గా అనుమతి పొందేందుకు డిసిఎ పేరిట ఓ ప్రోగ్రామ్‌ను ఇటీవల ట్రాయ్ తీసుకొచ్చింది. దీని ప్రకారం లోన్లు, స్కీములు అంటూ బ్యాంకులు, రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రమోషనల్ సందేశాలు పంపించాలంటే ముందుగా యూజర్ అనుమతి తీసుకోవాలి. ఒకవేళ ఏదైనా ఏజెన్సీ యూజర్‌కు కంటెంట్ పంపించాలంటే, ముందుగా టెలికం ఆపరేటర్ నుంచి అనుమతి పొందాలి. అనంతరం సదరు టెలికం ఆపరేటర్ 127స్టార్‌స్టార్ షార్ట్ కోడ్‌తో కూడిన ఓ ఎస్సెమ్మెస్ పంపుతుంది. ఆ సందేశంలో దేనికోసం అనుమతి కోరుతున్నదీ అందులో ఉంటుంది.



# వాణిజ్యం

## డిస్నీ ఇండియా కొనసాగుతుంది: సిఇఒ క్లారిటీ

**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన విభాగమైన డిస్నీ ఇండియాను విక్రయించాలని చేస్తోందని గత కొంత కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంస్థ సిఇఒ ఆఫీసర్ బాబ్ ఐగర్ స్పందించారు. భారత మార్కెట్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వ్యాపారాన్ని విస్తృతం చేయడం కోసం అనేక మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. 'భారత్‌లో మా వ్యాపారం సజావుగా సాగుతోంది. లాభాల్ని ఆర్జిస్తున్నాం. అయితే కొన్ని విభాగాల్లో సవాళ్లు ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో భారత్ రెండు స్థానంలో ఉంది. అందుకని ఈ మార్కెట్‌లో పట్టు కోసం యత్నిస్తున్నాం. ఇక్కడ వ్యాపారాన్ని కొనసాగిస్తాం. అయితే వ్యాపారాన్ని ఏ విధంగా బలోపేతం చేయగలమనే అంశాన్ని పరిశీలిస్తున్నాం' అని డిస్నీ సిఇఒ ఐగర్ తెలిపారు. ఖర్చులు కూడా గణనీయంగా తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఐపిఎల్‌కు సంబంధించిన స్ట్రీమింగ్ రైట్స్ డిస్నీప్లస్ హాట్‌స్టార్ కోల్పోయిన విషయం విదితమే. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 ఈ హక్కులను దక్కించుకుంది. అప్పటి నుంచి డిస్నీ హాట్‌స్టార్‌కు సబ్‌స్క్రైబర్లు తగ్గుతున్నారు. గతేడాది సెప్టెంబరు ముగిసే సమయానికి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌కు 61.3మిలియన్ల చందాదారులు ఉన్నారు. ఈ యేడాది అదే సమయానికి వారి సంఖ్య 37.6మిలియన్లకు పరిమితమైంది. దీంతో డిస్నీ తన భారత్ వ్యాపారాన్ని పూర్తిగా విక్రయించడం లేదా జాయింట్ వెంచర్ ఏర్పాటు వంటి ఆప్షన్లు పరిశీలిస్తున్నట్లు కూడా తెలిసింది. రిలయన్స్, సన్‌టివి, అదానీ వంటి వారు కొనుగోలు రేసులో ఉన్నారనీ కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సిఇఒ స్పష్టతనిచ్చారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






# జగనన్న దూరదృష్టితో ఏర్పడినవే ఈ సచివాలయాలు :మంత్రి వనిత

**చాగల్లు,నవంబర్09,ప్రభాత వార్త**

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, ఎస్.ముప్పవరం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని గురువారం రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముందుగా దివంగత నాయకులు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా గాంధీ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అట్టడుగున ఉన్న పేద వర్గాలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి దూరదృష్టితో ఆలోచించి ఈసచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సచివాలయ ఉద్యోగులు ఎంతో పాటు పడుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని వనిత కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్.

**ప్రత్తిపాడు నవంబర్ 9 ప్రభాతవార్త:**

న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు కోర్టు వద్ద న్యాయ అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కాటం భాను పాల్గొని న్యాయ సేవల గురించి కక్షిదారులకు అవగాహన కల్పించినారు. న్యాయ సేవాధికార సంస్థ పేదలకు ఏ విధముగా తన సేవలను అందిస్తున్నది వివరించారు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా స్త్రీలకు మరియు పేదలకు ఉన్నటువంటి సేవలను గురించి వివరించినారు. అసంఘటిత కార్మికులకు ఉన్నటువంటి చట్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ ప్రెసిడెంట్ పుల్లయ్య , ప్యానల్ అడ్వకేట్ బుగత శివన్నారాయణ సీనియర్ అడ్వకేట్ బలరాముడు మరియు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అడ్వకేట్స్, మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్స్ మరియు కక్షిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డిసెంబర్ 9వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేసినారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలిచినట్టు ఒకరు ఓడినట్టు కాదని ఇద్దరు విజేతలేని లోక్ అదాలత్ లో ఇచ్చిన అవార్డు కాపీ జడ్జిమెంట్ తో సమానమని తెలియజేసినారు. వచ్చే నెలలో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలకు తెలియపరిచినారు.




# ఆటలో గెలిస్తే చరిత్ర లో నిలుస్తాం..

## చరిత్ర సృష్టించేందుకు వందశాతం కృషి చేయాలి

## -ఆదిత్య లోఉత్సాహంగా ప్రారంభమైన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పోటీలు -కబడ్డీ ఆడి అలరించిన మంత్రి రోజా

**గండేపల్లి నవంబర్ 9 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ(పురుషులు) టోర్నమెంట్ 2023 ఉత్సహపూరిత వాతావరణంలో ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9,10,11,12 తేదీల్లో నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు దక్షిణాది ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన 95 టీమ్ లు,సుమారు 1200 మంది ఆటగాళ్లు ఈ పోటీల్లో పాల్గొని మార్చ్ పాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా గౌరవ వందనం స్వీకరించారు.జె.ఎన్.టి.యు.కె , ఆదిత్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రో.జి.వి.ఆర్.ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రో. హేమచంద్రారెడ్డి, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.పద్మ రాజు, ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రటరీ డా. బల్జీత్ సింగ్ సేఖోన్ ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి,వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, ఎన్.వి.రమణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాదరావు(కబాడ్డి రావు), ప్రో.ఎన్.సుమలత, డా . జి.వి.రాజు, శ్యామ్, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జి . వి.ఆర్. ప్రసాదరాజు కార్యక్రమం యొక్క నిర్వాహకులకు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాద రావు మాట్లాడుతూ భారతదేశంలో క్రికెట్ తర్వాత అత్యధిక ప్రాచుర్యం పొందిన క్రీడ కబడ్డీ అని అన్నారు. కబడ్డీ అనేది భారతీయ సంస్కృతిలో భాగం అని ఈ క్రీడకు ప్రభుత్వం తరుపున ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రోజా ను కోరారు. ప్రో.హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ జే. ఎన్ టి యూ కే నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఆదిత్య విద్యా సంస్థల చేరికతో వేరే లెవెల్ కు కలర్ ఫుల్ ఈవెంట్ గా మారిపోయాయి అని అన్నారు.సంయుక్త ముఖ్య అతిథి .ఆర్.కే.రోజా మాట్లాడుతూ ప్రో కబడ్డీ స్థాయిలో ఆదిత్య యాజమాన్యం చేసిన ఏర్పాట్లుతో ఈ పోటీలకు మరింత స్థాయికి చేర్చారు. కబడ్డీ చిన్నతనం నుండి ఎంతో ఇష్టం అని ఆటలో గెలిస్తెనే చరిత్రలో ఉంటామని అలా చరిత్ర సృష్టించడానికి వందశాతం ప్రయత్నించాలని అన్నారు.గెలుపు ఓటమి రెండూ మూడక్షరాలే అయితే గెలుపు ఇచ్చే కిక్ వేరే లెవెల్ అని అన్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఎందరో క్రీడాకారులు చరితలో నిలిచారని అలా మీరు కూడా దేశానికి ప్రాతినిధ్యం వహించాలని అందుకు ఇటువంటి వేదికలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న సంగతి వివరించారు.డిసెంబర్ లో రాష్ట్ర మంతటా ఆడుదాం ఆంధ్రా పేరిట ప్రతీ సచివాలయం పరిధిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి అన్నారు.అనంతరం బెలూన్లు వదిలి పోటీలను ప్రంభిస్తున్నట్లుప్రకటించి స్వయంగా కబడ్డీ ఆడి పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్ కె రోజా చేతులమీదుగా "కబడ్డీ" పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆదిత్య యాజమాన్యం తరుపున ఎన్.శ్రుతి రెడ్డి, డా . ఎన్. సుగుణ రెడ్డి మంతి రోజాను ఘనంగా సన్మానించారు.






# వైభవంగాకోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో 8వ రోజు బ్రహ్మోత్సవాలు.

## - పూజా కార్యక్రమాలలో ఆలయ ఈవో ము దునూరి సత్యనారాయణ రాజు దంపతులు.





**ఆత్రేయపురం, నవంబర్ 9( ప్రభాతవార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం 11వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజు ఆగమ శాస్త్రానుసారం బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. టీటీడీ వేద పండితులు కండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు నేతృత్వంలో ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు ఉదయం విశ్వక్షన పూజ, పుణ్యాహవాచనము, అష్ట కళ శా రాధన, తిరుప్పావడ సేవ, ప్రధాన హెూమములు, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. సాయంత్రం ప్రధాన హెూమములు, చూర్ణోత్సవము, దిగ్ దేవతా బలిహరణ, రాత్రి మంగళ వాయిద్యాలు మేళ తాళాలు డప్పు,డోలు నృత్యాలు వేలాదిమంది ప్రజలకు కన్నుల పండుగ గా కల్కి అలంకరణలో అశ్వవాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, పర్యవేక్షకులు శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పెన్మచ్చ సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం సూర్యకుమారి భాను, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ అర్చకులు సిబ్బంది సేవా కార్యకర్తలు భక్తుల వసతుల కల్పనకు, తీర్థ ప్రసాదాల వితరణకు, ఉత్సవాల నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు. ఈ ఉత్సవాలు తదితర కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, వైయస్సార్సీపీ నేత మేడపాటి శ్రీనివాసరెడ్డి ( ఎం ఎస్ ఆర్ ), ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు అతిథులుగా పాల్గొన్నారు.

# మొసలి దొరికేసింది...

**సమనస లాకుల వద్ద వలలకు చిక్కింది...**

**పేరుకే రెస్క్యూ టీం...పట్టుకున్నది స్థానికులే..**

**ఊపిరి పీల్చుకున్న జనం...**

**ఊరేగింపుగా మొసలి తరలింపు..**

**ఏజెన్సీలో విడిచి పెట్టేందుకు సన్నదం..**

**అమలాపురం రూరల్, నవంబర్ 9, (ప్రభాతవార్త) :**







అమలాపురం రూరల్ మండలం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో గత నెల రోజులుగా సంచరిస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మొసలి ఎట్టకేలకు దొరికేసింది. సమనస లాకుల వద్ద వలలకు చిక్కింది. ఆ మొసలిని బంధించేందుకు రెస్క్యూ టీం రంగంలోకి దిగినప్పటికీ స్థానికులే వలలతో గురువారం రాత్రి ఆ మొసలిని బంధించారు. వలల్లో చిక్కిన మొసలిని గట్టుపైకి తీసుకువచ్చారు. దాంతో ప్రజలు భయాన్ని వీడి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. పట్టుకున్న మొసలిని వ్యాన్ లో ఎక్కించి ఊరేగింపు నడుమ ఏజెన్సీకి తరలించారు. జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మొసలిని పట్టుకున్న విషయాన్ని చెప్పారు. నడిపూడి లాకుల వద్ద అక్టోబర్ 7వ తేదీన కాలువలో మొసలి తిరుగుతున్నట్లు స్థానికుల గుర్తించారు. నడిపూడి లాకుల నుండి నల్లవంతెన మధ్యగల ప్రధాన పంట కాలువలో మొసలి సంచరిస్తుందంటూ అక్టోబర్ 8వ తేదీన మున్సిపల్ కమిషనర్ నాయుడు ప్రకటన జారీ చేశారు. ప్రజలు ఎవ్వరు కాలువలోకి దిగకుండా అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. అయితే మరల కొద్ది రోజులకు ఆ మొసలి ఎర్రవంతెన సమీపంలో సంచరిస్తున్నట్లు పసిగట్టారు. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు కాలువకు అడ్డంగా వలను కట్టి మొసలికి ఆహారంగా కుక్కను కట్టారు. అయినా సరే ముసలి చిక్కలేదు. రాత్రి సమయంలో అది గట్టు మీదకు రావడంతో పలువురు గుర్తించి ఫోటోలు తీశారు. ఇంతలో సమనస లాకుల వద్ద ఆ మొసలి ప్రత్యక్షమైంది. రాత్రి సమయంలో రోడ్డెక్కి మరీ నేనున్నానంటూ నిరూపించింది. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మేల్కొన్నారు. ఆ మొసలిని బంధించేందుకు బోన్ తెచ్చారు. అయినప్పటికీ మొసలిని పట్టుకోలేకపోయారు. దాంతో ఒకవైపు ప్రజాగ్రహం- మరోవైపు పత్రికల్లో సీరియస్ గా కథనాలు రావడంతో ఉన్నతాఅధికారులు స్పందించారు. మొసలిని పట్టుకునేందుకు విశాఖపట్నం నుండి ముగ్గురు సభ్యుల రెస్క్యూ టీం బృందం గురువారం ఉదయం సమనస చేరుకుంది. లాకుల వద్ద మొసలి నచ్చాడుతున్నట్లు గుర్తించారు. దాంతో కాలువకు ఇటువైపు అటువైపు వలలను కట్టారు. వచ్చిన రిస్క్యూ టీం సభ్యుల బృందం గట్టుమీద ఉంటే స్థానికులు, మత్స్యకారులు ప్రాణాలు తెగించి మరీ వలలతో మొసలిని వేటాడేందుకు దిగారు. ఆ మొసలిని పట్టుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అది వలలకు చిక్కినట్టే చిక్కి మరల జారుకునేది. దాంతో వేటాడే వారికి కత్తి మీద సాముల మారింది. సాయంత్రం వరకు మొసలిని బంధించేందుకు కుస్తీపట్లు పట్టిన ప్రయోజనం లేకపోయింది. దానిని పట్టుకునేందుకు కోళ్లను కూడా ఆహారంగా వేశారు. అయినా మొసలి చిక్కలేదు. రాత్రైనా సరే మొసలిని పట్టుకుని తీరాలని అధికారులు కంకణం కట్టుకున్నారు. వారికి స్థానికలు, మత్స్యకారులు పూర్తిగా సహకరించారు. మొసలి ఉన్న ప్రదేశంలో నీటిని కట్టడి చేసేందుకు కాలువకు అడ్డంగా కర్రలతో కట్టి ఇసుక బస్తాలతో నీటికి అడ్డుకట్ట వేశారు. వేటాడే వారికి ఇబ్బందులు కలగకుండా స్థానిక గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ సహకరించారు. అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయడంతో మొసలిని బంధించేందుకు వీలయ్యింది. ఎట్టకేలకు మొసలి జాడ దొరికింది. మొసలి కదలికలను పసిగడుతూ కాలువకు ఇటువైపు అటువైపు కాలువలో వలలు వేయడంతో ఆ వలలకు ఆ మొసలి చిక్కింది. దాంతో దానిని వలల్లో పూర్తిగా బంధించి వడ్డీకి చేర్చారు. మొసలిని చూసిన ప్రజలంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుని ఆనందం వ్యక్తం చేశారు. వలల్లో బంధించిన ఆ మొసలికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి వ్యాన్ లో ఏజెన్సీకి తరలించారు. మొసలి దొరికిందన్న ఆనందంతో స్థానికులు కేరింతలు కొడుతూ బాణాసంచ కాల్చారు. ఏదేమైనా ఈ మొసలిని పట్టుకోవడంలో రిస్క్యూ టీం కన్నా స్థానికులు, స్థానిక మత్స్యకారులే విశేష కృషి చేశారని చెప్పవచ్చు.

# బల్లిపాడులో జాబ్ మేళాను ప్రారంభించిన హెూంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



తాళ్లపూడి మండలం బల్లిపాడులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మెళాకు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం బల్లిపాడులో కాకర్ల రామయ్య కళ్యాణమండపంలో జాబ్ మేళాను ఆమె ప్రారంభించారు. అనంతరం మానవత సభ్యులు హెూంమంత్రిని శాలువాతో సన్మానించి మెమొంటో ను అందజేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. జాబ్మేళాలు నిర్వహించి, స్థానిక నిరుద్యోగ యువ తకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ జాబ్మేళాలో 24 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75 శాతం స్థానిక యువతకే ఉపాధి కల్పించాలని జగనన్న ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. మానవతా సేవలను మరింత పెంచేలా కృషి చేయాలని హెూంమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మానవత సేవా సంస్థ ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్

**రావులపాలెం, నవంబర్ 9, (ప్రభాతవార్త) :**



దీపావళి సందర్భంగా బాణాసంచా దుకాణాల ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని అగ్నిమాపక శాఖ కొత్తపేట అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయం పరిధిలోని కొత్తపేట మండలంలో 24, రావులపాలెం మండలంలో 36, ఆత్రేయపురం మండలంలో 21 బాణాసంచా దుకాణాలకు అనుమతి ఇచ్చామన్నారు. వ్యాపారులు దుకాణాల వద్ద నిబంధనలు పాటిస్తూ భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుకాణాల మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, ప్రతి దుకాణం వద్ద 200 లీటర్ల నీరు, రెండు ఫైర్ ఎస్టింగ్ సిలెండర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల లోపల విద్యుత్ సరఫరా ఉండకూడదన్నారు. ఒక మైదానంలో 50 దుకాణాలకు మించి ఉండరాదని స్పష్టం చేసారు. ఈ నిబంధనలను అనుసరించి బాణాసంచా విక్రయాలు చేసుకోవాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రతి కార్యకర్త శ్రమించాలి.....

## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల

**జగ్గంపేట నవంబర్ 9 ప్రభాతవార్త :**

త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం పొందాలంటే ప్రతి కార్యకర్త శ్రమించాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చంద్రబాబు పవన్ కళ్యాణ్ సంతకం పెట్టి అందిస్తున్న ప్రమాణ పత్రాలను ప్రతి ఇంటికి చేరవేర్చి వాటిని టెలిగ్రామ్ బాట్ లో అప్లోడ్ చేయాలని 40 రోజుల్లో 90 వేల మందికి అందించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. అదేవిధంగా ఎన్నికలు 140 రోజుల్లోనే రావచ్చుని కాబట్టి సోషల్ మీడియాలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసి టిడిపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గత 2019 ఎన్నికల్లో వైసిపి సోషల్ మీడియా అనే అస్త్రంతో ఎన్నికల్లో గెలిచిందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, ఉంగరాల గణేష్, కొత్త కొండబాబు, బొల్లా%శీ%రెడ్డి రామకృష్ణ, బస్వా చినబాబు, వేములకొండ జోగారావు, సోషల్ మీడియా మండలాల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.




# మహిళల కోసం నిరు నీటి కోసం వారు

**యానం నవంబర్ 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జల్ దివాలి కార్యక్రమాన్ని గురువారం నల్ల చెరువు వద్ద ఉన్న రక్షిత మంచినీటి పథకం వద్ద మున్సిపాలిటీ, ప్రజా పనుల శాఖ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు నీటి పొదుపు, నీటి శుద్ధి, నీటి పరిరక్షణ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం ప్రజా పనుల శాఖ అధికారులు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమృత మిషన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు మహిళా సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్లు శ్రీనివాస్, లక్ష్మి, జ్యోతి రాజు, ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




# వార్త విలేకరి బాబ్జి కి పలువురు పరామర్శ..

**అంబాజీపేట, నవంబరు 9, ప్రభాతవార్త..**

అంబాజీపేట మండలం వార్త దినపత్రిక విలేకరి పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి)ని పలువురు గురువారం పరామర్శించారు. బాబ్జి మాతృమూర్తి పళ్ళ లక్ష్మీనరసయమ్మ (80) ఈ నెల 7న మృతి చెందారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో ఆయన స్వగృహం వద్ద ఆయనతో పాటు సోదరులు నరసింహారావు, ఏడుకొండలును పరామర్శించారు. తొలుత లక్ష్మీనరసయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాచవరం సర్పంచి నాగాబత్తులు శాంతకుమారి, ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, నాయకులు కొర్లపాటి కోటబాబు,సుంకర బాలాజీ, విత్తనాల శేఖర్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, బొర్రా రమేష్, కొర్లపాటి ఢిల్లీ, తోలేటి మల్లి బాబు, కొర్లపాటి రవీంద్ర, దొమ్మేటి సత్య, ఎండిఎన్ఎం. షరీఫ్, వార్త దినపత్రిక ఉమ్మడి తూర్పు జిల్లా బ్యూరో ఇన్చార్జి వట్టికూటి గోవిందరావు, అమలాపురం స్టాప్ రిపోర్టర్ సుంకర ప్రసాద్, అమలాపురం సాక్షి రిపోర్టర్ పరసా సుబ్బారావు, ఏపీ డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర నాయకులు, కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు, రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్, బంగారురాజు, జె.రాంప్రసాద్, దంగేటి సోమేశ్, కోన సత్తిబాబు, ఎండబ్ల్యూ అబ్బాస్, సుంకర రాజా, నల్లా నాగమౌళి, పత్తి శివ, మద్దాల బాబులు, కోటిపల్లి శ్రీనివాస్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తేనే లక్ష్యాలు...

## డీఈవో కమల కుమారి...

**అమలాపురం రూరల్, నవంబర్ 9, (ప్రభాతవార్త):**




విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి శాస్త్రీయ పరమైన ఆలోచనలకు పదును పెట్టినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం కమల కుమారి పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో గురువారం 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన ఎంతో ఘనంగా జరిగింది. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈవో మాట్లాడారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ప్రాజెక్ట్ లు దోహదపడతాయన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాల నుండి నమోదు చేసుకున్న 205 ప్రాజెక్టుల నుండి 105 ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. వినూత్నమైన ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ఎన్నో రకాల సామాజిక పర్యావరణ సమస్యలకు చక్కటి పరిష్కారాలను ప్రాజెక్టుల రూపంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించడం జరిగిందన్నారు. మాజీ శాస్త్రవేత్త కెఎస్ఎన్ రావు మాట్లాడుతూ జిల్లా సైన్స్ కాంగ్రెస్ అనేది విద్యార్థి దశ నుండి శాస్త్రవేత్తలుగా మారడానికి చక్కటి అవకాశాలు ఇస్తుందని వివరించారు. జిల్లా నుండి అనేక ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో కూడా మంచి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష కమ్యూనిటీ అధికారి బివివి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా. స్థాయిలో అనేక ప్రాజెక్టులు ఇటీవల జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం నిజంగా జిల్లా విద్యాశాఖకు గర్వకారణమన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్ మనోవిహార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ చేసే వినూత్న ఆలోచనలతో కూడిన వైజ్ఞానిక కార్యక్రమాలకు మా తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈనెల 29, 30వ తేదీల్లో విజయవాడలో కెఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా నుండి ఏడు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఫ్ఏఓ ప్రవీణ్ , సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, ఏపీవో బళ్ళ ఆదినారాయణ, ఎకడమిక్ కోఆర్డినేటర్ బ్రహ్మానందం, కౌశల్ కోఆర్డినేటర్ బెహరా సత్యనారాయణ మూర్తి, స్కూల్ ప్రిన్సిపాల్ దేవి, వైస్ ప్రిన్సిపాల్ సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాలలు ఇవే...జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల మోడేకుర్రు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వీరవల్లిపాలెం, శ్రీ గౌతమి మున్సిపల్ హైస్కూల్ మండపేట, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల తొండవరం, మున్సిపల్ హైస్కూల్ రత్నంపేట.

కన్సిలేషన్ పొందిన పాఠశాలలు ఇవే..ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమనస,జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాజోలు , ఎస్ఎఆర్ఎం బ్లా హైస్కూల్ అమలాపురం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్ల.

# టిడిపి,జనసేన ఆధ్వర్యంలో బాబు షూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ.

**మామిడికుదురు.నవంబర్09 ప్రభాతవార్త.**

పి. గన్నవరం నియోజకవర్గంమామిడికుదురు మండలంలూటుకుర్రు గ్రామంలో గురువారం రెండు పార్టీల గ్రామ శాఖల అధ్యక్షులు చిట్టూరి సత్యన్నారాయణ,బొంతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెండు పార్టీల కార్యకర్తలు,నాయకుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం రెండు పార్టీ లలో టిక్కెట్టు ఎవ్వరికి ఇచ్చినా అందరు కలిసి పనిచేయాలని నిర్ణయించారు.అనంతరం గ్రామంలో ఇటింటికి తిరిగి బాబు షూరిటి భవిషత్ గ్యారంటీ కరపత్రాలు పంచారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ, క్లస్టర్ వన్ ఇన్చార్జ మద్దాల కృష్ణమూర్తి, జనసేన నాయకులు గ్రామ సర్పంచ్ అడబాల తాతకాపు, రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి బోనం బాబు,గోకవరపు నాగేశ్వరరావు,విల్ల సుబ్బారావు,పొన్నమండ పెద్దిరాజు చింతా శేషయ్య,మద్దాల నాగబాబు, బోనం అబ్బులు, అడబాల చిన్ని,అడబాల సత్తిబాబు, అడబాల రాజు,అప్పన వీరబాబు, సూరంపూడి గిరి తదితరులు పాల్గొన్నారు.



# ఎ.పి.కి జగనే.. ఎందుకు కావాలి.

**మామిడికుదురు.నవంబర్09 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మామిడికుదురు మండలం లోని మగటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజోలు నియోజకవర్గ వైసీపీ యువ నాయకుడు రాపాక వెంకట రామ్ పాల్గొన్నారు.తొలుత గ్రామంలో వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన సంక్షేమ పథకాలను సూచించే పట్టికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడుతూ మగటపల్లి గ్రామంలో నాలుగున్నర సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్,జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు,భూపతిరాజు సత్తిబాబు రాజు,సూరిశెట్టి బాబి, గుబ్బల మనోహర్,ఎండివై షరీఫ్,బండారు కాశి,తహశీల్దార్ రియాజ్ హుస్సేన్,ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు,అన్ని శాఖల అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# 50 డివిజన్ లో టీడీపీ ఓటర్లు జాబితా వెరిఫికేషన్

## ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 9, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే గడువు ఉండడంతో ఓటర్ల జాబితాలోని అవకతవకలపై జాగ్రత్త పడుతున్న తెలుగుదేశం పార్టీ నేతలు వార్డుల వారీగా వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు. గురువారం సాయంత్రం రాజమహేంద్రవరం 50 డివిజన్ లో మరుకుర్తి రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుని అడ్డుకోలేమని గ్రహించిన వైసీపీ నేతలు దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా మద్దతు కోల్పోయిన జగన్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తెలుగుదేశం పార్టీ గెలుపుని అడ్డుకోలేరని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి నారా చంద్రబాబు అధికారం చేపడితేనే గాని ఘాడిన పడే పరిస్థితి లేదన్నారు. అందరం కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దబతుల సునీత, సుజాత, ఆకుల భారతి, పసుపులేటి బబీ, చింతపల్లి నాని, తాతబాబు, బొత్స రామారావు, పిట్టా కుమార్, బొమ్మనాబోయన నాగేంద్ర, షేకే, మాజీనాన బాషా, లోవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభా వంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు.

**మామిడికుదురునవంబర్09 ప్రభాతవార్త.**

పెదపట్నంలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2022-23 విద్యా సంవత్సరంలో 5 వ.తరగతి నుండి 10 వ.తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థినీ,విద్యార్థులకు శరత్ చంద్ర ఫౌండేషన్ సిఇఓ, కో.ఫౌండర్ కొమ్ముల రాణి రూ. 21,600 ల ప్రోత్సాహక నగదు బహుమతులను గురువారం అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండేపూడి హరినాథ్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె తాత్కాలిక విరమణ

**యానం నవంబర్ 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె ను తాత్కాలికంగా విరమించారు. ముఖ్యమంత్రి రంగస్వామి సూచన మేరకు తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్లు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ నాగబాబు తెలిపారు.

# సి. హెచ్. సి లో గర్భిణీ స్త్రీలకు భోజనం పంపిణీ

**రౌతులపూడి, నవంబర్ 9( ప్రభాతవార్త):**

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా స్థానిక సిహెచ్ సి లో గర్భిణీ స్త్రీలకు భోజనం పంపిణీ చేశారు. ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పోషకాహారాన్ని అందించారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ, హాస్పిటల్ మాజీ చైర్మన్ కైసర్ల సత్యనారాయణ, రౌతులపూడి మండల సాధకుడు రెడ్డి బుల్లబ్బాయి, వైద్యులు పి జానకి దేవి, బివి సునీత, రామ తులసి, పావని, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# విశ్వరూప మహాసభ కు తరలి వెళ్ళాలి

**అమలాపురం,నవంబరు9,ప్రభాతవార్త.**

స్థానిక వెంకటకృష్ణాపురం కాలనీలో మడికి సత్యనారాయణ అధ్యక్షతన డా బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేసన్ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి ముద్దు బిడ్డ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల11వతేదీన జరుగుచున్న మాదిగ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ పై చర్చించారు.ఇందులో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు మాట్లాడుతూ మాదిగలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఎస్సీ,ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే సాధ్యపడుతుందని తెలిపారు.ఈ సభకు సాక్షాత్తూ భారతదేశ ప్రదానమంత్రి నరేంద్ర మోడి హాజరు కావడం 29 సంవత్సరాల మాదిగ దండోరా ఉద్యమ లక్ష్యం త్వరలో నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.కాబట్టి 11న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాదిగ,ఉపకులాల విశ్వరూప మహాసభకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిగ జాతి సోదర,సొదరీమణులు లక్షల సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఆ మహా సభను విజయవంతం చేయాలని ఆయన తెలియ జేసారు.ఈ సమావేశంలో ఉమ్మడి తూ.గో.జిల్లా సంఘ కార్యదర్శి తెన్నేటి రాజబాబు,అంబేద్కర్ కొనసీమ జిల్లా అధ్యక్షుడు మడికి సత్యనారాయణ,సంఘ సభ్యులు కె.కృపావరం,బుజ్జిబాబు,కముజు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం క్యాబినెట్ ఆమోదం హర్షణీయం..

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్..

**అంబాజీపేట, నవంబర్ 9,ప్రభాతవార్త..**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమనిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు,కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు అన్నారు. అంబాజీపేటలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులునవీన్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టుల స్థలాల కోసం మంత్రివర్గ ఆమోదం,జీవోలు తీసుకువచ్చిన ప్రభుత్వాలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. దీర్ఘకాలంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్

నాయకులు బంగార్రాజు, జె.రామ్ ప్రసాద్, దొమ్మేటి సోమేష్, ఎస్.హరి, కె.సూరిబాబు, జె.డి.శ్రీనివాస్, బి.చిన్నారావు, జి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పి. గన్నవరం నియోజకవర్గఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు : దేగలఏడుకొండలు, కార్యదర్శి: శృంగవరపు రమణ, గౌరవ అధ్యక్షులు: యేడిదవెంకటేశ్వరరావు, ట్రజరర్: బడుగు వెంకటేష్, ఉపాధ్యక్షులు: ముత్తాబత్తులనీలకంఠం, మహిపాల నాగరాజు, బోయి రాంబాబు, సహాయ కార్యదర్శులుగా కోనసత్తిబాబు, టి.రాజా, కార్యవర్గ సభ్యులుగా సుబ్రహ్మణ్యం, టి.ధనరాజ్, ఎం.రాజా,యాండ్ర శ్రీను, జల్లి విక్టర్ కుమార్, విత్తనాల నాగకిషోర్ లు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.



# రాష్ట్రానికి మరోసారి జగనే సీఎం కావాలి

## -ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి నవంబర్ 9 (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరోసారి జగనే సీఎం కావాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు. గండేపల్లి మండలం ఉప్పలపాడులో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి అంబేద్కర్, వైయస్సార్ తదితర దేశ నాయకుల విగ్రహాలకు పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించారు. సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన గత నాలుగున్నర ఏళ్ల పాలనలో సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే చంటిబాబు ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ గత ప్రభుత్వ పాలన ప్రస్తుత జగనన్న ప్రభుత్వ పాలనను బేరీజు చేసుకుని ఓటు వేయాలని మరొక్కసారి జగన్ ను సీఎం గానూ, జగ్గంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని చంటిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి బాబు,కందుల చిట్టిబాబు,కుంచే రాజా, జాస్తి వసంత్, పాము సూరిబాబు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 10వ జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు

**అమలాపురం,నవంబరు9,ప్రభాతవార్త.**

జనవిజ్ఞాన వేదిక కోనసీమ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 400 హైస్కూల్స్ లో ఈనెల 10 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా జెవివి అధ్యక్షులు,చెకుముకి ఎడిటోరియల్బోర్డు మెంబర్ డా ఈ.అర్.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర కమిటీ సభ్యులు కె.వి.వి.సత్య నారాయణ తెలియ జేశారు.జిల్లా లో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా,పాఠశాల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను జిల్లా వ్యాప్తంగా 22 మండలలోనూ,3 పట్టణాలు, కేంద్రపాలిత ప్రాంతం యానాంతో సహా 26 యూనిట్లలో నిర్వహిస్తు న్నామని అన్నారు.జిల్లాలో దాదాపు గా ఇంగ్లీష్,తెలుగు మీడియం లలో 25 వేలకు పైగా విద్యార్థులు పాఠశాల స్థాయి టాలెంట్టెస్టోపాల్గొంటున్నారన్నారు.గురువారం అమలాపురంలోని జెవివి కార్యాలయంలో జరిగిన చెకుముకి కమిటీ సమావేశానికి డా.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.తదుపరి మండల స్థాయిలో ఈనెల 30న,జిల్లా స్థాయిలో డిసెంబర్ 17 తేదీల్లో ను సైన్సు సంబరాలు నిర్వహిస్తున్నా మన్నారు.జిల్లా కార్యదర్శి ఖాజా మోహిదీన్,ఉపాధ్యక్షులు జె.సత్యనారాయణ, చెకుముకి కన్వీనర్ ఎన్.అబ్బులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.ఈసమావేశం లో డా బి.రాంప్రసాద్,పి భాస్కరరావు,వి.అర్జున రావు, వి.వెంకటేశ్వరరావు,జివి కృష్ణారావు పాల్గొన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చెకుముకి సైన్స్ సంబరాలను జేవీవీ నిర్వహిస్తోందని చెప్పారు.




# మేకలు కన్పించలేదని పురుగులు మందు త్రాగిన గిరిజన యువకుడు మృతి

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాత వార్త**



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామానికి చెందిన జర్త చిన్నబ్బాయి (23) సం. అనే గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన యువకుడు గత నెల 27 తేదీన మేకలను మేపెందుకు అడవికి వెళ్ళాడు. మేకలు కన్పించక పోవడంతో మనస్థాపం చెంది పురుగులు మందు త్రాగడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ ఈనెల 8 తేదీన మరణించినట్లు జడ్డంగి పోలీస్ స్టేషన్ అడిసినల్ ఎస్. ఐ ఎం. ఎస్. రాజు వెల్లడించారు. అడిసినల్ ఎస్. ఎం. ఎస్. ఎన్. రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుని తండ్రి దొంగబ్బాయి ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గురువారం కాకినాడ ఆసుపత్రి లో మృతదేహన్ని శవ పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టమ్ అనంతరం కుటుంబీకులకు అప్పగించామన్నారు. ఈకార్యక్రమంలో ఎం. ఎస్. ఎన్. రాజు, కానిస్టేబుల్ గంగాదర్, కుటుంబీకులు పాల్గొన్నారు

# ప్రజాభిమానాన్ని చూరగొన్న ఆరోగ్య సురక్ష...కలెక్టర్ హిమాన్షు.

**అమలాపురం,నవంబరు9,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాలలో వైద్యులు మంచి ప్రణాళికతో ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజాభిమానాన్ని చూరగొనడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లో వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహిం చినందుకు గాను పలువురు అధికారులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని తర్వాత మనిషిని బ్రతికించగల శక్తి ఒక వైద్యులకు మాత్రమే ఉందని తద్వారా వైద్య వృత్తికే వన్నె తెచ్చే విధంగా కీర్తి ప్రతిష్టలు సంపా దించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,తాసిల్దారులు,ఎంపీడీవోలు, గ్రామ సచివాలయ నోడల్ అధికారులు,ఐఎంఏ స్పెషలిస్ట్ వైద్యులు సమన్వయంతో చక్కటి ప్లానింగ్ తో వైద్య శిబిరాల ను విజయవంతం చేయడం హర్షనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర,అదనపు డిఎంహెచ్వో సిహెచ్ వి భరతలక్ష్మి, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ప్రోగ్రా%శీ% అధికారి డాక్టర్ సుమలత, వైయస్సార్ కంటి వెలుగు ప్రోగ్రాం అధికారిని హేమలత,గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కే భీమేశ్వరరావు లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్,జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్సిపి పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం నవంబర్ 9. ప్రభాత వార్త**

రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,అన్నారు. గోకవరంలో దాసరి వారి వీధిలో గురువారం మండల వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రారంభించారు. అనంతరం వీర్లంక పల్లిలో వైఎస్ఆర్సిపి పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని ఆయన అన్నారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అందరూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే చంటిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, పార్టీ నాయకులు శివరామకృష్ణ, వరసాల ప్రసాద్, చింతల అనిల్ కుమార్, దాసరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కుడిపూడి విగ్రహావిష్కరణ

**అమలాపురం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త.**



అమలాపురం పట్టణం సుబ్బారాయుడు చెరువు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ కుడిపూడి సూర్యనారాయణ రావు విగ్రహావిష్కరణ కార్యక్రమం లో రాష్ట్ర సమాచార, సినిమాటోగ్రపి శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ , ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావులు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమలాపురం మాజీ శాసన సభ్యులు గాను, బ్రిటిషు వారి కాలంలో నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ గాను పదవులు నిర్వహించి విశేష సేవలను అందించిన కీ శే స్వర్గీయ కుడిపూడి సూర్యనారాయణ రావు నూతన విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ వైసిపి నాయకులు చెల్లిబోయిన శ్రీనివాస రావు, మట్టపర్తి నాగేంద్ర, సంసాని బులి నాని, చిక్కాల రవిశంకర్, నూకల నాయుడు, కోలపల్లి శ్రీనివాస్ ,తోట నానాజీ ,సూదా గణపతి రావు , రావూరినాగబాబు బి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనకు యువత ముందుకు రావాలి.

## -కర్నాకుల పిలుపు

**గోకవరం నవంబర్ 9. ప్రభాత వార్త**

భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి 39 వర్ధంతి సందర్భంగా గురువారం నాడు గోకవరం గ్రామంలో లారి యజమానులు యూనియన్ హాలులో సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు నుండి ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేస్తూ అమరుల ఆశయాలు సాదిస్తాం,భూపోరాటలు వర్ధిల్లాలి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణయాలు నశించాలిఅంటూనినదించారు.ప్రదర్శన అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ముందుగా అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దేశంలో ప్రజల్ని సామ్రాజ్యవాద,కార్పొరేట్ సంస్థలు, భూస్వామ్య వర్గాల దోపిడీ నుండి విముక్తి చేయడానికి సాయుంగా పోరాడి అమరులైన విప్లవ కారుల ఆశయాల మార్గమే దేశ విముక్తికి మార్గమని ఆయన అన్నారు.మోది ప్రభుత్వం ఆదాని,అంబాని కార్పొరేట్ అదిపతులు లక్షల కోట్ల ప్రజల సంపదను దేశ ఆస్తులు దోపిడి చేస్తుంటే రక్షణ కల్పిస్తున్నారని,రాష్ట్రంలో జగన్,చంద్రబాబు, పవన్కళ్యాణ్ మోది విధానలను ఏమాత్రం విమర్శించకుండా రాష్ట్ర ప్రజలను విభజిస్తూ,విద్వేషాలు కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.గోకవరం మండలంలో మిగులు భూములు,దేవాదాయ, భూదానం భూములు మొత్తం పెత్తందార్ల చేతిలోనే ఉన్నాయని ఆ భూములకు నేటి ప్రభుత్వం హక్కులు కల్పించడం సిగ్గు చేటుగా ఆయన అభివర్ణించారు. కావునా ప్రధానంగా యువత ప్రజా వ్యతిరేక విదానలపై అమరుల స్పూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండా దుర్గా రావు,జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కె,అంజిబాబు, పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ మంగక్క , పిడిఎస్ యు నాయకులు కె.సతీష్, శ్రీకాంత్, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులుసురేష్,గోలిముసలయ్య,జోకా పెద్ద,జీయన్న,తదితరులు పాల్గొన్నారు.




# భవిష్యత్తు గ్యారెంటీకి బాబు షూరిటీ - విజయలక్ష్మి

**అమలాపురం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త**

భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం 48వ బూత్ లో గురువారం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి పెచ్చెట్టి విజయలక్ష్మి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని అప్పుడే మన రాష్ట్ర అభివృద్ధి భావితరాల భవిష్యత్తు బాగుంటుందని ధరలు తగ్గాలన్న సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందాలన్నా నారా చంద్రబాబు నాయుడు ఏకైక నాయకుడు టిడిపి జనసేన నాయకత్వంలో ఘన విజయం సాధించడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కుంచే వెంకన్న బాబు, బూత్ కమిటీ కన్వీనర్ శెట్టి బత్తుల దింసా బాబు మొదలగు వారు పాల్గొన్నారు



# పేదల సంక్షేమ పెన్నిధి జగన్ మంత్రి విశ్వరూప్

**అమలాపురం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త**

అమలాపురం పట్టణం మెట్లకాలనీ 1 వ సచివాలయం లో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి 'జగనే ఎందుకు కావాలంటే ' కార్యక్రమంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ జగనే ఎందుకు రావాలంటే అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను రూపొందించి,మేనిఫెస్టో ద్వారా తెలిపి అమలు చేశారని, అందుకే ఆయన సంక్షేమ పథకాల అమలులో ఆదర్శ వంతుడు అందుకే జగన్ రావాలని కోరుకోవాలని వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంత్రి సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డ్ ని ఆవిష్కరించారు. అలాగే అమలాపురం పట్టణం నల్లవంతెన 1 వ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పార్టీ జెండా ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నాని రాజు, చెల్లిబోయిన శ్రీనివాసరావు, అబ్దుర్ ఖాధర్, వంకాయల కాశీ, వార్డు కౌన్సిలర్లు సంసాని బులి నాని,కొల్లాటి దుర్గా భాయ్, సుంకర పార్వతి, యనమదల పద్మ, కట్టోజు నన్నయదాసు, మున్సిపల్ కమీషనర్ వి పి అయ్యప్ప నాయుడు సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ వీరభద్ర రావు , డేటా ఎంట్రీ ఆపరేటర్ శశిధర్, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగ విద్యార్థులకు టాబ్స్ పంపిణీ.

**గోకవరం నవంబర్ 9. ప్రభాత వార్త**

భవిత స్కూల్ నందు దివ్యాంగ విద్యార్థులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా4 టాబ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, చింతల అనిల్ కుమార్, ఉపాధ్యాయులు ఎస్తేరు రాణి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత టిడిపి తోనే సాధ్యం - యనమలదివ్య

**శంఖవరం నవంబర్ 9 ప్రభాత వార్త**

మహిళా సాధకారత టిడిపి తోనే సాధ్యమవుతుందని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ యనమల దివ్య పేర్కొన్నారు.మండలం పైడికొండలో . మీ ఇంటికి మీ దివ్య పర్యటనలో భాగంగా గ్రామానికి వచ్చిన తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల దివ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు తో కలిసి విచ్చేసిన యనమల దివ్యకు మహిళలు మంగళహారతలతో బ్రహ్మ రథం పట్టారు. ఇంటింటికి వెళ్లిన యనమల దివ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజా స్వామిక విధానాలను తూర్పారబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ అధికారము వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించిన ఆమె బాబు షూరిటీతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు మాట్లాడుతూ జగన్ తుగ్లక్ పాలనతో విసుగెత్తిన ప్రజలు చంద్రబాబు నాయుడిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు సుర్ల లోవరాజు మోతుకూరి వెంకటేష్ యనమల శివరామకృష్ణ మండల తెలుగుదేశం నాయకులు చొక్కా అప్పారావు పేకేటి హరికృష్ణ కోడా రమణ వెన్న మురళి కృష్ణజాగు గోవిందు నెరిసే పకీర్ రావు మేడిశెట్టి శ్రీ ను మండల జనసేన అధ్యక్షుడు బెండపూడి నాయుడు మేడిశెట్టి వెంకటేష్ గాలింకి రాజేష్ గెట్టం నాగబాబు నరిసే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ఇంద్రకీలాద్రిలో 14 నుండి కార్తీకమాస ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 9, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల 14 నుండి డిసెంబర్ 12 వరకు కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు ఈనెల 14నుండి సాయం సంధ్యా కాలంలో ఆకాశదీపం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు సహస్ర లింగార్చనలు, ఉదయం 8 నుండి 11 వరకు చతుర్వేద పారాయణలు నిర్వహిస్తామన్నారు.


దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న చైర్మన్

మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదనలు సమర్పిస్తామన్నారు. అలాగే నవంబర్ 15న విదియ తిధినాడు శ్రీ దుర్గమ్మకు గాజుల అలంకారం చేయనున్నామని వెల్లడించారు. ఈ ప్రత్యేక పూజలు డిసెంబర్ 12వ తేదీవరకు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన బి బాలిరెడ్డి, కొండా కృష్ణకుమారి లతోపాటు వారి కుటుంబ సభ్యులు రు.1,00చ116ల విరాళాన్ని గురువారం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లు అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. చక్కని తల్లికి చాంగుభళా అంటూ దుర్గమ్మ ఆలయంలో కళాకారులు నృత్య నివేదనలనర్పించారు. గురువారం ధర్మపథంలో భాగంగా మల్లిశెట్టి తనూషనాయుడు శిష్యబృందమైన వై కావ్య, పి వాత్సల్య, యం యజ్ఞ, వి శ్రీప్రియ, వి దుర్గామల్లేశ్వరి, సిహెచ్ పూజిత, యం చైత్ర, పి యోషిత, ఎస్ కార్తిక, వేదశ్రీ, డి ప్రణీత, వి కుసుమాంజలి, పి అభిత,

యు బాల, పి నీలిమ లు కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు, బావములోన, ముద్దుగారె యశోద అంటూ సాగిన కీర్తనలకు సమ్మోహనంగా కూచిపూడి నృత్యశైలిలో నీరాజనాలను అందించారు.



# ఆటలో గెలిస్తే చరిత్రలో నిలుస్తాం!

## - చరిత్ర సృష్టించేందుకు వందశాతం కృషి చేయాలి

## - ఆదిత్యలో ఉత్సాహంగా ప్రారంభమైన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలు

## - కబడ్డీ ఆడి అలరించిన మంత్రి రోజా

**గండేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (పురుషులు) టోర్నమెంట్ 2023 ఉత్సాహపూరిత వాతావరణంలో ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 9, 10, 11, 12 తేదీల్లో నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు దక్షిణాది ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన 95 టీమ్‌లు సుమారు 1200 మంది ఆటగాళ్లు ఈ పోటీల్లో పాల్గొని మార్చ్‌పాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. జెఎన్‌టియుకె, ఆదిత్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొ జివిఆర్ ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.హేమచంద్రారెడ్డి, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.పద్మరాజు, ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ బల్జీత్ సింగ్ సేఖోన్ ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ఎన్‌వి రమణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాదరావు (కబాడ్డి రావు), ప్రొ.ఎన్.సుమలత, డాక్టర్ జివి రాజు, శ్యామ్, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జివిఆర్ ప్రసాదరాజు కార్యక్రమం యొక్క నిర్వాహకులకు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశంలో క్రికెట్ తర్వాత అత్యధిక ప్రాచుర్యం పొందిన క్రీడ కబడ్డీ అని అన్నారు. కబడ్డీ అనేది భారతీయ సంస్కృతిలో భాగం అని ఈ క్రీడకు ప్రభుత్వం తరుపున ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రోజాను కోరారు. ప్రొ.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ జేఎన్‌టియూకే నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఆదిత్య విద్యా సంస్థల చేరికతో వేరే లెవెల్‌కు కలర్‌ఫుల్ ఈవెంట్‌గా మారిపోయాయని అన్నారు.

సంయుక్త ముఖ్య అతిథి ఆరెకె రోజా మాట్లాడుతూ ప్రొ కబడ్డీ స్థాయిలో ఆదిత్య యాజమాన్యం చేసిన ఏర్పాట్లుతో ఈ పోటీలకు మరింత స్థాయికి చేర్చారన్నారు.

# 12న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## - రేపు సిఫార్సులేఖలు తేవద్దు

**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆలయంలో దీపావళి ఆస్థానం నిర్వహిస్తుండటంతో విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు టిటిడి రద్దుచేసింది. ఈ కారణంగా 12వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుతో 11వతేదీ సిఫార్సులేఖలు కూడా తీసుకురావద్దని టిటిడి భక్తులకు సూచించింది. ముందుగానే భక్తులు ఈ విషయం తెలుసుకుని సహకరించాలని కోరారు.

# స్కూల్ బస్సు ఢీకొని 6వ తరగతి విద్యార్థి దుర్మరణం

**తాడేపల్లిగూడెం,నవంబర్09,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం ఒక స్కూలు బస్సు ఢీకొని 6వ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలిచివేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన తూముల దేవాదత్తు అనే బాలుడు తాడేపల్లిగూడెంలోని శశి స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడు సుమారు 6.30 గంటల సమయంలో సైకిల్ పై ఇంటికి వెళుతుండగా అదే రూట్‌లో శశి స్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకుని వస్తోంది. ఈ క్రమంలో ఏపీ ఎన్.ఐ.టి. పడమర వైపు గేటుకు సమీపంలో సైకిల్‌పై వెళుతున్న బాలుడిని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ బాలుడి తలకు బలమైన గాయం కావడంతో స్పందించిన స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో వైద్యానికి స్పందించలేదని వైద్యులు తెలిపారు. దీంతో కొన ఊపిరితో చావుబ్రతుకులు మధ్య కొట్టుమిట్టాడుతున్న ఆ విద్యార్థిని తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాడేపల్లిగూడెం డి.ఎస్.పి. శరత్ రాజ్‌కుమార్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.

# చంద్రబాబు మోసాన్ని వివరిస్తాం... జగన్ మంచిని గుర్తు చేస్తాం : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థను చిన్నాభిన్నంచేసిన చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించి,



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యవస్థను ఎలా గాడిలోపెట్టారు, ప్రజారంగకంగా ప్రతి ఇంటికి మేలు జరిగేలా పరిపాలిస్తున్నారు అనే విషయాలను వెల్లడించి రాష్ట్రానికి జగన్మోహనరెడ్డి ఎంత అవసరమో తెలియజెప్తున్నామని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రగుంటపాలెం 15వ సచివాలయం వద్ద సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో గురువారం ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఉదయభాను, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు. సభలో ఉదయభాను మాట్లాడుతూ గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్నారని, నేడు జగనన్న సచివాలయాల ఎదుటే బోర్డు పెట్టి ఎంతమందికి ఏప పథకాల ద్వారా లబ్ధి చేకూరిందో ననే వివరాలను ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. తొర్రగుంటపాలెంలో డిబిటి నాన్ డిబిటి ద్వారా రూ.15 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు.

కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పార్టీ నాయకులు ఆకుల బాజీ, నంబూరి రవి, లాహోరి బద్దునాయక్, షేక్ మొహిద్దీన్, చారుగుండ్ల కొండ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాగా గురువారం రాజన్న ఉచిత భోజన శిబిర నిర్వహణ 100వ రోజుకు చేరుకోగా వందలాదిగా తరలివచ్చిన పేదలు, కూలీలు, కార్మికులు, విద్యార్థులకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీచేశారు.



## మోడీ ఎస్సీ వర్గీకరణసభపై తెలంగాణ, ఎపిలో నిరసన తెలుపుతాం

### - మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డా॥ యమలా సుదర్శనం

**కుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త** ఈనెల 11న ప్రధాని మోడీ హైదరాబాదులో చేపట్టే ఎస్సీ వర్గీకరణ సభకు వ్యతిరేకంగా ఆరోజు తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో నిరసనలు తెలుపుతామని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా॥ యమలా సుదర్శన ం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎన్జీఓ హోంలో ఈనెల 19న మదనపల్లిలో నిర్వహించే మాలమహానాడు సిల్వర్ జూబ్లీ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వర్గీకరణ చేస్తామంటే పళ్లు ఊడగొడతామని హెచ్చరించారు. మాదిగలు కూడా అభివృద్ధి చెందాలనేది తమ ఆశయమన్నారు.

# సమనస లాకుల వద్ద వలలకు చిక్కిన మొసలి

## - పేరుకే రెస్క్యూ టీం.. పట్టుకున్నది స్థానికులే

## - ఊపిరి పీల్చుకున్న జనం - ఊరేగింపుగా మొసలి తరలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** అమలాపురం రూరల్ మండలం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో గత నెల రోజులుగా సంచరిస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మొసలి ఎట్టకేలకు దొరికేసింది. సమనస లాకుల వద్ద వలలకు చిక్కింది. ఆ మొసలిని బంధించేందుకు రెస్క్యూ టీం రంగంలోకి దిగినప్పటికీ స్థానికులే వలలతో గురువారం రాత్రి ఆ మొసలిని బంధించారు. వలల్లో చిక్కిన మొసలిని గట్టుపైకి తీసుకువచ్చారు. దాంతో ప్రజలు భయాన్ని వీడి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. పట్టుకున్న మొసలిని వ్యాన్‌లో ఎక్కించి ఊరేగింపు నడుమ ఏజెన్సీకి తరలించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మొసలిని పట్టుకున్న విషయాన్ని చెప్పారు. నడిపూడి లాకుల వద్ద అక్టోబర్ 7వ తేదీన కాలువలో మొసలి తిరుగుతున్నట్లు స్థానికులు గుర్తించారు. నడిపూడి లాకుల నుండి నల్లవంతెన ప్రధాన పంట కాలువలో మొసలి సంచరిస్తుందంటూ అక్టోబర్ 8వ తేదీన మున్సిపల్ కమీషనర్ నాయుడు ప్రకటన జారీ చేశారు. ప్రజలు ఎవ్వరు కాలువలోకి దిగకుండా అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. అయితే మరల కొద్ది రోజులకు ఆ మొసలి ఎర్ర వంతెన సమీపంలో సంచరిస్తున్నట్లు పసిగట్టారు. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు కాలువకు అడ్డంగా వలను కట్టి మొసలికి ఆహారంగా కుక్కను కట్టారు. అయినా సరే మొసలి చిక్కలేదు. రాత్రి సమయంలో అది గట్టు మీదకు రావడంతో పలువురు గుర్తించి ఫోటోలు తీశారు. ఇంతలో సమనస లాకుల వద్ద ఆ మొసలి ప్రత్యక్షమైంది. రాత్రి సమయంలో రోడ్డెక్కి మరీ నేనున్నానంటూ నిరూపించింది. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మేల్కొన్నారు. ఆ మొసలిని బంధించేందుకు బోన్ తెచ్చారు. అయినప్పటికీ మొసలిని పట్టుకోలేక పోయారు. దాంతో ఒకవైపు ప్రజాగ్రహం-మరోవైపు పత్రికల్లో సీరియస్‌గా కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. మొసలిని పట్టుకునేందుకు విశాఖపట్నం నుండి ముగ్గురు సభ్యుల రెస్క్యూ టీం బృందం గురువారం ఉదయం సమనస చేరుకుంది. లాకుల వద్ద మొసలి టచ్చాడుతున్నట్లు గుర్తించారు. దాంతో కాలువకు ఇటువైపు అటువైపు వలలను కట్టారు. వచ్చిన రిస్క్యూ టీం సభ్యుల బృందం గట్టుమీద ఉంటే స్థానికులు, మత్స్యకారులు ప్రాణాలు తెగించి మరీ వలలతో మొసలిని వేటాడేందుకు దిగారు. ఆ మొసలిని పట్టుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అది వలలకు చిక్కినట్లే చిక్క మరల జారుకునేది. దాంతో వేటాడే వారికి కత్తిమీద సాముల మారింది. సాయంత్రం వరకు మొసలిని బంధించేందుకు కుస్తీపట్లు పట్టిన ప్రయోజనం లేకపోయంది. దానిని పట్టుకునేందుకు కోళ్లను కూడా ఆహారంగా వేశారు. అయినా మొసలి చిక్కలేదు. రాత్రైనా సరే మొసలిని పట్టుకుని తీరాలని అధికారులు కంకణం కట్టుకున్నారు. వారికి స్థానికులు, మత్స్యకారులు పూర్తిగా సహకరించారు. మొసలి ఉన్న ప్రదేశంలో నీటిని కట్టడి చేసేందుకు కాలువకు అడ్డంగా కర్రలతో కట్టి ఇసుక బస్తాలతో నీటికి అడ్డుకట్ట వేశారు. వేటాడే వారికి ఇబ్బందులు కలగకుండా స్థానిక గ్రామ సర్పచర్ పరమట శ్యామ్ కుమార్ సహకరించారు. అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయడంతో మొసలిని బంధించేందుకు వీలయ్యింది. ఎట్టకేలకు మొసలి జాడ దొరికింది.

# దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు.. అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని కర్నాల వీధిలోని షిరిడి సాయిబాబా, పొలిమేరల్లోని బాబా సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు భక్తి భావంతో కిట కిట లాడాయి. బాబా విగ్రహానికి అభిషేకాలతో పాటు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఆలయాలు కళ కళ లాడాయి. పట్టణంలోని కరణాల వీధి, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రసాదాల వితరణలో చొరవ చూపారు. బాబాకు పూజారులు విశేషాలంకారాలు జరిపారు. భక్తులు సాయి పారాయణం జరిపారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో ముసార కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు



అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడు ఎపిఆర్ఓ కిషోర్‌రెడ్డి స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# అడవిలోకివెళ్లి ఆదివాసీల కష్టాలు తెలుసుకున్న ఎఎస్పీ

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహళ్ళి గురువారం రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీకి ఐదు కిలోమీటర్ల దూరంలో నాగులకొండ పర్వతప్రాంతంలో ఉన్న కిండంగి గ్రామానికి కాలిబాటలో మోటార్‌బైక్‌పె వెళ్ళి అక్కడ నివశిస్తున్న 35 ఆదివాసీ కోందు కుటుంబాల సమస్యలను తెలుసుకున్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో 35 కుటుంబాలకు రగ్గులు, కూరగాయలు, చెప్పులు, బియ్యంను సర్పంచ్ లోతా రామారావు, ఎఎస్పీ జగదీఫ్ అడహళ్ళి పంపిణీ చేసారు ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల్లో ఒక భాగమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. మీసమస్యలను చెబితే ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. లోదొడ్డి పంచాయితీకి 5కి.మీ.దూరంగా ఉండి అడవినే నమ్ముకుని జీవిస్తున్న మాకు రహదారి, విద్యుత్, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల వంటి కనీస


కిండంగిలో ఆదివాసీయులకు దుస్తులు అందిస్తున్న దృశ్యం

సౌకర్యాలు లేవని ఎఎస్పీకి మొరపెట్టుకున్నారు. సమస్యలను ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎల్లవేళలా మీకు పోలీసులు సహకారం ఉంటుందని బరోసాని ఇచ్చారు. 35 కుటుంబాలకు బోజనాలను ఎఎస్పీ పంపిణీ చేసారు. యువకులకు వాలీబాల్ కిట్లును పంపిణీ చేసారు. తిరుగు ప్రయాణంలో కిండంగి నుండి కాలినడకన ఎఎస్పీ లోదొడ్డి గ్రామానికి చేరుకోవడం జరిగింది. అనంతరం లోదొడ్డి, వాతంగి, అమీనాబాద్ ఆశ్రమపాఠశాలల్లో పోలింగ్‌కేంద్రాలను ఎఎస్పీ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ జగదీష్ అడహళ్ళి, సర్పంచ్ లోతా రామారావు. సిఐ షేక్ బాజీలాల్, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, కరుణకుమార్, శివరామకృష్ణ, దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివకేశవులకు ప్రీతిపాత్రం కార్తీకమాసం

**తొట్టంబేడు, నవంబర్ 9 ప్రభాతవార్త** కార్తీకమాసం అంటే ప్రతి ఒక్కరి హృదయాల్లో మదించే దేవుడు పరమశివుడు. అందరి దేవుళ్ళ కంటే భిన్నస్వరూపుడైన ముక్కంటి..భక్తులకు లింగస్వరూపంలో దర్శనమిస్తాడు. ఈ మాసంలో శివునికి అభిషేకాలు, అర్చనలు చేస్తే ఎంతో పుణ్యఫలితాన్ని ఇస్తాయని పురాణాల్లో చెప్పబడింది. ఈ ఫలితం కోటి జన్మలకు ముక్తినిస్తుందని పెద్దలు చెప్తుంటారు. అందుకే వరమ పవిత్రం..కార్తీకమాసం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల. పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలసిన రోజు కావున ఈనెల కార్తీకం. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. కార్తీకమాసం గురించి స్కంధ పురాణంలో ఈవిధంగా పేర్కొనబడింది.

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమెన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి పవిత్ర నదేదీ లేదు. ఈమాసంలో భక్తులు ధార్మికత అలవరచుకుని ఏకభుక్తం, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి మొక్క వద్ద దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి





దీపారాధన ఫలితాన్ని పొందవచ్చును. కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీషాటలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది.' అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు.

# అఖండ శివనామస్మరణకు అవకాశం కల్పించండి: విజయశంకర్ స్వామి

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ శివనామస్మరణకు అవకాశం కల్పించాలని శుక్రవారం విజయశంకర స్వామి శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు. టిటిడి తరహాలో ముక్కంటి చెంత అఖండ శివనామస్మరణ పారాయణం చేసేందుకు స్థానికజానపద, భజన బృందాలకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేసారు. అన్నమయ్య కళాక్షేత్రం సారధ్యంలో గురువారం లోబావిలోని శివసదన్‌లో జానపద గురువులు, భజన బృందాల కళాకారుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయశంకరస్వామి మాట్లాడుతూ హిందూధర్మాన్ని, సనాతన సమ



ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద భజన బృందాల కళాకారుల క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాల్లో సుమారు 2వేలకు పైగా జానపద, భజన బృందాలున్నాయని అయితే టిటిడి తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి చుట్టుపక్కల రెండు వేల బృందాలుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదుకొనుటకు చేయూత నివ్వటం లేదని తెలిసిందన్నారు. టిటిడి సంప్రదాయ కళాకారులను ఆదుకొనుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం పట్టించుకోవటం లేద న్నారు. మహాశివరాత్రి సమయంలో ఉత్సవాల సమయంలో మొక్కుబడిగా అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవటం లేదన్నారు. అప్పుడు కూడా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ కళాకారులకు కనీసం ఖర్చులకు కూడా మంజూరు చేయటం లేదన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదాయం రూ.వందకోట్లు దాటుతుందని అయితే హిందూ ధర్మం ప్రచారానికి కళాకారులను పట్టించుకోవటం లేదన్నారు. శివరాత్రి సమయంలో జానపద కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు.

# బిజెపి అనుబంధ సంస్థలుగా ఇడి, ఐటి!

## ఎఐసిసి మీడియా చైర్మన్ అజయ్

## ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఐటీ దాడులు: సామా రామమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీకి అను బంధంగా ఇడి, ఐటి సంస్థలు పని చేస్తున్నాయని ఎఐసిసి మీడియా చైర్మన్ అజయ్ విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఎదుర్కొనడానికి బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రజా స్వామికంగా ఎదుర్కొనడానికి ఎందుకు భయపడుతున్నాయి అని ఆయన ప్రశ్నించారు. ఐటి, ఇడి కాంగ్రెస్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నాయి అని అజయ్ అన్నారు.

మోడీ కెసిఆర్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీలా వ్యవహ రిస్తున్నారు. బిఆర్ఎస్ ఎంఐఎంల మీద ఎందుకు రైడ్స్ జరగడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఐటి, ఈడి,సిబిఐలు బిజెపి, బిఆర్ఎస్‌లకు స్టార్ కాంపైనర్ లా వ్యవహరిస్తున్నది. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చినా కెసిఆర్ కెటిఆర్,బిఆర్ఎస్ నేతలపై ఎందుకు చర్యలు చేపట్టడంలేదని ప్రశ్నించారు. రాజస్థాన్‌లో ఇడి కూడా లంచం అడుగు తుంది అని అజయ్ ఆరోపించారు.

మోడీ కనుసన్నల్లో ఈడి అధికారులు సైడ్ ఇన్‌కం సంపాదిస్తున్నారు. చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి మీద ఈడి రైడ్స్ చేసి ప్రెస్ రిలీజ్ చేస్తుంది.కానీ సాధారణంగా ఇలా జరగడంలేదు. పారిజాత నర్సింహారెడ్డి, జానారెడ్డి, లక్ష్మారెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలపై ఐటి రైడ్స్ జరుగుతున్నాయి. ఖమ్మంలో కాంగ్రెస్ క్లీనస్ స్విప్ చేస్తుందనే పొంగులేటిపై రైడ్స్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కెసిఆర్ భయపడుతున్నాడు కాబట్టే హాట్‌లైన్‌లో మోడితో మాట్లాడుతున్నారు. మా ఎన్నికల యుద్ధం బిజెపి బిఆర్ఎస్ తో కాదు ఈడి, ఐటిలతోనే అని ఆయన అన్నారు.

ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే కాంగ్రెస్ నేతలపై ఐటి ఇడి సిబిఐ దాడులు చేస్తున్నారు. అవినీతి చేసిన ఎమ్మెల్యేలపై కాకుండా పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఐటి దాడులు చేస్తుంది. కర్నాటకలో వెయ్యి మంది అధికారులతో దాడులు చేసినా ఏమైంది కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మీకు ప్రకృతి కూడా సహకరించడంలేదు.

కాళేశ్వరం ఏటిఎం అన్నారు కాళేశ్వరం కుంగిపోయినా కళ్ళముందు కనిసిపించినా మోడి దాని ప్రస్తావన చేయలేదు. బిజెపి కాంగ్రెస్ నేతల పై చేపిస్తున్న దాడులతో డైరెక్టుగా బిఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతుంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ బిజెపి ముందస్తు ఒప్పొందంతో పనిచేస్తాయి.

## అతివేగం అనర్ధదాయకం

### రోడ్డు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి

### టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** అతివేగం అనర్ధదాయకమనీ, రోడ్డు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొ న్నారు. ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యానికి తండ్రీ కూతుళ్ల ప్రాణాలు విడిచిన షాకింగ్ విడియోను ఆయన తాజాగా ఎక్స్(ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో ఓ కారు మరో కారును ఓవర్‌టేక్ చేసే సమయంలో అతి వేగంగా వెళుతూ ఎదురుగా బైక్‌పై వస్తున్న ఓ కుటుంబాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో బైక్‌పై ఉన్న భార్యా భర్తలు వారి కుమార్తె ఒక్కసారిగా గాల్లో ఎగిరిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విడియోను షేర్ చేసిన సజ్జనార్ అతివేగంతో ఎన్నో అనర్థాలు జరుగుతాయనీ మితిమీరిన వేగంతో రోడ్డు ప్రయాణాలు మంచివి కావన్నారు.



గురువారం కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## కాంగ్రెస్ వచ్చినా, బిఆర్ఎస్ వచ్చినా రాష్ట్రం అంధకారంలోకే!

### అభ్యర్థులకు బిఫాంలను అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి హామి ఇస్తే నెరవేరుస్తుందన్నారు. కానీ బిఆర్ఎస్ మోస పూరితమైన పార్టీ అన్నారు. కెసిఆర్ కుటుంబం అక్రమ సంపాదన, నియంతృత్వ ధోరణి వల్ల ప్రజలు విసిగిపోయారన్నారు. కెసిఆర్ డబ్బుతో గెలుస్తామనే భ్రమలో ఉన్నారన్నారు. సిఎం కెసిఆర్ ప్రజలకు నమ్మకం లేదన్నారు మాఫియా, అధికార దుర్వినియోగం మాత్రమే నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో కర్ణాటక ప్రజలను ముంచేశారన్నారు. తెలంగాణ ఆర్థిక మూలాలను కెసిఆర్ ధ్వంసం చేశారన్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప ప్రగతి భవన్ గోడలు దాటడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ మాత్రం పుంజుకున్న రాష్ట్ర ముఖ చరిత్రమే మరిపోతుందన్నారు. కెసిఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్ర అధ్వాన్న స్థితిలో ఉంటుందన్నారు. బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో బిసి సామాజిక వర్గాల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. దీపావళి తరువాత ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో వచ్చే బిజెపి పార్టీ అన్నారు.

## పిసిసి ప్రచార కమిటీ చైర్మన్‌గా తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** టిపిసిసి కాంపైనింగ్ కమిటీ కన్వీనర్‌గా తీన్మార్ మల్లన్న నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. తీన్మార్ మల్లన్న బుధవారం కాంగ్రెస్‌లో మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో చేరినారు. తీన్మార్ మల్లన్న పేరు తో సుపరిచుతులైన అతని అసలు పేరు చింతపండు నవీన్. కాంపైనింగ్ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు అప్రజాస్వామికం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** భౌతిక దాడులు అప్రజాస్వామికం ఓటమి భయంతోనే ఈ దాడులు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఒక ప్రకనటనలో ఖండించారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ కార్యకర్తలు పై బిఆర్ఎస్ గురువవారం దాడి చేయండం ఆయన తీవ్రంగా ఖండించారు. దాడులు చేయడం అశాంతి నెలకొల్పడం కాంగ్రెస్ సిద్ధాంతం కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఓర్పుతో వుండాలని ఓటమి భయంతో బిఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దాడికి దిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు తగిన మూల్యం చెల్లిస్తారని మల్లురవి ఖండించారు.

## కాంగ్రెస్ సునామీ ఆపడానికే కుతంత్రాలు

### 'ఎక్స్' వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సునామి రాబోతుందని స్పష్టమైన సమాచారం రావడంతో మోడి కెడి బెంబేలెత్తుతున్నారని 'ఎక్స్' వేదికపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆ సునామిని ఆపడానికి చేస్తున్న కుతంత్రం ఐటి దాడులు. నవంబర్ 30న కాంగ్రెస్ సునామిలో కమలం, కారు గల్లంతు కావడం ఖాయం. నిన్న తుమ్మల, నేడు పొంగులేటి అంతకు ముందు ఇతర కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటి దాడులు దేనికి ఇది సంకేతం?! అంటూ ఆయన ప్రశ్నించారు. బిజెపి బిఆర్ఎస్ ఇళ్ళపై ఐటి రైడ్స్ ఎందుకు జరగడంలేదు. ఈ దాడులను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం.

## అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రతిపాదన

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను చేస్తామని మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి వుంటామని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు మంరియు ఉద్యోగుల కాంగ్రెస్ కెకెసి చైర్మన్ కౌశల్ సమీర్ ఆధ్వర్యంలో బృందం మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసింది. 77 రకాల సంఘటిత కార్మిక వృత్తుల వారి సమస్యలను పరిష్కరించి వారి హక్కుల పరిరక్షణ చేయాలనని కౌశల్ శ్రీధర్‌బాబును కోరారు. గవర్నమెంట్ రాగానే బోర్డు ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వడంజరిగింది. ఈ సమావేశంలో కెకెసి వైస్ చైర్మన్ వేణు, జనరల్ సెక్రటరీ పిలింగిలి సంపత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ టి.రాజశేఖర్‌రెడ్డి ఆర్గనైజర్ సెక్రటరీ బి రామకృష్ణారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు.. హ్యాండిచ్చే పార్టీ

- బూర్జువా పార్టీలకు ముల్లకర్ర సిపిఎం
- బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు..
- బహిరంగ సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



**ఖమ్మం, ప్రభాతవార్త:** అవకాశవాద పార్టీలకు కాకుండా సిపిఎంకు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకువేసే ఓటు బేరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు అన్నారు. సిపిఎంకు వేసే ఓటు పోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువా పార్టీలకు సిపిఎం ముళ్లకర్ర అన్నారు. ఖమ్మం, పాలేరు సిపిఎం అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసం గించారు. నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సిపిఎం అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించు కోవాలంటే బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలను కాకుండా వామపక్షాలను గెలిపించాలని కోరారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

**శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తోంది**

శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తుందన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని తెలిపారు. అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూని చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజావేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల కర్రలాగా పనిచేస్తుందన్నారు. దేశంలో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను కూడా సిపిఎం ఐక్యం చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్ని ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకున్నామన్నారు. బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉదని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. కాంగ్రెస్ వ్యవహారం మనకు తెలియంది కాదన్నారు. కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సిపిఎంకు మాత్రమే ఉందన్నారు.

**సమస్త వాక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం : తమ్మినేని**

ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిని ఆయన వెల్లడించారు.

## నదుల అనుసంధానానికి డిపిఆర్.. ఎంఒయుకు కసరత్తు

- నేడు టాస్క్‌ఫోర్స్ సమావేశం

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** నదుల నీటి వినియోగ సామర్థ్యం మెరుగు పరిచేందుకు తాగునీరు ఆయకట్టుకు సాగు నీరు స్థిరికరణకు జాతీయవ్యాప్తగా నదుల అనుసంధానం కోసం సమగ్ర ప్రణాళిక నివేదిక కోసం నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీవేగం పెంచింది. గోదావరి కావేరి లింక్ ప్రాజెక్టు డిపిఆర్ ఈ ఏడాదిలో పూర్తి చేయాలన్న అంశంపై సాధ్యాసాధ్యాల నివేదిక తయారించారు. నదుల అనుసంధానం డిపిఆర్ అవగాహన ఒప్పొందాలు చేసుకోవడానికి గోదావరి-కృష్ణా-పెన్నా-కావేరి నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్సు సమావేశం శుక్రవారం జలసౌధలో సమావేశం అవుతున్నారు. నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ చైర్మన్ శ్రీరాం వెదిర అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్మన్ నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, కర్ణాటక, చత్తీస్‌గడ్,రాజస్థాన్ మధ్యప్రదేశ్ నీటి పారుదల కార్యదర్శులు ఇతర నిపుణులైన సభ్యులు హాజరుకానున్నారు. వివిధ నదుల అనుసందానం కోసం ఆయా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధించడం కోసం జరిగే నిరంతర ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం జరుగుతోంది. ఏకాభిప్రాయం తరువాత జాతీయస్థాయి దృక్పథ(ప్రాస్పెక్టర్) ప్రణాళిక తో దేశం మొత్తంలలో నదుల అనుసంధానం చేయడానికి వీలవుతుంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నదులతో కలిపేందుకు ముందుగా గోదావరి ఇచ్చంపల్లి, కావేరి గ్రాండ్ అనికట్ లింక్ జిసి లింగ్‌కోసం సమావేశం హైదరాబాద్‌లో చేస్తున్నారు. గోదావరి ఇచ్చంపల్లి కృష్ణ నాగార్జునసాగర్ పెన్న సోమశిల, ద్వారా గోదావరి కావేరి అనుసంధానం చేస్తే 4189 ఎంసిఎం నీటిని వినియోగించే అవకాశం వుంటుంది. ఏడాదిలో డిపిఆర్ తయారించాలనే లక్ష్యంతో అవగాహన ఒప్పందం సంబంధిత రాష్ట్రాలతో చేసుకోవడానికి ఈ సమావేశం ఉద్దేశం ఉంది.

## ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కే గ్యారెంటీ లేదు

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు నమ్మేదెలా?: జాజుల

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నిపార్టీలకంటే రెండు సీట్లు ఎక్కువనే ఇస్తామని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 34అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని ఉదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాటతప్పి ఇచ్చిన హామిని విస్మరించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకంటే తక్కువగా సీట్లు కేటాయించి బిసిలను నమ్మించి మోసం చేసిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం బిసి భవన్‌లో మీడియాతో మాటాడుతూ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బిసిలకు రెండు సీట్లు కేటాయిస్తామని గాంధీభవన్‌లో తీర్మానం చేశారని చివరికి కేవలం 23టికెట్లు ఇచ్చిందని, ఇందులోనూ కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాని పాతబస్తీలోనే ఐదుసీట్లు కేటాయించి బిసిలను అవమానించారన్నారు. కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలోనే బిసివ్యతిరేక భావం ఉందనడానికి సీట్ల కేటా యింపు నిదర్శన మన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పదేపదే డబ్బా కొడుతున్న కాంగ్రెస్ నేతలు అఃలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కే గ్యారెంటీలేదని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాదన్న నమ్మకం లేదన్నారు. రెండురోజుల్లో బిసిల భవిష్యత్ రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తామని, బిసిలకు ద్రోహులేవరో,దొంగలెవరో తుల్చుతామన్నారు. బిసి వ్యతిరేక పార్టీలను ఓడించడానికి త్వరలో రాష్ట్రమంతా పర్యటిస్తామని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## ఆలిండియా బార్ ఎగ్జామ్ ఫీజు గడువు 16కు పొడిగింపు.. డిసెంబరు10న పరీక్ష

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బార్ ఎగ్జామ్ (ఎఐబిఈ) పరీక్ష ఫీజు గడువును ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) పొడిగించింది.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్ గడువు ఈ నెల 16 వరకు, పేమెంట్స్ గడువు 17 వరకు పొడిగిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 10 న పరీక్ష నిర్వహించనుంది. ఈ మేరకు బార్ కౌన్సిల్ అదనపు కార్యదర్శి జేఆర్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

జనరల్, ఓబీసీలకు 45 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 40 శాతం పాస్ మార్కులుగా నిర్ణయించారు. వివ రాలకు బీసీఐ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

## కాలేజీ భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**మేడ్చల్, నవంబరు 9, ప్రభాతవార్త:** కళాశాల భవనంపై నుంచి దూకి ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సంజయ్ (21) మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. బుధ వారంరాత్రి 8 గంటల ప్రాంతంలో కళాశాల భవపం నాలుగో అంతస్తు నుంచి దూకాడు. తీవ్రగాయాలైన అతడిని గమనించిన తోటి విద్యార్థులు వెంటనే స్థానిక సిఎంఆర్ ఆస్పత్రికి తరలించారు.

అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంజయ్ మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం తర లించి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ మేర కు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఆందోళనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 9, ప్రభాతవార్త:** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేకంగా ఆందోళన కొనసాగించిన కమిటీ నాయకులు, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్‌చేశారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించింది. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక రాజ్యాంగ బద్ధ ఉద్యమంపై లాఠీచార్జ్‌ని ఖండించింది. ఈ పోరాట ఉద్యమంలో బండారు లక్ష్మయ్య తదితరులను చిత్రహింసలకు గురిచేసి జైలులో నిర్బంధించడం ఎవరి ప్రయోజనం కోసం అని సమావేశం ప్రశ్నించింది. పోరాట కమిటీ నాయకులను విడుదల చేసేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, డి.చంద్రశేఖర్, బాబూరావు, కన్నెగంటి రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత సాధినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాస రావు, రవిచంద్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కెవై.రత్నం, జర్నలిస్ట్ సజయ, పాశం యాద గిరి, చక్రవర్తి, చిత్తనూరు, ఎక్లాస్‌పూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

## పోటీ నుంచి తప్పకుంటున్నా.. కాంగ్రెస్ కోసం పనిచేస్తా

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిలతో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం భేటీ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు తాను పోటీ తప్పుకుని కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయనున్నట్లు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం సుధాకర్ వెల్లడించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. అయితే వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ నుంచి తప్పుకున్ని కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తుంది. అయితే పలువురు నేతలు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈక్రమంలోనే కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం సుధాకర్ సైతం పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారు. ఈక్రమంలో గురువారం షర్మిల నీలం సుధాకర్‌ను పిలిపించి మాట్లాడారు. పోటీ నుంచి విరమించుకోవాలని షర్మిల సూచించారు. అధ్యక్షురాలు ఆదేశాల మేరకు పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తానని నీలం సుధాకర్ ప్రకటించారు.

## హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై మరమ్మతులు

- భారీగా ట్రాఫిక్ జాం.. వాహనదారుల ఇబ్బందులు
- వేలాది వాహనాలతో దీపావళికి సొంతూళ్లకు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై మరమ్మత్తుల కారణంగా ప్రతీ రోజూ భారీగా ట్రాఫిక్ జాం అవుతోంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో ఏపీలోని ముఖ్య పట్టణమైన విజయవాడను కలిపే ఈ రహదారి మరమ్మత్తు పనులు గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో హైవే విస్తరణ పనులు కూడా సాగుతున్నాయి. దీంతో అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి సుమారు 5 కి.మీ.ల మేర నిలిచి పోయాయి. దీంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సాధార ణంగానే ఈ రహదారి ప్రతీరోజూ ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలతోపాటు ప్రైవేటు వాహనాలతో రద్దీగా ఉంటుంది. ప్రతీ రోజూ ఈ రహదారిపై వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. మరోవైపు, మరో రెండు రోజుల్లో దీపావళి పర్వదినం ఉండటంతో ఏపీలోని వివిధ జిల్లాల నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వ్యాపార, ఉద్యోగ కారణాలతో స్థిరపడ్డ వారంతా తిరిగి సొంత ఊళ్లకు పయనమవుతున్నారు. దీంతో ఈ రహదారిపై చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో 4 కి.మీ.ల ప్రయాణానికి దాదాపు 40 నిమిషాల సమయం పడుతోంది. సాధారణంగా 4 కి.మీ.ల ప్రయాణానికి కేవలం 4 నిమిషాలు మాత్రమే పడుతుందనీ, వేలాదిగా వాహనాలు రోడ్డెక్కడంతో ఈ పరిస్థితి తలెత్తింది. చాలా మంది తమ సొంత వాహనాల్లో బయలుదేరడంతో శుక్రవారంరాత్రి భారీగా వాహనాలు నిలిచి పోయాయి. ఉదయం నుంచే కాస్త రద్దీ నెలకొనగా రాత్రి సమయంలో వాహ నాల సంఖ్య మరింతగా పెరిగింది. దీంతో చౌటుప్పల్ నుంచఇ కొయ్యల గూడెం వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ వద్ద అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో పండు గలు, శుభకార్యాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని వాహనదారులు చెబుతున్నారు.



రిధిమా అరోరా



ఇంద్రాణీ

# సమాజంలో మార్పు కోరుతూ..

మనం చేసే పని సమాజంలో కొంతమందికైనా ఉపయోగపడితే చాలనుకుంటారు కొందరు. ఈ ఆలోచనతోనే వ్యాపారం ప్రారంభించి.. దూసుకు పోతున్నారీ మహిళలు. ఆరోగ్యాన్ని పంచుతూ ఒకరు.. పర్యావరణ స్పృహ పెంచుతూ మరొకరు..

సమాజంలో మార్పు తీసుకొస్తున్నారు. ప్రత్యక్షంగా తమ సంస్థల్ని లాభాల బాట పట్టిస్తూనే.. పరోక్షంగా దేశ ఆర్థిక ప్రగతిలోనూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. మరి, వాళ్లెవరు? వాళ్ల వ్యాపార ప్రయాణం ఎలా మొదలైందో తెలుసుకుందాం రండి..

**అనారోగ్యాలకు ఆయుర్వేద పరిష్కారం...** అవసరమే మనలో ఆలోచనను రేకెత్తిస్తుందంటారు. రిధిమా అరోరా విషయంలో ఇది నిజమైంది. ఎంబిఎ పూర్తి చేశాక నాలుగున్నరేళ్ల పాటు ఐటి రంగంలో పనిచేసిన ఆమె.. ఈ క్రమంలోనే విపరీతంగా బరువు పెరిగింది. ఫలితంగా పలు అనారోగ్యాల బారిన పడింది. అయితే అనారోగ్యపూర్తి ఆహార నియమాలు, జీవనశైలే ఇందుకు కారణమని గుర్తించిన ఆమె.. బరువు తగ్గి తిరిగి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవా లనుకుంది. ఈ క్రమంలోనే ఎన్ని ఆస్పత్రులు తిరిగినా, ఎంతమంది వైద్యుల్ని సంప్రదించినా తాను ఆశించిన ఫలితాన్ని పొందలేకపోయిందామె. ఆపై ప్రాచీన ఆయుర్వే పద్ధతుల్ని పాటించడం మొదలు పెట్టింది రిధిమ. ఇలా రెండేళ్లలోనే 30 కిలోలకు పైగా తగ్గింది. దీంతో ఇదే ఆలోచనను తన వ్యాపార సూత్రంగా మలచుకోవాలని నిర్ణయించుకుందామె. 2019 'నమ్యా ఫుడ్స్' పేరుతో ఆహార సంస్థను ప్రారంభించిన ఆమె.. ఆయా ఆరోగ్య సమస్యలకు ప్రాచీన కాలంలో పాటించిన ఆయుర్వేద చికిత్స పద్ధతుల్ని అందిస్తోంది. ఇందులో భాగంగానే.. మహిళల సమస్యలు, మధుమేహం, చర్మం/జుట్టు సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు, మలబద్ధకం, బరువు సమస్యలు, మానసిక అనారోగ్యాలు.. వంటి వాటికి ఆయుర్వేద పొడులు/హెర్బల్ టీలు / తృణధాన్యాలతో డ్రింక్స్ తయారుచేస్తోందామె. ఇలా తన వ్యాపారంతో ఎంతోమందికి సంపూర్ణ ఆరోగ్యాన్ని చేరువ చేస్తోన్న రిధిమ. గతేడాది 'యునైటెడ్ నేషన్స్ సూపర్ హీరో' అవార్డును అందుకుంది. ప్రముఖ బిజినెస్ రియాల్టీ షో 'షార్క్ ట్యాంక్ ఇండియా'లోనూ రూ.50 లక్షల పెట్టుబడి సంపాదించిందీ ఫుడ్ ఆంత్రప్రెన్యూర్.

**వెదురు'తో ప్లాస్టిక్‌కు చెక్!** మన జీవితంలో ప్లాస్టిక్ అంతర్భాగమైపోయింది. ఇంట్లో ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడే చోటు వంటగదే! డబ్బాల దగ్గర్నుంచి కత్తిపీటల దాకా.. ప్లాస్టిక్ వస్తువుల్నే వాడుతుంటారు చాలామంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు మన ఆరోగ్యానికీ నష్టమే! అందుకే కిచెన్‌లో ప్లాస్టిక్ భూతానికి చెక్ పెట్టడానికి 'ఫర్న్ బ్యాంబూ' పేరుతో ఓ సంస్థను స్థాపించింది బెంగళూరుకు చెందిన ఇంద్రాణీ ముఖర్జీ. పేరుకు తగినట్లుగానే వెదురుతో కిచెన్‌వేర్. వంటపాత్రలు, టేబుల్‌వేర్, ఇంటికి సంబంధించిన ఇతర వస్తువుల్ని రూపొందించడం ఈ సంస్థ ప్రత్యేకత! అంతేకాదు.. ఆయా ఉత్పత్తులకు ఎలాంటి పాలిష్ వేయకుండా, కృత్రిమ రంగులు ఉపయోగించకుండా పూర్తి సహజ సిద్ధంగా తయారుచేస్తోందామె. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాలకు చెందిన కళాకారులకు ఉపాధీ కల్పిస్తోంది ఇంద్రాణి. వ్యాపారం ప్రారంభించడానికి ముందు ప్రభుత్వ, ఎన్జీవో సంస్థల్లో స్ట్రక్చరల్ డిజైనర్‌గా, ప్రాజెక్ట్ మేనేజర్‌గా సేవలందించిన ఆమె.. ఖరగ్‌పూర్‌లోని 'ఆర్కిటెక్చర్, రీజనల్ ప్లానింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాఖలో సుమారు 400 మంది బృందానికి నేతృత్వం వహించింది. ఇంద్రాణి శాస్త్రీయ నృత్యకారిణి కూడా ! ❑



# పర్యావరణ హితంగా ..

దీపావళికికేవలం పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తులచే ఉపయోగించాలని ప్రజలంతా నియమం పెట్టుకోవాల్సి అవసరం ఉంది. తక్కువ కాలుష్యంతో దీపాల పండుగను పర్యావరణ అనుకూల మైనరోజుగా మార్చడానికి కొన్ని మార్గాలు...

**నూనె దీపాలు, ఎల్ఇడి లైట్లు వాడాలి :** పండుగ రోజు దీపాలం కరణకు పర్యావరణ సహిత ఉత్పత్తులనే వాడండి. మట్టి ప్రమిదల్లో నూనె పోసి దీపాలను వెలిగించండి. అవసరమైతే మట్టితో ప్రమిదలను తయారు చేయమని పిల్లలను ప్రోత్సహించండి. వారి సృజనాత్మ కతకు పదును పెట్టండి. ఇలా చేయడం వల్ల ఇంటిల్లిపాదీ పండుగ పనుల్లో భాగమైన అనుభూతి కలుగుతుంది. అవసరమైతే నూనెకు సువాసనలు వెదజల్లే ఫ్లేవర్లను కల పండి. అలంకరణకు ఎల్ఇడి లైట్లు వాడటం మంచిది. వీటిని మళ్లీ ఇతర సందర్భాల్లో వాడుకోవచ్చు. ఇతర లైట్లతో పోలిస్తే ఇవి తక్కువ వద్యుత్‌ను వినియోగిస్తాయి. వీట న్నింటి వల్ల కాలుష్యం తీవ్రత తగ్గుతుంది.

**ఇలాంటి ముగ్గులు వేయండి...** రంగురంగుల ముగ్గులు, డిజైన్లు లేకుంటే దీపావళి అసంపూర్తి గానే ఉంటుంది. ఈ అలంకరణల కోసం కృత్రిమ, హానికరమైన రంగులను ఉపయోగించకూడదు

**సేంద్రియ బహుమతులు ..** దీపావళి సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు సేంద్రీయ పదార్థాలతో చేసిన బహుమతులు ఇవ్వండి. స్థానికంగా తయారుచేసి కుకీలు, చేతి వృత్తుల వారు తయారు చేసేవస్తువులు.. వంటివి బహుమతులుగా ఇవ్వవచ్చు.

**ఇంట్లోనే స్వీట్లు ...** దీపావళి అంటేనే తీపి ఉత్పత్తులు పండుగ అని చెబుతారు. పండుగ రోజు ప్రజలంతా స్వీట్లను పంచుకుం టారు. పండుగ కోసం బయటి నుంచి స్వీట్లు కొనడానికి బదులుగా ఇంట్లోనే సొంతంగా తయారు చేసుకోవడం మంచిది. కృత్రిమ రంగులు, అనవసర ఫ్లేవర్లు లేకుండా రుచిని పెంచే వివిధ రకాల తీపి పదార్థాలను ఇంట్లోనే సిద్ధం చేసుకొని, అనారోగ్యాలకు దూరంగా ఉండండి.

**పర్యావరణ అనుకూల అలంకరణలు ..** సహజంగా లభించే అందమైన పూలు, మొక్కలు, బంకమట్టి వస్తువులు, వెదురుతో తయారు చేసి అలంకరణ ఉత్పత్తులు.. వంటి వాటితో ఇంటిని అలంకరించండి. ప్లాస్టిక్, పర్యావరణానికి హాని చేసే ఇతర ఉత్పత్తులకు దూరంగా ఉండండి. పాత చీరలు, దుప్పట్లతో రంగురంగుల వాల్ డ్రాప్స్, కర్టెన్లను తయారు చేయవచ్చు. లాంతర్లు, ఇతర డిజైన్ల కోసం రంగులు వేసిన వార్తాపత్రికలు, కలర్ పేపర్లను ఉపయోగించండి. మీ ఇంటిని అలంకరించడానికి పునర్వినియోగానికి పనికొచ్చే వస్తువులను ఎంచుకోండి. ఈ చర్యలను పాటించడం వల్ల కాలుష్యాన్ని తగ్గించేం దుకు, పర్యావరణ పరిరక్షనకు మీ వంతు కృషి చేయవచ్చు. ❑

# ధన త్రయోదశి విశిష్టత





ధన త్రయోదశి రోజున బంగారం, వెండి లేదా విలువైన వస్తువులను కొనుగోలు చేయాలనే విషయం లో మనలో చాలా మందికి తెలుసు ఎందుకంటే ధన్వంత రికి, కుబేరుడికి ఈ రోజు చాలా ఇష్టమైన రోజు, అందుకే వీరిద్దరికీ ధంతేరాస్ రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పవిత్ర మైన రోజున బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు కొనుగోలు చేయడం వల్ల తమ సంపద పెరుగుతుందని, లక్ష్మీదేవి తమ ఇంట్లో నివాసం ఉంటుందని చాలా మంది నమ్ముతారు. ఇదిలా ఉండగా.. ఇప్పటి తరం వారిలో చాలా మందికి ధన్వంతరి గురించి తెలియదు. ఈ సందర్భం గా ధన్వంతరి ఎవరు? తనను ధన త్రయో దశి రోజునే ఎందుకు ఆరాధించాలి. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్న ప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారం లో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టిరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా తనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈశాన్య దిశలో ధన్వంతరి విగ్రహం ఉంచి ప్రార్థిస్తే దీర్ఘాయువు లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ధన త్రయోదశి రోజున ఈ ఆలయాలను దర్శించుకుంటే మీ ఆరోగ్యం, ఆదాయమూ రెండింతలు పెరుగుతాయట. సాగర మథనానికి సంబంధించిన ప్రస్తావతనలు భాగవత పురాణం, మహాభారతం, విష్ణుపురాణం, అగ్ని పురాణాల వంటి ప్రాచీన గ్రంథాల్లో సంబంధించిన కథలు మనకు కనిపిస్తాయి. మరో కథనం ప్రకారం, కాశీకి చెందిన ధన్వ అనే రాజు నిత్యం దేవతలను ఆరాధించేవాడు. అందుకు తనకు ధన్వంతరి అనే పుత్రుడు పుడతాడని వరం ఇచ్చారని బ్రహ్మ పురాణంలో ప్రస్తావించబడింది. సాగర మథనంలో కనిపించిన ధన్వంతరి రెండో జన్మగా చెబుతారు. ధన్వంతరిని విష్ణువు అవతారంగా భావిస్తారు. ధన్వంతరి ఆలయం గుజరాత్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు. చేస్తారు. ఈ ధన త్రయోదశి రోజు కలిగినంతలోనే భక్తి శ్రద్ధలతో ఇంట్లో ఉన్న నగలను అమ్మవారికి అలంకరించి సాయంకాలం గుమ్మానికి ముగ్గువేసి అలంకరించుకుని దీపారాధన చేయడమే ఈ పండగ ప్రత్యేకత. ముత్తైదువలకు తన ఐదోతనం బలపడి కుటుంబానికి మేలు జరుగుతుంది. నేటి నుంచి కార్తీక పౌర్ణమి దాటే మరకు సాయం సమయంలో ప్రతీ రోజు గుమ్మం దగ్గర దీపారాధన చేయాలి. సాంప్రదాయాన్ని అనుసరించిన వారికి మేలు జరుగుతుంది. ❑

ఆధ్యాత్మికం




# ఆనందంలో ఆరోగ్యం మరవొద్దు !

**పండగలేవైనా మనకు రకరకాల పిండి వంటలు ఉండాల్సిందే! పని, పూజ పేరుతో వేళలు పాటిం చకపోవడం.. సువాసలు ఆకర్షించాయనో ఒక్కరోజుకి ఏమవుతుందిలే అనో అతిగా తినేయడం.. మనికి మామూలే! తర్వాతే అనవసరంగా తిన్నానే అన్న అపరాధభావన. అలా అవద్దంటే..**

- పర్వదినాల్లో రోజూ కంటే ఇంకాస్త ముందే మేల్కొంటాం. ఇంటి శుభ్రత, పూజకు అన్నీ సమకూర్చుకోవడం.. వేళకు అన్ని పనులూ పూర్తవ్వాలిగా మరి ! ఎంత త్వరగా లేచినా.. ఆరోజుకి అల్పాహారం దాటవేస్తుంటాం. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. ఇక శక్తి ఎలా వస్తుంది ? కాబట్టి, పాలల్లో బెల్లం కలుపుకొనో, పండ్లనో తీసుకోండి. లేదంటే కడుపుబ్బరం లాంటివీ రోజంతా వేధిస్తాయి.
- ఇక మధ్యాహ్నం.. రకరకాల ఆహారపదార్థాలు. ఆకర్షిస్తోంటే మనసు ఊరుకోదు కదూ ! అన్నింటినీ తినండి అయితే పరిమాణంపై మాత్రం దృష్టి పెట్టాల్సిందే. ఎంత నచ్చినదైనా తక్కువ మొత్తంలోనే తినాలన్న నిబంధన పెట్టుకుంటే జీర్ణవ్యవస్థపై భారం ఉండదు.
- పిండి వంటలంటే నూనె, నెయ్యితో కూడుకున్న వ్యవహారం. పెద్ద మొత్తంలో వాడేస్తుంటాం. ఇక తీపి సరేసరి. బెల్లంతో చేసినవైతే పర్లేదు కానీ.. చక్కెరతో చేసినవాటిపై ఓ కన్నేసి ఉంచండి. ఇంకా.. పిండివంటలు చేయడానికి వాడిని నూనె వృథా అవుతుందని మరోసారి వాడొద్దు.
- పరివారమంతా ఒకచోట చేరతాం. ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్‌లు తప్పదనుకుంటాం. కానీ, చక్కెరలు, వాటి తయారీఓ వాడిన రసాయనాలూ చేటు చేసేవే ! బదులుగా పండ్లరసాలు తాగండి. నిమ్మనీటికి చియా విత్త నాలు కలిపి తీసు కుంటే. త్వరగా ఆహారం జీర్ణమవుతుంది. తేనె కలిపి చేసిన లస్సీ కూడా శరీరానికి మేలు చేస్తుంది.
- ఇక రాత్రికి.. త్వరగా భోజనం పూర్తిచేయండి. కొద్దిసేపు ఆరుబయట నడవండి. నీటిలో జీలకర్ర, వాము, మెంతులు వేసి మరిగించి పెట్టుకోండి. పడుకోవడానికి గంట ముందు ఓ గ్లాసుడు గరువెచ్చగా తీసుకుంటే సరి. శరీరంలోని మలినాలను బయటికి పంపడంలో ఇది సాయపడుతుంది. ❑









# వన్నెలద్దుకున్న దీపం !

గోరంత దీపమే అయినా ఇంటిని, మనసుని వెలుగుతో నింపేస్తుంది కదా! మరి అలాంటి దీపం సాదాసీదాగా ఉంటే ఏం బాగుంటుంది? మీ సృజనాత్మకతను రంగరించి, దానికి కాసిన్ని వన్నెలద్దండి. అంత సమయం లేదనుకుంటే మార్కెట్లో ఉన్న ఈ వన్నెల దీపాలని ఓ సారి చూడండి. సృజనాత్మకత ఉట్టి పడుతున్న వీటిని తెచ్చి ఇంటి అందాన్ని కాంతివంతం చేయండి.















# స్నేహం తిరిగి చిగురించాలంటే..

కొంత మంది అందరూ అసూయ పడేంత స్నేహం ఉంటుంది. అయితే అనుకోని భేదాభి ప్రాయాలు వారి మధ్య దూరాన్ని పెంచింది. కారణమేదైనా. తెగిన స్నేహబంధం తిరిగి చిగురించడానికి నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు.

కుటుంబంతో సమానమైన విలువ స్నేహితులదే! సంతోషం.. బాధల్లో తోడుంటారు. ఇంట్లో చెప్పడానికి సంకోచించే విషయాలనీ మిత్రులతో పంచుకుంటాం. మరి అలాంటి బంధాన్ని చేజేతులా పోగొట్టుకోవడం తప్పేగా? పొరపాటున విభేదాలొచ్చినా తిరిగి కలుసుకునే మార్గాలను అన్వేషించాలి.

అవసరమైతే మనల్ని మనం మార్చుకోవడానికీ సిద్ధపడాలి.

**పునరావృతం..** అభిప్రాయ భేదాలు, గొడవలకు స్నేహితులూ అతీతులు కాదు. ఒక్కోసారి కోపంలో ఒకరినొకరు అరుచుకునే వరకూ వెళ్లొచ్చు. అంతమాత్రాన శాశ్వతంగా దూరం పెట్టాలనుకోవద్దు. కాస్త సమయం తీసుకొని కోపం చల్లారాక గొడవకు కారణాల గురించి ఆలోచించాలి. ఇద్దరూ కలిసి పరిష్కరించుకోవాలి. ఇగో వంటివి పక్కన పెట్టి, ఇద్దరూ ఎదుటివారి కోణం నుంచి ఆలోచించగలగాలి. తమ పొరపాటు వల్ల అతలివారి మనసు నొచ్చుకుందని తెలిస్తే క్షమాపణ అడగడానికీ వెనకాడకూడదు. అలాగే తిరిగి ఈ పరిస్థితి ఎదురవదని నమ్మకం కలిగించాలి. అలా జరిగేల ఆచూసుకోవాలి. అప్పుడు తిరిగి స్నేహం చిగురించడం ఖాయం.

2. మూడో వ్యక్తి... ఇద్దరి మధ్యా ఎన్ని గొడవలైనా కానీ.. ఒకరిపై మరొకరు ఎంతైనా కోపంగా ఉండనీ.. మూడోవారికి మాత్రం అవకాశమివ్వఊడదు. సమస్య ఏదైనా స్నేహితులిద్దరే పరిష్కరించుకోవాలి. వేరొకరిని రానిస్తే సమస్య మరింత పెరగొచ్చు. అలాగే స్నేహం పేరుతో అవమానపరచడం, సరదా కోసమని లోపాలను ఎత్తి చూపడం వంటివీ తగదు. అవతలి వ్యక్తి ఆత్మాభిమానం దెబ్బతింటుంది. ఇకప్పుడు ఎంత ప్రయత్నించినా ఆ స్నేహం తిరిగి దక్కదు. కాబట్టి, స్నేహితులనూ గౌరవించడం, వారి ఇష్టాలకు విలువివ్వడం నేర్చుకోండి. అప్పుడే ఆ బంధం శాశ్వతంగా నిలుస్తుంది.

# పండగ బడ్జెట్ సిద్ధమేనా ?



**పండగలంటే ఆనందమే కాదు.. ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కూడా ! పక్కాగా ప్రణాళిక వేసుకోకపోతే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి.. ప్రశాంతంగా సంబరాన్ని నిర్వహించుకోవాలంటే .. పండగ బడ్జెట్ సిద్ధం చేసుకోండి.**

- ఒక్క నెల పొదుపు చేయకపోతే ఏముందిలే అనుకోవద్దు. ఎంతో కొంత దానికీ, నెలవారీ ఖర్చులకీ కేటాయించాకే పండగ ఖర్చు నిర్ణయించాలి. నెలవారీ ఇంటి లెక్కలు మన మహిళలకు అలవాటే దాన్ని ఎంత పక్కాగా అమలు చేస్తామో దీని విషయంలోనూ అలాగే వ్యవహరించాలి. అనేదీ నిర్ణయించుకోవాలి. ఒక్కసారి ఇంత అనుకున్నాక ఏదేమైనా అది మించకుండా చూసుకోవాలి.
- మరి మిగిలితే? ఉదాహరణకు దుస్తులకు ఇన్ని వేలు అనుకుంటే అంతకంటే తక్కువలో అయిపోయిందని కంగారు పడి వేరొకటి కొనడానికి వెళ్లిద్దు. దాన్ని పక్కన ఉంచండి. వాటిని వేరే ఖర్చులకీ బదిలీ చేయొద్దు. ఎంత పకడ్బందీ ప్రణాళిక వేసినా.. అనుకోని ఖర్చులు వస్తూ ఉంటాయి. ఈ మొత్తాన్ని వాటికి వినియోగించొచ్చు.
- దీపావళికి బంధువులను ఆహ్వానించడం, వారికి బహుమతులు ఇవ్వడం పరిపాటి. ఆ మొత్తానికి బడ్జెట్‌లో చోటివ్వాలి. ఎవరికి ఏం ఇవ్వాలన్నది ముందుగానే ప్లాన్ చేసుకోండి. పేరుకి ఇచ్చామన్న తీరూ వద్దు అనవసర వృథా. వారికి ఉపయోగపడేవి ఇస్తే వాళ్లకీ ఆనందం, మీకూ సంతృప్తి.
- షాపింగంటే మనం పెద్ద ప్రణాళికలే వేస్తాం. ఎక్కడ తక్కువకు దొరుకుతాయా అని ఆరా తీస్తాం. కానీ ఆటో ఖర్చులు, బయటికెళ్లిక చిరుతిళ్లు వంటివీ చిన్నగా కనిపించినా అనవసర ఖర్చే! వీలుంటే ఆన్‌లైన్‌లో చూడండి. పండగ సమయం కదా! బోలెడు డిస్కౌంట్లు, పైగా శ్రమ తక్కువ. ఇక్కడ దొరకవు అనిపించినవి వెళ్లి తీసుకుంటే సరిపోతుంది. ప్రయాణ ఖర్చులూ ఆదా. ❑

## తేనె మిఠాయి



**కావలసిన పదార్థాలు:** బియ్యం- కప్పు, మినపప్పు-పావుకప్పు బేకింగ్‌సోడా- పావుటీస్పూను, ఆరెంజ్ రెడ్ ఫుడ్‌కలర్- పావు టీస్పూను, పంచదార- పావుటీస్పూను, నూనె- వేయించ డానికి సరిపడా, పంచదార లేదాకొబ్బరితురుము- పావుకప్పు

**తయారుచేసే విధానం:** బియ్యం, పప్పు కడిగి మూడునాలుగు గంటల నానబెట్టాలి. నీళ్లు వంపేసి మరీ మెత్తగా కాకుండా రుబ్బాలి. అందులోనే బేకింగ్ సోడా, ఫుడ్ కలర్ వేసి కలపాలి. ఓ గిన్నెలో పంచదార వేసి, నీళ్లు పోసి మరిగిం చాలి. సిమ్‌లో పదిమినిషాలు ఉంచి, నిమ్మరసం కలిపి దించాలి. మరో స్టవ్‌మీద బాణలి పెట్టి నూనెపోసి వరిగాక పిండి ముద్దని చిన్న ఉండల్లా చేసి బూరెల మాదిరిగానే వేయించి తీసి పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి పంచదార లేదా కొబ్బరితురుమలో దొర్లించి తీయాలి. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.